విశాలాంధ్ర
ఏజంటుద్వారా/పోస్టుద్వారా
నెలకు రూ. 4_70 రూ. 5_00
3 నెలలకు 14_00 15_00
6 నెలలకు 28_20 30_00
సంవత్సరమునకు 56_40 60_00
దినపత్రిక 15 పైసలు
ఆదివారంసంచిక 20 పైసలు
చందా వివరాలు

VISALAANDHRA Phone No. 75301
ఉదయం
* * * Regd No. 203

విశాలాంధ్ర

703954

సంపుటి 22 సంచిక 178
విజయవాడ 13—9—72 బుధవారం
6 పేజీలు 15 పైసలు

సియోల్‌కు ఉత్తర కొరియా ప్రతినిధివర్గం రాక

సియోల్, సెప్టెంబర్ 12

రెండవదఫా చర్చలకు హాజరయ్యేందుకు 34 మంది సభ్యుల ఉత్తరకొరియా బృందం, మరో 20 మంది జర్నలిస్టులతో పాటు దక్షిణకొరియా రాజధాని సియోల్‌కు నేడు వచ్చింది.

సువర్ణాక్షరాలతో లిఖించదగిన తెలంగాణా సాయుధపోరాటం

విజయాలతోపాటు, గుణపాఠాలుగూడా నేర్చుకోవాలని రజతోత్సవాలలో కమ్యూనిస్టు నాయకుల ఉద్ఘాటన

హైదరాబాద్, సెప్టెంబరు 12

మహత్తర తెలంగాణా సాయుధ పోరాటం, భారత జాతీయోద్యమ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినదని, దీనివల్ల సాధించిన విజయాలతోపాటు, భావితరాలు గుణపాఠాలుకూడా నేర్చుకోవాల్సి వున్నదని, నిన్న ఇక్కడ జరిగిన తెలంగాణా సాయుధ పోరాట రజతోత్సవ సభలో కమ్యూనిస్టు నాయకులు ఉద్ఘాటించారు.

ఈ రజతోత్సవ సభకు తెలంగాణా సాయుధ పోరాటనేత శ్రీ రావి నారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు.

సభలో పాల్గొన్నవారంతా తొలుత సభా ప్రాంగణంలో ప్రత్యేకంగా నిర్మించిన మృత వీరుల స్మారక స్థూపంవద్ద పుష్పగుచ్ఛాలుంచారు.

సాయుధ పోరాటంలో పాల్గొన్న వివిధ జిల్లాల ప్రముఖులు యీ సభలో పాల్గొనడం ఒక విశేషం. వారిలో ప్రముఖులు శ్రీయుతులు ఎస్. రామనాథం, యస్. గిరిప్రసాద్, కె. రామచంద్రారెడ్డి, ధర్మభిక్షం, టి. రాజిరెడ్డి, యం. వరంధామయ్య, తీగల సత్యనారాయణరావు, కొండపల్లి గోపాలరావు, పి. రామకోటేశ్వరరావు, వి. హెచ్. రాములు, బి. గంగారామ్, దాశీ శంకర్, కుమారస్వామి, వి. హెచ్. రాజేశ్వరరావులు వున్నారు

కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ ఎన్. కె. కృష్ణన్, శ్రీ భీలం రాజశేఖరరెడ్డి, రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి డాక్టరు రాజబహదూర్ గౌడ్, తెలంగాణా సాయుధ పోరాట యోధులు శ్రీయుతులు బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, నాటి నిజాం రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ చంద్రగుప్త చౌదరి, మరట్వాడా నాయకులు శ్రీ హబీబుద్దీన్ వేదిక నలంకరించారు. ఈ పోరాట కాలంలో అసువులర్పించిన 4 వేల మంది వీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ, సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది.

ఈ ఉత్సవాలు జరిగిన ఆంధ్ర సారస్వత పరిషత్తు హాలులోని మరొక గదిలో సాయుధ పోరాటం నాటి ఫొటోలు అమర వీరులచిత్రాలప్రదర్శన ఏర్పాటుచేయబడింది.

"తెలంగాణా సాయుధ పోరాటం — నా అనుభవాలు. జ్ఞాపకాలు" పేర శ్రీ రావి నారాయణ రెడ్డి వ్రాసిన పుస్తకం, "చరిత్రాత్మక తెలంగాణా పోరాటం" పేర భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు వ్రాసిన పుస్తకాలను శ్రీ ఎన్. కె కృష్ణన్ విడుదలచేశారు.

కమ్యూనిస్టుపార్టీ జిందాబాద్, ప్రపంచ కార్మికులంతా ఒకటే, ఎర్రజెండా జిందాబాద్, తదితర నినాదాలమధ్య రజతోత్సవ సభ ఉత్తేజపూరిత వాతావరణంలో ప్రారంభమైంది తెలంగాణా సాయుధ పోరాటంలో పాల్గొన్న వివిధ జిల్లాల ప్రముఖులు ఈ సభలో పాల్గొనడం ఒక విశేషం

తొలుత శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ స్వాగతం పలుకుతూ సాయుధ పోరాటం చరిత్రాత్మకమైనదని, ప్రజలు తుపాకులు పట్టి ప్రభుత్వాన్ని కూలద్రోసిన ఘటన భారత దేశంలో మరెక్కడా లేదన్నారు. బ్రిటిష్ ప్రభుత్వ బంటు అయిన నిజాం, భారత స్వాతంత్ర్యాన్ని ధిక్కరిస్తే రైతులు, కూలీలు, తుపాకులుపట్టి కూలద్రోయడం అనన్య సామాన్యమని అన్నారు.

దేశముఖులు, జాగిర్దార్ల పీచమణిచి, ఈ పోరాట ఫలితంగా పది లక్షల ఎకరాల భూమిని పంచడం జరిగిందని, ఈ పోరాటం తెలుగు ప్రజల ఐక్యతకు పునాది వేసిందని శ్రీ తమ్మారెడ్డి ఉద్ఘాటించారు

శ్రీ ఎన్. కె కృష్ణన్ ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ, చరిత్రాత్మకమైన తెలంగాణా సాయుధ పోరాటం, ఇటీవల బంగ్లాదేశ్ వహించినంతటి మహత్తర పాత్ర వహించిందని చెప్పారు. ఆనాడు ప్రజలు చేసిన త్యాగాలు, నేటి వియత్నాం వీరులకు ఏ మాత్రం తీసిపోవన్నారు.

శ్రీ కృష్ణన్ ఇంకా ఇలా చెప్పారు, తెలంగాణా ప్రజలు, అతి నికృష్టమైన

(మిగతా 2 వ పేజీలో)

ఒలింపిక్స్ ముగిశాయి!


సహస్రచండీయాగం చేస్తే ఒక్క స్వర్ణపతకమైనా లభించి వుండేది
అమెరికా
సోవియట్
తూర్పు జర్మనీ
1
2
3

"దుర్భిక్ష నివారణకు" 'సహస్ర ఘటాభిషేకం, సహస్ర కలశాభిషేకం వగైరా ప్రత్యేక జప హోమ పారాయణలు జరపాలని' మంత్రి శ్రీ మూర్తిరాజా ఉత్తర్వులు జారీ చేశారు. ఒలింపిక్స్ ఓటమి నివారణకు కూడా "చిట్కా" ఏమైనా ఉన్నదేమో!

20 వ ఒలింపిక్ పోటీలు సమాప్తం

సోవియట్‌కు అగ్రస్థానం

అమెరికా; తూర్పు జర్మనీలకు ద్వితీయ, తృతీయ స్థానాలు

మ్యూనిచ్, సెప్టెంబరు 12

నిన్న ఇక్కడ ముగిసిన 20 వ ఒలింపిక్ పోటీలో 50 స్వర్ణ పతకాలను గెల్చుకొని సోవియట్ యూనియన్ ఆధిక్యత సంపాదించింది. అనేక పోటీల్లో సోవియట్ ఈసారి నూతన ప్రపంచ రికార్డులు స్థాపించింది

ఈసారి ఒలింపిక్ పోటీలు ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఇంతవరకూ సాగిన ఒలింపిక్ పోటీలన్నీ ఒకఎత్తు, ఇప్పటిపోటీలు మరోఎత్తు ఇంతకుముందు జరిగినవన్నీ అంతర్జాతీయపోటీలే అయిననప్పటికీ, ఇప్పుడువ్యక్తమైనంత విస్తృతి, అంతర్జాతీయత లోగడ వేటిలోనూ వ్యక్తంకాలేదు. ఈసారి పోటీల్లో 8 000 ల మంది క్రీడాకారులు పాల్గొన్నారు. 2000 ల మంది క్రీడాశిక్షకులు, ఒలింపిక్ టీమ్‌ల అధికారులు హాజరయ్యారు 4 0000 ల మంది పాత్రికేయులు, ఫొటో గ్రాఫర్లు ప్రపంచంలోని వివిధ ప్రాంతాలనుండీ ఇక్కడికి వచ్చి ఈ పోటీలను వీక్షించి. వీటి వివరాలను ఫొటోలతోసహా, ప్రపంచం నలుమూలల్లో ఎలుగెత్తి చాటారు. 80.000 ల మంది క్రీడాభిమానులైన ప్రేక్షకులు వీక్షిస్తుండగా ఈ పోటీలు జరిగాయి

ఈ పోటీల్లోనేకాదు, పోటీ ఫలితాల్లో సైతం ప్రత్యేకత కొట్టవచ్చినట్టు కనపడుతోంది

ఇంతవరకూ అమెరికాకున్న ఆధిక్యత దెబ్బతింది 1968 ఒలింపిక్ పోటీల్లో అమెరికా 00 కు పైగా పతకాలను గెల్చుకొని అగ్రస్థానాన్ని వహించగా యీనాడు సోవి

(మిగతా 2 వ పేజీలో)

హైద్రాబాద్‌వద్ద విమాన ప్రమాదం

హైద్రాబాద్, సెప్టెంబరు 12

భారతవైమానిక దళానికిచెందిన విమానం నేటి మధ్యాహ్నం మూడుగంటలకు హైద్రాబాద్ సమీపంలోని లోతకుంటలోని పొలంలో కూలిపోయింది

అత్యవసరవస్తువుల సరఫరా

కాంగ్రెస్ కార్యవర్గ అభిప్రాయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

బియ్యం, గోధుమ, పంచదార, ఖాద్య తైలాలు, పప్పుధాన్యాలు, కిరోసిన్, ముతక, మధ్యరకం బట్టలను నిర్ణీత ధరకు, చౌక దుకాణాల ద్వారా అమ్మించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ కార్యవర్గం నేడు అభిప్రాయపడింది

పథకం ప్రకారం వీటిని సేకరించడానికి చర్యలు తీసుకోవాలని, యీ విషయంపై తీసుకొనే నిర్ణయాలను అమలుపరచేందుకు రాష్ట్రాలు పకడ్బందీ అయిన చర్యలు తీసుకోవాలనీ అభిప్రాయపడింది.

ఈ విషయమై ముఖ్యమంత్రులు చర్చలు జరుపుతారు.

కార్యవర్గం ఆర్థిక పరిస్థితిపై మూడు గంటలపాటు చర్చలు చేసింది. ధరల పెరుగుదలను ప్రత్యేకంగా సభలో ప్రస్తావించారు

భూసంస్కరణ బిల్లు చర్చలో ప్రతిష్టంభన

హైదరాబాద్, సెప్టెంబర్ 12

భూ కమతాల గరిష్ఠపరిమితి బిల్లులో కొన్ని అంశాలు న్యాయశాస్త్ర విరుద్ధంగా వున్నాయని కొందరు సభ్యులు లేవనెత్తిన అభ్యంతరంవల్ల బిల్లుపై చర్చలో ప్రతిష్టంభన ఏర్పడింది

ఈ సమస్యపై గంటన్నరపాటు వాదోపవాదాలు జరిగాయి దీనిపై అంగీకారం కుదరనందువల్ల ప్రతిష్టంభన ఏర్పడింది

బిల్లును ప్రవేశపెట్టిన న్యాయశాఖమంత్రి శ్రీ జనిరెడ్డి కొన్ని ముఖ్య అంశాలను వివరిస్తుండగా జనసంఘ్ సభ్యులు యీ బిల్లును చర్చించే హక్కుగాని, అధికారంగాని శాసనమండలికి లేదని పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు.

బిల్లులోని కొన్ని అంశాలు హిందూ అవిభక్త కుటుంబానికి సంబంధించి వున్నాయని, దీనిపై కేంద్రమే చట్టం చేయవలసి వున్నదని వారు అన్నారు.

బిల్లు "లక్ష్యాలు, కారణాలు" [illegible] జతపరచకపోవడంకూడ మరో లోపమని శ్రీ సూర్యప్రకాశరెడ్డి అన్నారు.

అంతా సవ్యంగా వున్నదని మంత్రి చెప్పిన సమాధానం సంతృప్తి పరచలేదు.

ప్రజాబాహుళ్యం నడుం కట్టిననాడే విప్లవం విజయం సాధిస్తుంది

విజయవాడలో పలువురి ఉద్ఘాటన

విజయవాడ, సెప్టెంబరు 12

పాత విధానాలలో బ్రతకడం అసాధ్యం అని జన సామాన్యం అనుకొన్ననాడే ఏ విప్లవం అయినా జయప్రదం అవుతుంది. అలాగే విప్లవం విజయం సాధించాలంటే మహత్తరమైన ప్రజా ఉద్యమం, అనుకూలమైన జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు, ప్రజా చైతన్యం కావాలి అని తెలంగాణా సాయుధ పోరాట రజతోత్సవాల సందర్భంగా ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి వెలువరించిన తెలంగాణా విప్లవోద్యమ సాహిత్యాన్ని విశాలాంధ్ర ప్రచురణాలయం మేడమీద జరిగిన సభలో విడుదలచేస్తూ వక్తలు ఉద్ఘాటించారు.

తెలంగాణా సాయుధపోరాట రథ సారథులలో ఒకరు, కమ్యూనిస్టు నాయకులు శ్రీ రావి నారాయణరెడ్డి వ్రాసిన "వీర తెలంగాణా — నా అనుభవాలు, జ్ఞాపకాలు" అన్న పుస్తకాన్ని సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ఒకరైన శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావు విడుదల చేయగా, భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు వ్రాసిన "చరిత్రాత్మక తెలంగాణాపోరాటం" అన్న పుస్తకాన్ని విశాలాంధ్ర ప్రచురణాలయం సంపాదకులు శ్రీ బలరామమూర్తి విడుదల చేశారు

విశాలాంధ్ర విజ్ఞాన సమితి కార్యదర్శి శ్రీ పొన్నం వీరరాఘవయ్య సభకు

(మిగతా 5 వ పేజీలో)

3,894

పారిస్, సెప్టెంబరు 12

హనోయ్‌లోని లాంగ్‌సన్ ప్రాంతంలో నిన్న మూడు అమెరికా యుద్ధవిమానాలు కూల్చివేయబడ్డాయని ఇక్కడి ఉత్తర వియత్నాం వార్తాసంస్థ విడుదల చేసిన సమాచారంలో వుంది.

దీనితో ఉత్తర వియత్నాంలో కూల్చివేయబడ్డ అమెరికా విమానాల సంఖ్య 3,894 కు పెరిగింది.

అవినీతి ఆరోపణల దృష్ట్యా

శ్రీశైలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బదిలీ

ప్రతిపక్షాల డిమాండ్‌కు మంత్రి అంగీకారం

హైదరాబాద్, సెప్టెంబరు 12

శ్రీశైలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారిపై వచ్చిన ఆరోపణల దృష్ట్యా ఆయనను బదిలీచేయించి విచారణను ఒకమాసం లోపల పూర్తిచేయడం జరుగుతుందని, దేవాదాయశాఖామంత్రి శ్రీ మూర్తిరాజా నేటి శాసనమండలిలో తెలిపారు.

శ్రీయుతులు వై.వి కృష్ణారావు, ఎస్. రామకృష్ణయ్య, డి.యస్ వి రెడ్డి, శ్రీ వి. రామారావుల స్వల్ప వ్యవధి ప్రశ్నలకు సమాధానంగా మంత్రి పై విధంగా చెప్పారు.

ప్రధాన ప్రశ్నకు సమాధానంగా చెపుతూ 1972 జూన్ ఒకటవ తేదీన దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అధికారి అక్రమాలు చేస్తున్నట్లుగా ప్రభుత్వానికి మెమొరాండం అందింది. ఆ తరువాత మాజీశాసనసభ్యులు శ్రీ పూల సుబ్బయ్య కూడ ఎగ్జిక్యూటివ్ అధికారి అక్రమాలను గురించి

(మిగతా 2వ పేజీలో)

పశ్చిమ బెంగాల్లో

$2\frac{1}{2}$ లక్షల మంది ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె

కలకత్తా, సెప్టెంబరు 12

పశ్చిమ బెంగాల్‌లోని 1400 ఇంజనీరింగ్ సంస్థలలో పనిచేస్తున్న రెండున్నర లక్షల మంది కార్మికులు నేడు ఒక రోజు సమ్మె జరిపారు.

వేతనాలు పెంచాలనీ, కాటగిరైజేషన్ కావాలనీ, కాంట్రాక్టులేబర్ పద్ధతి రద్దు చేయాలనీ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

ఎ. ఐ. టి. యు. సి., ఐ. యన్. టి. యు సి., హెచ్. యం. యస్ పిలుపుపై ఈసమ్మెజరిగింది. సమ్మె సంపూర్ణంగా జరిగిందని భారత్ ఇంజనీరింగ్ అసోసియేషన్ ప్రతినిధి ఒప్పుకున్నారు. 1969 సెప్టెంబర్ 23 ఒప్పందానికి ఈ సమ్మె భిన్నంగా వున్నదని ఆయన ఆరోపించారు సమ్మె చేసిన వారికి ఆ రోజు వేతనాలు ఇవ్వబోమని అన్నారు.

శాసనమండలిలో కాంగ్రెస్, జనసంఘ్ సభ్యుల ఘర్షణ

హైదరాబాద్, సెప్టెంబర్ 12

కాంగ్రెస్, జనసంఘ్ సభ్యులు నేడు శాసనమండలిలో ఘర్షణ పడ్డారు. కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పోలీసులు జోక్యం చేసుకున్నారని జనసంఘ్ సభ్యులు ఆరోపించడంతో ఈ ఘర్షణ రేగింది. శ్రీ పి. వి. నరసింహారావు హాజరైన, విజయవాడలో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశం పైన జనసంఘ సభ్యులపై ఆరోపణ గావించారు.

సభలో ఈ విషయాన్ని ప్రస్తావించడం పట్ల వ్యవసాయ మంత్రి కాకాని, పరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావులతో సహా కాంగ్రెస్ సభ్యులు నిరసన తెలిపారు అది కాంగ్రెస్ కార్యకర్తల సమావేశమనీ, దాంట్లో జనసంఘ్‌కు ఎటువంటి ఆసక్తి వుండవలసినఅవసరంలేదని వారు అన్నారు.

కనీస బోనస్ సమస్యపై రెండుతాత్కాలిక నివేదికలు

కమిటీలో ఏకాభిప్రాయంకుదరనిఫలితంగా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

కార్మికులకు కనీసబోనస్ 8.33 శాతం చెల్లించటంపై ఏకాభిప్రాయం కుదరని సమీక్షకమిటీ సభ్యులు ప్రభుత్వానికి విడివిడిగా రెండు తాత్కాలిక నివేదికలు సమర్పించాలని నిర్ణయించుకున్నారు.

కార్మికుల ప్రతినిధులు శ్రీ సతీష్ లూంబా (ఎ.ఐ.టి.యు.సి.) టి. రామానుజం (ఐ. యన్. టి యు. సి.) మహేశ్ దేశాయ్ (హెచ్. యం. యస్. ప్రభుత్వరంగ మేనేజ్‌మెంట్ ప్రతినిధి శ్రీ ఆర్ ఎ. ఖిలి మోరియాలు కనీస బోనస్ చట్టం వర్తించే కార్మికులందరికి 8.33 శాతం చొప్పున బోనస్ యివ్వాలని కోరారు. అయితే కమిటీలో యితర సభ్యులు శ్రీ బి. కె. మదన్ (అధ్యక్షుడు) హరీష్ మహీంద్ర, యస్. యస్ భట్ (యజమానుల ప్రతినిధులు) ఇండిపెండెంట్ సభ్యుడు యస్. టి. [illegible] నష్టం వస్తున్న సంస్థల కార్మికులకు కనీస బోనస్ [illegible] శాతమే యివ్వాలని సూచించారు.

కనీస బోనస్ సిద్ధాంతాన్ని ఎప్పటినుండి వర్తింపచేయాలి, చెల్లింపు విధానంపై కూడ రెండు గ్రూపుల సభ్యులలో విభేదాలున్నాయి

అయితే బోనస్‌ను ఉత్పాదక శక్తితో ముడివేయరాదనే సమస్యపై సభ్యులందరి మధ్య ఏకాభిప్రాయం వున్నది

ఈరోజు జరిగిన బోనస్ కమిటీ సమావేశానంతరం వివరాలను పత్రికా విలేకరులకు శ్రీ సతీష్‌లూంబా, రామానుజం దేశాయ్‌లు తెలియచేశారు.

20
CIGARETTES
పనామా
గోల్డెన్ టొబాకో వారి ఉత్పత్తి
విజయ మిచ్చే సిగరెట్ [విజయుని హస్తం!

గొడవర్రు గ్రామ పంచాయతీ

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, విజయవాడ తాలూకా, గొడవర్రు గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని ఈ క్రింద వివరింపబడిన అయిటములకు ది. 23-9-72 వ తేదీ ఉదయం 12 గంటల వరకు సీల్డు టెండర్లు తీసికొనబడి అదే రోజు మధ్యాహ్నం 12-30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. ఏట్టి కారణములు జూపకయే ఏ టెండరునైననూ ఆమోదించుటకుగాని లేదా నిరాకరించుటకుగాని పంచాయతీకి అధికారము గలదు. షరతులు మున్నగు యితర వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవలయును.

అయిటములు	ఎస్టిమేట్ల మొత్తము	ముందుగా చెల్లించవలసిన ధరావతు
1. గ్రామములో రోడ్లు రిపేరు చేయుట	రు. 5,310/-	రు. 270/-
2. మెటలురోడ్లు రిపేరు చేయుట	రు. 12,090/-	రు. 605/-
3. స్లాబు కల్వర్టు ఏర్పాటు చేయుట	రు. 2,200/-	రు. 110/-

(సం.) వి. నాగవాంచారిరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
గ్రామ పంచాయతీ, గొడవర్రు.

పురపాలక సంఘము, మండపేట

R. O. C. No. 4454/71 – B1

సీల్డు కొటేషను నోటీసు

మండపేట పురపాలక సంఘమువారు మండపేటలో ధర్మగుండం చెరువు వద్ద కట్టబోవు పాఠశాల భవనము నిర్మించుటకుగాను ఈ దిగువ ఉదహరించిన సామానులు సరఫరా చేయుటకు, సీలువేసిన కొటేషన్‌లు కమీషనర్‌గారిచే సోమవారం ది. 18-9-1972 వ తేదీ సాయంకాలం గం॥ 4-00 ల వరకు తీసుకొనబడును.

1.	పునాదులలో వేయు ఇసుక	15 యూనిట్లు
2.	సిమ్మెంట్‌లో కలుపు ఇసుక	30 ,,
3.	40 మి. మీ. సైజు గ్రానైటు మెటలు	19 ,,
4.	20 మి. మీ. సైజు గ్రానైటు మెటలు	10 ,,
5.	2 వ తరగతి ఇటుకలు	50,000
6.	ఎ. సి. ట్రాపెడ్ సిమెంటు రేకులు	
	2.74 మీటర్లు పొడుగు	68
	2.44 మీటర్లు పొడుగు	68
	1.10 మీటర్లు పొడుగు రిడ్జీలు	32 జతలు
7.	పీజన్, ట్రీట్‌మెంటు చేసిన టేకుకర్ర పేనళ్లు	
	గుమ్మములు 4' × 7' సైజు	6
	గుమ్మములు 3' × 7' సైజు	2
	కిటికీలు 4' × 5' సైజు	15
	కిటికీలు 4' × 1'-8" సైజు	2

[వీటికి ఆఫీసునుండి ఆమోదింపబడిన డిజైను యివ్వబడును. సదరు డిజైను ప్రకారం తయారుచేసి యివ్వవలెను.]

8.	20' అడుగుల స్పాను గొట్టాం ట్రస్సులు (ఆఫీసునుండి ఆమోదింపబడిన ప్లాను ప్రకారం తయారుచేసి బిగించుటకు)	
9.	ఎ క్లిపులకు 1 20/32 అం॥ ల వ్యాసముగల గొట్టాం సరఫరాచేసి బిగించుట	
	8' – 6" పొడుగు	12
	114' – 0" పొడుగు	7
16.	సిమెంటు	30 టన్నులు
11.	ఇనుము - (ఎమ్. ఎస్. రౌండ్లు)	
	16 మి. మీ. వ్యాసము	— 4260' అడుగులు
	6 మి. మీ. వ్యాసము	— 8851' ,,
	8 మి. మీ. వ్యాసము	— 2553' ,,
	10 మి. మీ. వ్యాసము	— 2924' ,,

పురపాలక సంఘముచే సరఫరా చేయబడు సామానులతో ఈ దిగువ సుదహరించిన పనులకు కేవలం లేబరు ఛార్జీలకు కూడ అదేరోజు సీలు కొటేషన్‌లు తీసుకొనబడును.

(1) మట్టిపని (తవ్వుట (గోతులు 9' అడుగుల లోతు)
(2) పునాదులలో ఇసుక వేయుట
(3) పునాదులలో సిమెంటు కాంక్రీటు మునిసిపల్ మిక్సర్‌తో కలిపినది చేయుట
(4) ఇటుక కట్టుబడి (9" అంగుళాల గోడలు)
(5) మునిసిపల్ మిక్సరుతో కలిపిన కాంక్రీటు రెయిన్ ఫోర్సుడు సిమెంటు కాంక్రీటు నిమిత్తము వేయుట.
(6) బేసుమెంటు మట్టితోగాని, ఇసుకతోగాని, నింపి నీరుపెట్టి, దిమ్మిస కొట్టుటకు.
(7) సిమ్మెంటు, ఇసుక, కలుపుకొని ప్లాస్టరింగు చేయుట.
(8) ఫ్లోరింగుకు 4" అం॥ల దళసరి కాంక్రీటు వేసి ప్లాస్టరింగు చేయుట.
(9) మునిసిపాలిటీ సరఫరాచేయు సిమ్మెంటు రేకులు, రిడ్జిలు, జె బోల్టులు, వాషర్లు తెచ్చుకొని బిగించుట.
(10) ఇనుము పూచలు సూచించిన ప్రకారం సైజులకు కోసి వంచి గ్రిల్లులు కట్టుటకు.

పై అయిటములకు యూనిటుకు రేట్లు యివ్వవలెను. కొటేషన్‌దారులు పై అయిటములలో ఏ ఒక్క అయిటమునకైనను రేట్లు యివ్వవచ్చును.

ఏ విధమైన వివరములు కావలసివచ్చినను ఆఫీసుకు వ్రాసిగాని, స్వయముగాగాని తెలుసుకొనవచ్చును.

కొటేషనులు పురపాలక సంఘము యిచ్చు షెడ్యూలులో (నిర్ణీత ఫారములు) యివ్వవలెను.

కొటేషనులు విశాఖపట్నం ప్రజారోగ్యశాఖ సూపరింటెండింగు యింజనీరు వారితో సంప్రదించి నిర్ణయించుటకు, వచ్చిన కొటేషనులలో ఒక కొటేషనును గాని మొత్తము అన్నిటినిగాని నిరాకరించుటకు కౌన్సిలు వారికి అధికారముకలదు.

(సం.) బి. గురుస్వామి నాయుడు,
కమీషనరు.

విద్యుచ్ఛక్తిసరఫరాలోప్రభుత్వ రైతాంగవ్యతిరేక విధానాలు

పోరాటం కొనసాగించ వలసిందిగా రైతులకు ప్రదేశ్ రైతుసంఘ కార్యవర్గం విజ్ఞప్తి

హైదరాబాదు, సెప్టెంబరు 12

విద్యుత్ ఛార్జీల చెల్లింపులను ప్రభుత్వం డిసెంబరు వరకు వాయిదా వేసినా, రైతులపై బాకీలను రద్దు చేయలేదు. అందుచేత ప్రభుత్వం అనుసరిస్తున్న యీ రైతాంగ వ్యతిరేక విధానానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగించాలని ప్రదేశ్ రైతు సంఘ కార్యవర్గ సమావేశం తీర్మానించింది.

ఈ సమావేశం యీ నెల 4 వ తేదీన ప్రదేశ్ రైతుసంఘ అధ్యక్షులు శ్రీ వై. వి. కృష్ణారావు అధ్యక్షతన జరిగింది.

విద్యుచ్ఛక్తి సరఫరాలో ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేకవిధానాన్ని శ్రీ వై. వి. కృష్ణారావు విమర్శించారు. పశ్చిమ గోదావరి, నెల్లూరుజిల్లాల రైతాంగం, విద్యుచ్ఛక్తి రేట్ల హెచ్చింపుకు వ్యతిరేకంగా ఎంతఆందోళన చేసింది, రైతు వ్యతిరేక విధానానికి స్వస్తి చెప్పవలసిందిగా ప్రభుత్వానికి ఎన్నో టెలిగ్రాములు పంపారనీ, ఆయన తెలిపారు.

ఏ. ఎం. జి మీటర్ ఛార్జి, పోలెపిక్షేషన్, కనెక్టెడ్ లోడ్, కాంట్రాక్టెడ్ లోడ్ యింకా ప్రధాన సమస్యలుగానే వుండిపోయాయని అన్నారు.

పత్తి ఉత్పత్తిదారుల నుంచి పత్తి కొనుగోలు నిమిత్తం భారతదేశం అంతటా భారత కాటన్ కార్పొరేషన్ మార్కెటింగ్ యార్డులను ప్రారంభించింది కాని ఆ కేంద్రాలలో పెద్దఎత్తున మోసం జరుగుతోంది, ఆ తప్పుడు పద్ధతులను అరికట్టేందుకు తీవ్ర పోరాటం జరపాలి.

దేశంలో పొగాకు కొనుగోలును, ఎగుమతులను క్రమబద్ధంచేసేందుకు, పొగాకు ఉత్పత్తిదారుల సౌకర్యార్థం 'టుబాకో బోర్డు'ను నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసింది. ఈ బోర్డును ఉపయోగించుకోడానికి, దాని ఉపయోగాన్ని గూర్చి రైతాంగానికి రైతు సంఘం తెలియజేయాలి,

ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, మారిన పరిస్థితులకు అనుగుణంగా పోరాటం జరపవలసిందిగా కృష్ణారావు విజ్ఞప్తి చేశారు.

మౌలికంగా భూపరిమితి బిలును బలపరుస్తూనే, భూస్వాముల ఒత్తిడికి ముఖ్యమంత్రి ప్రదర్శిస్తున్న లొంగుబాటు స్వభావాన్ని, బిల్లులోని బలహీనతలను, లోపాలను ఖండిస్తూ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. రామచంద్రారెడ్డి ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. బిల్లును సమగ్రంగా రూపొందించేందుకు, రామచంద్రారెడ్డి అనేక ప్రత్యామ్నాయాలను సూచించారు.

రాష్ట్రంలో ఏర్పడిన తీవ్ర అనావృష్టి పరిస్థితులపై రైతు సంఘ కార్యదర్శి శ్రీ పూల సుబ్బయ్య ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. పరిస్థితి హృదయ విదారకంగా వుందనీ, అన్ని విధాలుగాను 1952 లో యేర్పడిన పరిస్థితిని మించిపోయిందనీ, ఆకలి బాధనుండి ప్రజలను రక్షించాలంటే ప్రభుత్వం రు. 200 కోట్లు ఖర్చుపెట్టాలనీ సుబ్బయ్య తీర్మానాన్ని వివరిస్తూ చెప్పారు. ఖమ్మం తాలూకా బూర్గుంపాడు, ఇల్లెందు, ఖమ్మంలలో 50 మంది ప్రజలు చనిపోయారు, ఒంగోలు జిల్లాలో ముగ్గురు శ్రీకాకుళంలో నలుగురు చనిపోయారని అందుచేత ప్రభుత్వం వెంటనే కరువు పనులు ప్రారంభించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఎరువుల బ్లాక్ మార్కెటు విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాన్ని శ్రీ యస్. అప్పారావు ఖండిస్తూ రు. 60/లు అమ్మవలసిన సల్ఫేట్ బస్తా రు. 100/లు అమ్ముతున్నారని తెలిపారు. వివిధ కేంద్రాల్లో ప్రభుత్వమే డిపోలుతెరచి రైతాంగానికి ఎరువులు సరఫరా చెయ్యాలి. అని విజ్ఞప్తిచేశారు. విద్యుచ్ఛక్తి బోర్డు విధించిన అదనపు ఛార్జీలను ఖండించి, వ్యవసాయంపై విధించిన అదనపు టారిఫ్ న్యాయ సమ్మతం కాదని ఆయన తెలిపారు.

చక్కెర ఉత్పత్తిదారుల బాధలను శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావు వివరించి, చక్కెర విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, రైతువ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. ఈ సమస్యల పరిష్కారానికి చక్కెర పరిశ్రమను జాతీయం చెయ్యవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

వెంటనే చర్యతీసుకో వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ పై తీర్మానాలన్నిటినీ ఏకగ్రీవంగా ఆమోదించారు.

సెలెక్షన్ గ్రేడ్‌లలో నియామకాలు

మంత్రి వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 12

ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు ప్రకారం సెలెక్షన్‌గ్రేడ్ పోస్టులలో నియామకాలు వాస్తవంగా పనిచేస్తున్న వ్యక్తులకే వర్తింపచేయటం జరిగిందని ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో ముఖ్యమంత్రి తరఫున సమాధానమిస్తూ న్యాయశాఖామంత్రి శ్రీ బసిరెడ్డి నేడు తెలియచేశారు.

డిపార్టుమెంటులలో ఉన్నత పదవులలో వున్న సీనియర్ వ్యక్తులు సెలెక్షన్ గ్రేడ్ స్కేల్ సౌకర్యం పొందేందుకు అర్హులు కాదని అన్నారు. అయితే రెగ్యులర్ లైన్ బయటవున్న సీనియర్లకు యీ సౌకర్యం లభిస్తుంది.

అదే మంత్రి శ్రీ డి. యస్. పి. రెడ్డి వేసిన మరో ప్రశ్నకు సమాధానమిస్తూ లోకసభ మధ్యంతర ఎన్నికల సందర్భంగా 171 ఘర్షణలు జరిగాయన్నారు.

రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా 197 ఘర్షణలు జరిగాయన్నారు.

మరో ప్రశ్నకు శ్రీ బసిరెడ్డి సమాధానమిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టణ ఆస్తుల పరిమితి విధింపు సూచనలు చేసేందుకు నియమించిన కమిటీ సిఫార్సులను అందచేసిందని శ్రీ బసిరెడ్డి అన్నారు.

కమిటీ సిఫార్సులను మంత్రి సభముందు వుంచారు.

హిందూ యేతరులకు తిరుపతిలో ప్రవేశం

తిరుపతి శ్రీ వెంకటేశ్వర దేవాలయంలోకి హిందూ యేతరులను అనుమతించే ఉద్దేశం లేదని దేవాదాయ శాఖ మంత్రి శ్రీ మూర్తిరాజు ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ శాసనమండలిలో చెప్పారు.

హరిజన, గిరిజనులకు మిగులు భూమి

విజయవాడ, సెప్టెంబరు 10

భూ సంస్కరణలవల్ల లభించే మిగులు భూమిలో సగభాగాన్ని, హరిజనులకు, గిరిజనులకు పంపకం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తెలియచేశారు.

ఇక్కడకు 30 కిలోమీటర్ల దూరంలో గల గండిగుంట గ్రామంలో 101 కుటుంబాలకు ఇండ్ల స్థలాలను యిస్తూ షెడ్యూలుకులాలు తెగల గృహ నిర్మాణ కార్యక్రమానికి రు. 10 కోట్ల రుణాన్నిచ్చేందుకు జీవిత బీమాసంస్థ అంగీకరించిందన్నారు. 55 వేల ఇండ్లను నిర్మించే కార్యక్రమాన్ని వచ్చే సంవత్సరంలో ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు,

తరువాత ఉయ్యూరులో చెరకు ఉత్పత్తిదార్ల సమావేశంలో మాట్లాడుతూ ఎక్కువ ఆహార ధాన్యాలను సరఫరా చేయవలసిందిగా కేంద్రాన్ని కోరగలనని చెప్పారు.

సాయుధ పోరాటం

(1 వ పేజీ తరువాయి)

మధ్యయుగానికి చెందిన నిజాం పాలకుల రాక్షస కృత్యాలను ఎదిరించారు. ఈ పోరాటం విజయవంతం కావడానికి మూడుప్రధాన కారణాలున్నాయి,

1. సామ్రాజ్యవాద వ్యతిరేకత, ఆ సామ్రాజ్యవాద తొత్తుఅయిన నిజాం పట్ల వ్యతిరేకత, (2) జాతీయోద్యమ ప్రవాహం. (3) జాతీయ సంస్కృతి భాషా పరిరక్షణకు ఫ్యూడల్ వ్యతిరేక విప్లవం. ఇవి పోరాటాన్ని విజయవంతంగావించాయి.

అదే కాలంలో జరిగిన బొంబాయిలో నావికా తిరుగుబాటు, పున్నప్ర-వాయిలార్ పోరాటంకూడా దీనికి పూర్వరంగంగా వుంది. తాము ఈ దేశం విడిచి వెళ్ళక తప్పదన్న నిర్ణయానికి వచ్చిన బ్రిటిష్ సామ్రాజ్యవాదులు భారతదేశాన్ని హిందూ భారత్, ముస్లిం భారత్‌గా విభజించాలని ప్రయత్నించారు.

అటు కాశ్మీర్‌ను, ఇటు నిజాంను అందుకు వినియోగించుకో జూసింది. మిగతా సంస్థానాలెట్లా పోయినా నిజాంను కాపాడాలని వారు తలపెట్టారు. అయితే తెలంగాణా ప్రజ, బ్రిటిష్ కుట్రను భగ్నం చేసింది. విస్తారమైన ప్రజా పోరాట ప్రాతిపదికతో ఉద్యమం నడిచింది. కమ్యూనిస్టుపార్టీ బ్రిటిష్‌వారి పన్నాగాలను; నిరంకుశ సంస్థానానికి వ్యతిరేకంగా యావత్తు ప్రజ ఒక్క మనిషిగా లేస్తుందని, గ్రహించగలగడం వల్ల 1947 సెప్టెంబరు 11న సాయుధ పోరాటానికి పిలుపునిచ్చింది. 1948 సెప్టెంబరులో యూనియన్ సేనలు ప్రవేశించే నాటికే నిజాం సేనలు నిర్వీర్యమయ్యాయిపేరుకుతగ్గ ప్రతిఘటన రాలేదు. రెండువేల గ్రామాలను విముక్తిచేసి పది లక్షల ఎకరాల భూమిని పంచిన ఈ పోరాట ఉధృతిని, దీనిని బట్టి అర్థం చేసుకోవాలి

మౌంట్‌బాటన్ పాత్ర

అయితే, మౌంట్‌బాటన్ ఆశీర్వాదంతో యూనియన్ ప్రభుత్వం, నిజాం మధ్య యథాతథ ఒప్పందం జరిగింది. ప్రజల పోరాటం ఈ రాజీ కొనసాగింపును వమ్ము చేసింది,

25 సంవత్సరాల తరువాత బంగ్లాదేశ్ ప్రజలు, బ్రిటిష్ కుట్ర రెండవ పార్శ్వాన్ని కూడా తుడిచివేశారు

ఈ సాయుధ పోరాటం మూడు జాతుల-తెలుగు కన్నడ, మరట్వాడా ప్రజలను ఐక్యం చేసింది. కామ్రేడ్ మఖ్దూమ్ ప్రగతిశీల ముస్లింలను సమీకరించారు

విసునూరు రామచంద్రారెడ్డి నాయకత్వాన దేశ ముఖులు, జాగీర్దార్లు జరిపిన విప్లవ ప్రతిఘటన దాడిని త్రిప్పికొట్టి ప్రజలే స్వయంగా భూములను పంచుకొని. భూసంస్కరణలు ఏవిధంగా అమలుజరుగాలో చాటి చెప్పారు.

పోలీసు చర్య తరువాత

అయితే యూనియన్ సేనలు ప్రవేశించడంతో పరిస్థితుల్లో మార్పు వచ్చింది. అంతకుముందు పనిచేసిన సామ్రాజ్యవాద వ్యతిరేక, నిజాం వ్యతిరేక అంశాలు, జాతీయ సంస్కృతి అంశం పని చేయడం మానివేశాయి. కాని దీన్ని గమనించని కారణంగా అంతకు ముందు లభించిన ప్రజా తోడ్పాటు సన్నగిల్లి సాగింది కాని, కమ్యూనిస్టు పార్టీ దాన్ని గ్రహించకపోవడం వల్ల కొంత నష్టం వాటిల్లింది

తెలంగాణా సాయుధ పోరాట ప్రత్యక్ష అనుభవం వున్న 25 సంవత్సరాల తరువాత కూడా, అన్నిదేశాలకు, అన్ని కాలాలకు సాయుధపోరాటమే శరణ్యమని చైనా వాద సిద్ధాంతాన్ని కొందరు చేపట్టడం విచారకరం. ఏ విప్లవ పార్టీ సర్వకాలాలకు ఒకే విధానం వుంటుందని పరిగణించదు. ఆయా దేశాల, దశ భౌతిక పరిస్థితులను బట్టి విధానాన్ని రూపొందించుకుంటుంది.

ప్రజా పోరాటాల ద్వారా విస్తృత ప్రజా బాహుళ్యాన్ని ఐక్యపరచడం విప్లవకారుల కర్తవ్యం.

గుణపాఠాలు

తెలంగాణా సాయుధ పోరాటం చరిత్రాత్మకమైనది, సజీవమైనది, మహోదాత్తమైనది. అయితే దాని గుణపాఠాలను తక్కువ అంచనా వేయరాదు. ఆ గుణపాఠాలను ప్రపంచ వ్యాపితంగా యువతరంలోకి తీసుకెళ్ళాలి అని శ్రీ కృష్ణన్ వక్కాణించారు.

శ్రీ రావి నారాయణరెడ్డి

శ్రీ రావి నారాయణరెడ్డి ప్రసంగిస్తూ సాయుధ పోరాటం రాజకీయ ప్రాముఖ్యతను, దాని ఫలితాలను, పోరాట రెండవ దశలో జరిగిన పొరపాట్లను వివరించారు.

సాయుధపోరాటం ఒక నిజాం సంస్థానంలోనే ఎందుకు వచ్చింది? నిజాంస్టేట్‌లో జాతీయ సంస్కృతిని అణచి వేయడం, దేశవ్యాపిత సామ్రాజ్యవాద వ్యతిరేక వెల్లువలో భాగంగా, ఇక్కడ నిజాం వ్యతిరేక పోరాటానికి కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం వహించడం, పోరాటానికి ప్రజల ఆర్థిక, రాజకీయ సమస్యలు జోడించడం, జాతీయ నాయకులుగా పేరొందిన వారే. ఈ ఉద్యమంలో నాయకత్వం వహించడం, నాడు భారతదేశంలోనే బలమైన ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ సహాయం ఇందుకు కారణాలని ఆయన చెప్పారు.

ఆంధ్ర మహాసభ ప్రాధాన్యత

ఆ నాడు ఆంధ్రమహాసభ సభ్యత్వచిట్టి ఎవరిదగ్గర వుంచే వాడు విముక్తి అయినట్టు లెక్క. ఫ్యూడల్ వ్యతిరేక పోరాటంలో జమీందారుల గూండాలే ముందు లాఠీలు పట్టారు. ప్రజా ఉద్యమ రక్షణకు ప్రజలు తరువాత లాఠీలు పట్టవలసివచ్చింది.

పోరాటాలు లేనిదే భూములు దక్కవు అన్న సత్యాన్ని ఈ సాయుధ పోరాటం నుండి గ్రహించాలని అన్నారు.

ఏ దేశంలో అయినా పరిస్థితులు పరిపక్వమైతేనే సాయుధ పోరాటం జయప్రదమౌతుంది. ప్రజలు సమాయత్తం కాకుండా కొద్దిమంది విప్లవకారులు ఆయుధాలు చేపడితే అది నిష్ఫలమౌతుందని శ్రీ నారాయణరెడ్డి అన్నారు

శ్రీ ఎల్లారెడ్డి

శ్రీ బద్దం ఎల్లారెడ్డి ప్రసంగిస్తూ, 1947 ఆగస్టు 15 వ తేదీన ఊరూరా జాతీయ జెండా ఎగురవేయాలని నిర్ణయంతీసుకున్నాం సంఘాలన్నీ ప్రతి ఊరిలో సభలు జరిపాయి. ఈ సభలను అణచడానికి నిజాం పోలీసులు దిగడంతో, ఇక నిరాయుధులుగా పోలీసును ఎదుర్కొనడం సాధ్యం కాదని తెలిసిపోయిందని అన్నారు.

కడవెండిలో దొడ్డి కొమరయ్యపై అత్యాచారానికి నిరసనగా ప్రజలు ప్రదర్శన జరిపితే పోలీసులు కాల్పులు జరిపారు. అపుడు ఆత్మరక్షణకు ఆయుధాలు చేపట్టాలని ప్రజలకు పిలుపు యివ్వటం జరిగింది.

1947 ఆగస్టు వరకు పోరాటానికి పూర్తిగా రాజకీయ ప్రాముఖ్యత లేదు. కొద్దిగా ఆ ప్రాముఖ్యత వున్నా ఫ్యూడల్ వ్యతిరేక పోరాటంగానే వుండింది. అయితే భారత యూనియన్‌లో చేరడానికి నిజాం నిరాకరించడంతో రాజకీయ రూపం సంతరించుకున్నదని శ్రీ ఎల్లారెడ్డి చెప్పారు.

ఒంటెత్తు పోకడలు

యూనియన్ సేనల ప్రవేశం అనంతరం పార్టీ అనుసరించిన ఒంటెత్తు పోకడలవల్ల క్రమక్రమంగా ప్రజలు దూరం కాసాగారు. 1948 లో జరిగిన పార్టీ రెండవమహాసభనిర్ణయాలు ఈ ఉద్యమానికి ఉపకరించకపోగా, నిజాం ఐక్యసంఘటన భగ్నం కావడానికి తోడ్పడింది పరిస్థితినిబట్టి ఉద్యమం ఎత్తుగడలు మార్చుకోక పోవడంవల్ల కొంత హాని జరిగిందని అన్నారు.

పోరాటకాలంలో అలసత్వం అంతర్ధానమైందనీ ఆయన తెలిపారు.

ఈ మహత్తర పోరాట విషయాలను గుణపాఠాలను నేటి యువతరానికి తెలియజేయాల్సిన బాధ్యత మనపై వున్నదని ఆయన చెప్పారు.

శ్రీ చంద్రగుప్త చౌదరి సందేశమిస్తూ, తెలంగాణా సాయుధ పోరాటం కమ్యూనిస్టు ఉద్యమంలో తలమానికంగా నిలుస్తుందన్నారు.

ఉత్సవాల ప్రాముఖ్యత: శ్రీ రాజశేఖర్ వివరణ

శ్రీ రాజశేఖరరెడ్డి ప్రసంగిస్తూ గతచరిత్ర అనుభవాల, సాధించిన విజయాలనుండి గుణపాఠాలను తీసుకోడానికి ఈ ఉత్సవాలు ఉపయోగపడుతాయని అన్నారు.

అసంపూర్ణ విప్లవాన్ని పరిపూర్తి చేయుదానికి అనుసరించాల్సిన ఎత్తుగడలను రూపొందించుకోవడానికి కూడా ఇది ఉపయోగపడుతుందన్నారు.

ఈ పోరాటం యావత్తు కమ్యూనిస్టు ఉద్యమానికి వారసత్వమనిఆయన తెలిపారు

నిజాం వ్యతిరేక పోరాటాన్ని పోలీసు చర్య తరువాత జాతీయ బూర్జువావర్గానికి ప్రతినిధి అయిన కాంగ్రెస్ పైకి మళ్ళించడంవల్ల నష్టం కలిగిందనే విషయంపై, ఉమ్మడిపార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటూ వచ్చాయని ఆయన అన్నారు,

ప్రజలే చరిత్రనిర్ణేతలు

ఈనాడు పుద్రేకపడుతున్న యువకులు 25 ఏండ్లనాటి తప్పులనే తిరిగిచేస్తున్నారని, కమ్యూనిస్టులు ఒకే పోరాట రూపాన్ని అంటిపెట్టుకోరు. ప్రజలు సమాయత్తమై వున్నప్పుడు చేపట్టాలి. చరిత్ర నిర్ణేతలు ప్రజలు కాని నాయకులు కారు.

దీనిని విస్మరించి ప్రజల తరఫున పోరాడుతున్నామనుకునేవారు చరిత్రలోలేరు. కోర్టులో ఒకరి పక్షాన వాదించే లాయర్ వుంటారు గాని ప్రజల తరఫున పోరాడే విప్లవకారులుండరని ఆయన అన్నారు.

విప్లవ పరిస్థితులుండి, నాయకత్వంలేక విఫలమైన విప్లవాలు వున్నాయిగాని, పరిస్థితులు లేకపోయినా నడిచి జయప్రదమైన విప్లవాలు చరిత్రలో లేవని శ్రీ రాజశేఖర్ రెడ్డి స్పష్టీకరించారు.

ఈ విషయాన్ని ఉగ్రవాదులు గ్రహించాలి అయన అన్నారు.

డాక్టర్ గౌడ్

డాక్టర్ రాజబహదూర్ గౌడ్ ఉద్వేగంతో ప్రసంగిస్తూ పోరాటకాలంలోని ఘటనలను సోదాహరణంగా వివరించారు. ప్రజల త్యాగాన్ని, రజాకార్ల దుర్మార్గాలను వివరించారు

సాయుధ పోరాటం జరిగి వుండకపోతే ప్రత్యేక హైదరాబాదు రాష్ట్రం వుండి వుండేదన్నారు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావుగారి పంపిన సమర్పణతో సభ ముగిసింది

అనంతరం 'వీర తెలంగాణా' అన్న బుర్రకథను విద్యార్థులు చిత్తపురెడ్డి, ఆచారి, జగదీష్ చెప్పారు

అంతకుముందు సర్గమ్ సొసైటీవారు శ్రీ రిశేషులు మఖ్దూమ్ వ్రాసిన పాటలను వినిపించారు.

ప్రధాని రాక సందర్భంగా కడపలో పేదల ప్రదర్శన

— కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన

కడప, సెప్టెంబరు 10

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ యీ నెల 8 వ తేదీన యిక్కడకు వచ్చిన సందర్భంగా 300 మంది పేద ప్రజలు ప్రదర్శన చేశారు.

ప్రదర్శకులు ఎర్ర జెండాలు, ప్లేకార్డులు ధరించి పని చూపించండి లేదా తిండి పెట్టండి అంటూ శ్రీమతి గాంధీ విమానాశ్రయానికి చేరుకోగానే నినాదాలు చేశారు.

కరువుపరిస్థితులదృష్ట్యా వెంటనేసహాయ కార్యక్రమాలను చేపట్టాలని కోరుతూ కరపత్రాలను విమానాశ్రయానికి వచ్చిన ప్రజలకు కమ్యూనిస్టుకార్యకర్తలు పంచిపెట్టారు.

శ్రీమతిగాంధీ ప్రయాణంచేసినమార్గంలో వున్న సందిళ్ళపల్లి, తిప్పలూరు, ఉరుటూరు, అయ్యవారిపల్లె, నందిమండలం గ్రామాల వద్దకూడ కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు ప్రజలను సమీకరించి డిమాండ్లను తెలియచేస్తూ నినాదాలిచ్చారు.

ఈ సందర్భంగానే ప్రధాన మంత్రికి మెమోరాండం యిచ్చేందుకు ప్రయత్నించారు. అయితే మెమోరాండాలు స్వీకరించకుండా శ్రీమతి గాంధీ కారుఆగకుండా వెళ్ళిపోయింది.

శ్రీమతిగాంధీ కడపజిల్లా కార్యక్రమంలో కొంతభాగాన్ని రద్దు చేశారు. ఎర్రగుంట్ల నుండే వెనక్కు తిరిగి వెళ్ళిపోయారు. అనేకమందికి నిరుత్సాహం కలిగించారు.

అనధికారులతో జరప తలపెట్టిన చర్చ కూడ శ్రీమతి గాంధీ రద్దుచేసుకున్నారు. కరువు పరిస్థితులపై మెమొరాండం యిచ్చేందుకు విమానాశ్రయం వద్దకు వచ్చిన ప్రజా ప్రతినిధులకు నిరుత్సాహం కలిగించి ఆమె సరాసరి వెళ్ళిపోయారు.

శ్రీశైలం

(1 వ పేజీ తరువాయి)

ప్రభుత్వ దృష్టికి తేవటంజరిగింది అందుపై దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ విచారణ చేశారు. విచారణలో ఆరోపణలు రుజువు కాలేదని ప్రస్తుతం రెవిన్యూశాఖ కార్యదర్శి తిరిగి విచారణ జరుపుతున్నారని విచారణ అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకోవటం జరుగుతుందని మంత్రి తెలిపారు.

దేవస్థానంబోర్డు అధ్యక్షులు దేవస్థానం కారును స్వంత పనులకు ఉపయోగించు కున్నందుకు ఆయన నుంచి ఆడిట్ పార్టీ వసూలు చేయమన్న 5 వేలు వసూలు చేయటం జరుగలేదని మంత్రి తెలిపారు.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దేవస్థానాన్ని తన స్వంత ఎస్టేట్‌లాగా ఉపయోగించుకుంటున్నారని యీ దేవాలయం వెనుకవున్న గోపురాన్ని బోర్డు అనుమతి లేకుండానే పడగొట్టించారు. ఆగోపురం క్రింద ధనం వున్నదని కాపసం వున్నది. ఆ ధనం దొరికిందో? లేదోకూడ మంత్రి తెలపాలని శ్రీ వై. వి. కృష్ణారావు యన్. టి. పి. ఎ కూర్మాచార్యులు కోరగా మంత్రి సమాధానం చెపుతూఆ విషయం తనకు తెలియదన్నారు.

సభ్యులు పదే పదే కోరిన అనంతరం మంత్రి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను బదిలీచేసి విచారణ జరిపిస్తామని మంత్రి ఒప్పుకున్నారు.

దేవస్థానంలో ఇన్ని అక్రమాలు జరుగుతున్నదృష్ట్యా దేవస్థానం బోర్డును కూడ తొలగించాలని పలువురు సభ్యులు కోరారు.

బోర్డును తీసివేయటానికి వీలుకాదు. కాని అధ్యక్షునిపై చర్యలు తీసుకొనే విషయం ఆలోచిస్తామని మంత్రి తెలిపారు.

పశ్చిమాసియాలో సైనిక చర్యల నిలిపివేతకు అమెరికా వ్యతిరేకత

భద్రతా సంఘంలో వీటో ప్రయోగం

ఐ. రా. స, సెప్టెంబరు 8

అంతర్జాతీయ శాంతి భద్రతల ప్రయోజనాల నిమిత్తం పశ్చిమాసియాలోని శక్తులు అన్ని విధాల సైనిక చర్యలను తక్షణమే నిలుపుచేసి నిగ్రహం పాటించాలని నిన్న సోమాలియా, గినీ, యుగోస్లావియాలు భద్రతా సంఘంలో ప్రతిపాదించిన తీర్మానాన్ని ఇజ్రాయిల్‌కు అనుకూలంగా అమెరికా వీటో చేసింది

భద్రతా సంఘంలో అమెరికా వీటో ప్రయోగించడం ఇది రెండవ సారి.

పశ్చిమాసియా పరిస్థితిపై యీ తీర్మానం ద్వంద్వ స్వభావం కలిగివున్నదని, ఇజ్రాయిల్ నిగ్రహం పాటించాలని చెపుతూ, మ్యూనిచ్‌లో అరబ్ కమాండోలు ఇజ్రాయిల్ క్రీడా కారులను కాల్చివేసిన ఘటన తీర్మానంలో లేదని అమెరికా ప్రతినిధి జార్జి బుష్ అన్నారు.

సైనిక చర్యలను, "దౌర్జన్య చర్యలను" నిలుపుచేయాలని భద్రతా సంఘానికి విజ్ఞప్తి చేస్తూ బ్రిటన్, ఫ్రాన్స్ బెల్జియం, ఇటలీలు ప్రవేశపెట్టిన సవరణను తొలుత సోవియట్ చైనాలు వీటో చేశాయి.

రొడీషియాలోని జాతివివక్ష ప్రభుత్వాన్ని ఆదుకోవడానికి భద్రతా సంఘంలో లోగడ అమెరికా వీటో చేసింది.

చైనా వీటో ప్రయోగించటం ఒక నెలలోనే యిది రెండవసారి. భద్రతా సంఘంలో బంగ్లాదేశ్ ప్రవేశాన్ని నిరోధిస్తూ చైనా మొదటిసారిగా వీటో ప్రయోగించిన విషయం పాఠకులకు విదితమే.

సోవియట్ వీటో చేయటం ఇది 109 వ సారి

మ్యూనిచ్‌లో జరిగిన ఘటనలకు, ఇజ్రాయిల్ జరిపిన దాడులకు సంబంధంలేదని ఎవరూ చెప్పలేరని బుష్ అన్నారు.

మ్యూనిచ్‌లో ఇజ్రాయిల్ క్రీడాకారుల హత్య జరిగిన అనంతరం, లెబనాన్, సిరియాలపై భద్రతా సంఘం చర్చ జరుపుతున్నపుడు ఈ వీటో ప్రయోగాలు జరిగాయి.

సోవియట్ ప్రతినిధి ప్రసంగం

సోవియట్ శాశ్వత ప్రతినిధి వై. ఎ. మాలిక్ సోమాలి, గినీ, యుగోస్లావియాల తీర్మానాన్ని బలపరుస్తూ, లెబనాన్, సిరియా భూభాగాలపై బాంబుదాడులను ఇజ్రాయిల్ తక్షణమే విరమింప చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

ఈ బాంబుదాడులు పశ్చిమాసియా సమస్యపై కాల్పుల విరమణకు సంబంధించిన ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని ఆయన అన్నారు.

మ్యూనిచ్‌లో జరిగిన ఘటనలకు, ఇజ్రాయిల్ దాడులకు పొంతన లేదనీ. ఇజ్రాయిల్ దాడులు రెచ్చగొట్టే ధోరణిలో వున్నాయని, మ్యూనిచ్‌లో జరిగిన ఘటనలకు అరబ్ రాజ్యాల బాధ్యత లేదని, ఇజ్రాయిల్ దురాక్రమణకు నిరంతరం గురి అవుతున్న పాలస్తీనా గెరిల్లాల చర్యలకు సిరియాగానీ, లెబనాన్‌గానీ బాధ్యులు కాదని ఆయన అన్నారు

ఓటింగ్ వివరాలు

యుగోస్లావియా తదితర దేశాలు ప్రవేశపెట్టిన తీర్మానానికి భద్రతా సంఘంలోని 15 సభ్యదేశాలలో 13 అనుకూలంగా ఓటు చేశాయి అమెరికా వీటో ప్రయోగించింది.

పనామా ఓటింగ్‌లో పాల్గొనలేదు.

భద్రతా సంఘంలో ఒక తీర్మానం ఆమోదం పొందడానికి 9 ఓట్లు సరిపోతాయి తొమ్మిది ఓట్లు పోగా అదనంగా నాలుగు ఓట్లు వచ్చినప్పటికీ అమెరికా వీటోవల్ల తీర్మానానికి ఆమోదం లభించలేదు

తీర్మానానికి అనుకూలంగా భారత్, బ్రిటన్ ఫ్రాన్స్, చైనా, సోవియట్, అర్జెంటైనా, బెల్జియం, ఇటలీ, యుగోస్లావియా, గినీ, సోమాలియా, సుడాన్, జపాన్‌లు ఓటు చేశాయి

బ్రిటన్ తదితర దేశాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని గినీ, సోమాలియా, సూడాన్, యుగోస్లావియా, చైనా, సోవియట్‌లు వ్యతిరేకించాయి. మిగతా దేశాలు బలపరిచాయి. తీర్మానం 9-6 ఓట్లతో ఆమోదం లభించడానికి సిద్ధంగా వున్న సమయంలో సోవియట్, చైనాలు వీటో చేశాయి.

పశ్చిమాసియాలో కాల్పుల విరమణకు జరుగుతున్న అన్ని ఉల్లంఘనలు, దౌర్జన్య చర్యలపట్ల ఈ సమావేశం విచారం ప్రకటిస్తోంది అని ప్రతిపాదించిన తీర్మానానికి అనుకూలంగా 8 ఓట్లు, వ్యతిరేకంగా నాలుగుఓట్లు వచ్చాయి. ముగ్గురు ఓటింగులో పాల్గొనలేదు. సవరణ ఆమోదానికి రావలసిన కనీస ఓట్లు 9 రానందువల్ల సవరణకు ఆమోదం లభించలేదు

శరణార్థుల శిబిరాలపై ఇజ్రాయిల్ దాడులు

200 మంది పౌరుల దుర్మరణం

బీరుట్, సెప్టెంబరు 10

సిరియాలోని శరణార్థుల శిబిరాలు, గ్రామాలపై గత శుక్రవారం ఇజ్రాయిల్ జరిపిన విమానదాడులలో 200 మంది పౌరులు మరణించారని లెబనాన్ పత్రికలు రెండు నేడు తెలియజేశాయి.

డమాస్కస్‌కు ఆరు కిలోమీటర్ల దూరంలోగల హమెగ్రామంలో ఈ దాడుల వల్ల 60 మంది మరణించారనీ, బీరుట్-డమాస్కస్ రోడ్డుపై గుట్ట దాపునగల చాలా యిండ్లు భూస్థాపితమయ్యాయని అల్‌నహార్, లెఓరియంట్ డుజూర్ పత్రికలు పేర్కొన్నాయి.

దక్షిణ సిరియాలో ముజిబ్‌వద్దగల ఒక శరణార్థుల శిబిరంలో ఇంతవరకు 70 మంది శవాలు బయటపడ్డాయని ఈ పత్రికలు వ్రాశాయి

గోలాన్ పర్వత ప్రాంతం నుండి వచ్చిన వారికి ఏర్పాటు చేసిన షమెల్ గోలాన్ శిబిరంలో దాడులవల్ల దాదాపు 40 మంది చనిపోయారు. ఇక్కడ దాదాపు లక్షమంది శరణార్థులకు వసతి వుంది.

జోర్డాన్‌కు వెళ్ళే రోడ్డువెంబడిగల గ్రామం డమెర్‌లో 14 మంది చనిపోయారని వార్తలందాయి.

మ్యూనిచ్ ఘటనలకు ఇజ్రాయిల్‌దే బాధ్యత

సిరియా పౌర ప్రాంతాలపై ఇజ్రాయిల్ గత శుక్రవారం జరిపిన దాడులు, పథకం ప్రకారం మూకుమ్మడి హత్యలు చేయడానికి ఉద్దేశించబడినవని సిరియా నేడు ఖండించింది.

సెలవు రోజు అయిన శుక్రవారం వీధులలో గుమికూడిన ప్రజలను ఎక్కువ సంఖ్యలో హత్య చేయడానికి ఈ దాడులు ఉద్దేశించబడ్డాయని సిరియా విదేశాంగ మంత్రిత్వశాఖ తెలియజేసింది.

ఒలింపిక్

(1 వ పేజీ తరువాయి)

యట్ యూనియన్ దాదాపు 100 పతకాలను గెల్చుకొని అగ్రస్థానాన్నాక్రమించింది అమెరికాకు ఈనాడు 94 పతకాలు మాత్రమే వచ్చాయి. అమెరికాకు ఆనాడు 33 స్వర్ణ పతకాలు రాగా, ఈనాడు 35 మాత్రమే వచ్చాయి. ఆ నాడు 27 స్వర్ణ పతకాలు మాత్రమే సంపాదించుకొన్న సోవియట్ యూనియన్ నేడు 50 స్వర్ణ పతకాలను సాధించుకొని, ఒక్కసారిగా రెట్టింపు స్వర్ణ పతకాలను మొట్టమొదటిసారిగా సాధించుకున్న ఘనత సంపాదించుకొంది

సోవియట్ యూనియన్ బొటాబొటిగా పాయింటు సంపాదించిన స్వర్ణ పతకాలు గెల్చుకోలేదు ఫైనల్స్‌కు చేరుకోక ముందే సోవియట్ యూనియన్ అనేక పాత ప్రపంచ రికార్డులు బద్దలుకొట్టి నూతన ప్రపంచ రికార్డులను స్థాపించింది తను స్థాపించిన రికార్డునే, సువర్ణ పతకం అందుకునే సమయానికి కనీసం రెండు మూడుసార్లు అధిగమించి స్వర్ణ పతకాన్నందుకోవడానికి తనకున్న అర్హత ఘంటాపథంగా చాటుకుంది.

మెట్ట ప్రాంతంలో వందల ఎకరాలు సేద్యంకాని స్థితి

పశ్చిమగోదావరిజిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గం డిమాండ్

తణుకు, సెప్టెంబరు 12

పశ్చిమ గోదావరి జిల్లా మెట్ట తాలూకాలలో వందలాది ఎకరాలు సేద్యం కాలేదని వ్యవసాయ కార్మికులకు పనులు లేకుండా పోయాయని, అందువల్ల వెంటనే జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి, సహాయ కార్యక్రమాలు చేపట్టాలని కోరుతూ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గం తీర్మానించింది.

జిల్లాలోని వివిధతాలూకాలలో వ్యవసాయ కార్మికుల జీవన పరిస్థితులు దెబ్బతినడం అధిక ధరలు మొదలగు అన్ని విషయాలపై సభ్యులు రిపోర్టులు యిచ్చారు. జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ భూపతిరాజు సుబ్బరాజు, రాష్ట్ర సంఘాధ్యక్షులు కొండ్రు సుబ్బారావు తర్జనను సమీక్షచేసిన అనంతరం, రాష్ట్ర వ్యవసాయ కార్మికసంఘ నిర్ణయాలను చర్చించి వాటిపై నిర్ణయాలు తీసుకొన్నారు.

జిల్లాలోని తీవ్ర పరిస్థితులను ప్రభుత్వాధికారులు గుర్తించి ప్రతి 500 మంది జనాభా కలిగిన పల్లెలలోను, వార్డులలోను డిపోలు పెట్టి ఈ డిపోలద్వారా కిలో బియ్యం 75 పైసలకు అమ్మించాలని కోరుతూ తీర్మానించారు.

మెట్ట తాలూకాలలో చింతలపూడి, పోలవరం, తాడేపల్లిగూడెం మొదలగు ప్రదేశాలలో వర్షాలు లేకపోవుట వలనపనులులేక వ్యవసాయ కార్మికులు పస్తులుంటున్నారని, వెంటనే ప్రభుత్వమే వారికి పనులుకల్పించాలని కోరుతూ మరో తీర్మానం చేశారు.

పై కోర్కెలను వెంటనే ప్రభుత్వం అమలు జరపకపోతే జిల్లాలో తీవ్రపరిస్థితులు ఏర్పడే ప్రమాదమున్నదనీ దానికి ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించారు.

ఏలూరులో టీచర్లకు సన్మానం

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా

ఏలూరు, సెప్టెంబరు 11

ఉపాధ్యాయ వారోత్సవ సభకు అధ్యక్షత వహించిన జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడు రాష్ట్రపతి బహుమతులనందుకున్న ఉపాధ్యాయులు శ్రీయుతులు ఎ. వెంకటప్పయ్య. యు. సుబ్బరాజులకు శాలువాలు బహూకరించి గౌరవించారు.

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి కె మహాబ్రహ్మణ్యేశ్వరి ప్రసంగిస్తూ వారోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ఉపాధ్యాయ సంక్షేమ నిధి నుండి 30 మందికి ఆర్థిక సహాయం లభించినదని తెలిపారు

ఉపాధ్యాయ నాయకులు శ్రీయుతులు జి. మిషక్, పి. శ్రీరామమూర్తి, జి సూర్యనారాయణమూర్తి, నోరి రామశర్మలు ప్రసంగించారు.

9 నెలల నుండి జీతబత్తెాలు అందక కుములుతూవున్న నర్సాపురం మునిసిపల్ టీచర్లపట్ల ఈ సమావేశం సానుభూతిని వ్యక్తం చేసింది. సమావేశానికి ముందు ఉపాధ్యాయుల ఊరేగింపు, ఆ తరువాత వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి.

త్రిపురాంతకంలో

మార్కాపురం, సెప్టెంబరు 11

ప్రకాశంజిల్లా మార్కాపురం తాలూకా త్రిపురాంతకంలో ఉపాధ్యాయ సంక్షేమ దినోత్సవం జరిగింది. దాదాపు 200 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సభకు ఎర్రగొండపాలెం సమితి అధ్యక్షులు అధ్యక్షత వహించారు. సమితి బి.డి ఓ ప్రధాన ఉపన్యాసకులుగా వున్నారు.

30 మందికి రిటైర్డు ఉపాధ్యాయులను దుశ్శాలువలతో సన్మానించారు.

హైస్కూల్ హెడ్మాష్టరు శ్రీ జి వి. నారాయణరావు వందన సమర్పణతో సభ ముగిసినది.

నిడదవోలులో

నిడదవోలు, సెప్టెంబరు 10

నిడదవోలులో జూనియరు కాలేజి అధ్యాపక, విద్యార్థుల ఆధ్వర్యాన ఉపాధ్యాయ సంక్షేమదినోత్సవం కాలేజీఆవరణలో డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సూర్యనారాయణ అధ్యక్షత ఈ నెల 5 వ తేదీ జరిగింది.

ఈ సభలో రిటైర్డు హెడ్ మాష్టరు శ్రీ తలారి సుబ్బారావును సన్మానించి, నూతన వస్త్రాలు బహూకరించారు. ఈ సందర్భములో కాలేజీ కమిటీ వారిచే బహూకరించబడిన శ్రీ తలారి సుబ్బారావుగారి చిత్రపటం కాలేజి కమిటీ ఛైర్మన్ డా॥ బి. వి. యస్. యస్. రాజు ఆవిష్కరించి నూతన వస్త్రాలు శ్రీ సుబ్బారావుకు యిచ్చారు.

సభలో జూనియరు కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ యస్. వి సుబ్బారావు, డా॥ రాజు, శ్రీగోపరాజు వెంకటానందంగార్లు ఉపాధ్యాయుల సంక్షేమం గురించి ఉపన్యసించారు సభకు విద్యార్థులు, పుర ప్రముఖులు, ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో హాజరైనారు.

18 ఏళ్ళకు ఓటింగ్ హక్కు కోరుతూ ప్రధానికి కార్డులు

తిరువూరు, సెప్టెంబరు 12

రాజ్యాంగాన్ని సవరించి 18 సంవత్సరాలు కలిగిన యువతి, యువకులకు ఓటింగ్ హక్కు కలిగించాలని కోరుతూ తిరువూరు తాలూకా యువజన సమాఖ్య నుండి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి 25 కార్డులు పోస్టు ద్వారా పంపబడ్డాయి.

తణుకు తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం

తణుకు, సెప్టెంబరు 11

తణుకు తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం ఆగస్టు 24 న తణుకు పార్టీ ఆఫీసులో శ్రీ వి. రాఘవులు అధ్యక్షతన జరిగింది.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ భూపతిరాజు, సుబ్బరాజు, జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఇందుకూరి సుబ్బరాజు జిల్లాలో అధికధరలు, రాష్ట్రంలోని తీవ్ర కరువు పరిస్థితులపై వివరంగా రిపోర్టు యిచ్చారు. తాలూకాలోని వివిధగ్రామాల పరిస్థితులను చర్చించిన అనంతరం భవిష్యత్ కార్యక్రమం తీసుకున్నారు.

తణుకు పట్టణ సభ్యుల సమావేశం

తణుకు, సెప్టెంబరు 11

తణుకు పట్టణ కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సానుభూతిపరుల సమావేశం శ్రీ సంపర శేషగిరిరావు అధ్యక్షతన ఇటీవల జరిగింది.

పట్టణంలోని వివిధ వృత్తులు చేసుకొనే పేద ప్రజానీకం అధిక ధరలకు ఏ విధంగా గురవుతున్నారో, పనులులేక బియ్యం కొనలేక ఎలా పస్తులుంటున్నారో వివరంగా సభ్యులు రిపోర్టులు యిచ్చారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ భూపతిరాజు సుబ్బరాజు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ నిర్ణయాలను వివరించారు.

ఆస్తి విలువపై పన్నుల విధానం

అమలాపురం మున్సిపల్ కౌన్సిల్ అసమ్మతి

అంబాజీపేట, సెప్టెంబరు12

ఆస్తి విలువ ప్రాతిపదికగా పట్టణాలలో పన్నులు విధించే ప్రభుత్వ నూతన విధానానికి అమలాపురం మునిసిపాలిటీ తన అసమ్మతినిప్రకటిస్తూ తీర్మానించింది.

అమలాపురం మునిసిపల్ కౌన్సిల్ సమావేశం ఛైర్మన్ శ్రీ నల్లారెడ్డి నాయుడు అధ్యక్షతన ఈనెల 26 న జరిగింది.

ఇంటిఅద్దె విలువ ప్రాతిపదికగా పన్నులు విధించే ప్రస్తుత పద్ధతి ఈ వరకే అంగీకరించ బడిందని, కావున ఆ పద్ధతినే ఇప్పుడు కూడా అనుసరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసే తీర్మానం సమావేశంలో ప్రవేశ పెట్టబడగా కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది స్థానిక శాసన సభ్యుడు శ్రీ కుడుపూడి ప్రభాకరరావు ఈ సమావేశంలో ఎక్సఅఫిషియో సభ్యుడుగా పాల్గొన్నారు.

(వి వి.)

నిడదవోలు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం

నిడదవోలు, సెప్టెంబరు 12

1972 అక్టోబరు 1 వ తేదీ నుండి ఆస్తి పన్ను, మూలధనం విలువపైన- మరియూ అద్దె విలువశ్రేణి పద్ధతి విబట్టి పన్ను విధించాలని నిడదవోలు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానించింది.

ఆగస్టు 30 వ తేదీ కౌన్సిల్ అత్యవసర సమావేశం తాత్కాలిక ఛైర్మన్ శ్రీ టి వి. రత్నం అధ్యక్షతన జరిగింది

ఈ సమావేశంలో పై తీర్మానం చేశారు.

సిబ్బందికి 5 నెలల జీతాలు బకాయిపడిన నర్సాపురం మున్సిపాలిటీ

నర్సాపురం, సెప్టెంబరు12

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం మున్సిపల్ సిబ్బందికి మొత్తం 5 నెలల జీతాల సొమ్ము బకాయి ఇవ్వవలసివున్నది.

ఆఫీసు సిబ్బందికి 3 నెలల జీతములు, 2 నెలల జీతములకు సమానమైన డి. ఎ. బాపతు సొమ్ము యివ్వవలసి వున్నది.

మున్సిపల్ వర్కర్సుకు 5నెలలజీతములు, మూడు నెలలకు సమానమైన డి. ఎ. బాపతు సొమ్ము బి. ఎఫ్ బాపతుసొమ్ము ఇవ్వవలసి వున్నది.

ఏ మేనేజిమెంటు హయాంలోను యింత బకాయిపెరిగివుండలేదని మున్సిపల్ అధికారులకు తెలియజేస్తూ వెంటనే జీతాలబకాయీలు చెల్లించాలనికోరుతూ యిటీవల ఆఫీసుసిబ్బంది, మున్సిపల్ కార్మికులు పిటీషన్లు పెట్టారు.

(వి. వి)

రామరాజ భూషణ సాహిత్య పరిషత్ జనరల్ బాడీ

భీమవరం, సెప్టెంబరు 12

భీమవరంలోని శ్రీ రామరాజభూషణ సాహిత్య పరిషత్తు సర్వసభ్య సమావేశం ఈ నెల 8 వ తేదీ జరిగింది. ఈ సమావేశంలో నూతన కార్యవర్గం ఎన్నికైనది.

శ్రీ భూపతిరాజు రామకృష్ణంరాజు అధ్యక్షులుగా, శ్రీమేడూరి వెంకట ప్రభాకరరావు, శ్రీ తటవర్తి వెంకన్న గుప్తా, శ్రీ తమ్మలపల్లి మంగరాజు ఉపాధ్యక్షులుగా, శ్రీచుక్కాని గంగరాజు కార్యదర్శిగా, శ్రీశాస్త్రి, డాక్టరు బుద్ధిగ ఆదినారాయణ, శ్రీ ఆర్. కె. మొగసాటి సహాయ కార్యదర్శులుగా, శ్రీతటవర్తి వెంకటరత్నం గుప్త కోశాధికారిగా మరి 20మంది సభ్యులతో కార్యవర్గం ఎన్నికైంది

కార్యదర్శి శ్రీ చుక్కాని గంగరాజు ప్రవేశపెట్టిన ఆడిట్ రిపోర్టు ఆమోదించబడింది.

రిజర్వుబ్యాంకు కేంద్రబోర్డు సభ్యత్వానికి శ్రీ ఎస్. ఎం. జోషి యిచ్చిన రాజీనామాను కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఆమోదించింది.

దరిశి తహసిల్దారు గురించి సబ్ కలెక్టర్ విచారణ

దరిశి, సెప్టెంబరు 11

ప్రకాశంజిల్లా దరిశి తాలూకా తహశీల్దారుగా లోగడవున్న శ్రీ జె మల్లిఖార్జునము చేసిన అక్రమ చట్టవ్యతిరేక చర్యలుగురించి విశాలాంధ్రలో ప్రకటించుటేగాక, జిల్లా కలెక్టరుకు తాలూకా కమ్యూనిస్టుసమితి తరపున మెమోరాండాలు గూడా యివ్వబడ్డాయి.

వారిపై, యిచ్చిన మెమొరాండాలు సంవత్సరకాలంగా విచారించుటకు వాయిదా వేస్తూ వచ్చారు. ఆందోళన చేసిన పిమ్మట ఈనెల 5 వ తేదీ కందుకూరు రివిన్యూ డివిజనల్ ఆఫీసరు దరిశివచ్చి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి యం. శరభారెడ్డిగారిని విచారించారు.

ఆ సందర్భంలో సదరు అక్రమ, చట్టవ్యతిరేక చర్యలకు గురైనవారందరిని రికార్డుపూర్వకంగా చూడవలసిన సమాధానము సమగ్రంగా విచారించవలసినదిగా శ్రీ శరభారెడ్డి కోరివున్నారు. ఈ ప్రకారమే విచారించగలనని ఆర్. డి. ఓ. హామీ యిచ్చారు.

పెదరావూరులో కార్మికసంఘంస్థాపన

తెనాలి, సెప్టెంబరు 12

గుంటూరుజిల్లా తెనాలి తాలూకా పెదరావూరు గ్రామంలోని వివిధ పరిశ్రమలలో పనిచేసే కార్మికులు ఈ నెల 6 వ తేదీ సమావేశమైనారు. శ్రీ అవనిగడ్డ నరసింహారావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో గ్రామ కార్మిక సంఘాన్ని ఏర్పరచుకున్నారు. గ్రామ కమ్యూనిస్టుశాఖ కార్యదర్శి శ్రీ శృంగవరపు కృష్ణయ్య, తెనాలిపట్టణ రిక్షాడ్రైవర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ వల్లూరి నటరాజు సమావేశంలో ప్రసంగించారు.

గ్రామంలో నాలుగు చౌకడిపోలు ప్రారంభించి కిలో బియ్యం 75 పైసలకు అమ్మించాలనీ, ధరలను అదుపులో పెట్టాలని సమావేశం కోరింది.

అధ్యక్షులుగా శ్రీ అవనిగడ్డ నరసింహారావు, కార్యదర్శిగా శ్రీ నక్కా నారాయణ, కోశాధికారిగా శ్రీ నాయబ్ రసూల్, మరి ఆరుగురు సభ్యులతో కార్యవర్గం ఎన్నికైనది.



కందిపంటకు సరియైన ఎరువులు

ఖరీఫ్ ఋతువులో పండించే కాయధాన్యపు పంటలలో కందిపంట అగ్రస్థానము వహిస్తుంది. ఇది దేశవ్యాప్తంగా పండేపంట కందిపంటను పండించే రాష్ట్రాలలో ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర మధ్యప్రదేశ్, మైసూర్, బీహార్లు ముఖ్యమైనవి.

కందిపంట వర్షాధారంతో పండించబడే పంట. ఇది 25 లక్షల హెక్టారుల నేలలో పండించబడుతుంది. మన దేశంలో సాలీనా 17 లక్షల టన్నుల కందులు పండించబడుతున్నాయి.

బెట్ట ప్రాంతాలలో రైతులు కంది పంటను ఎక్కువగా బజారులో విక్రయించుటకే పండిస్తారు. ఈవిధంగా 60 శాతం పంటను, బజారులో విక్రయిస్తారు. గ్రామీణ ప్రజల ఆహారంలోపప్పుదినుసులుగా కందులు ప్రాముఖ్యత వహిస్తాయి. అందుచేత రైతులు తమ అవసరాలకు విత్తనాలకు కొంత భాగం వుంచుకొని, తక్కినవాటిని బజారులో విక్రయిస్తారు. 1967 వ సంవత్సరంలో ప్రారంభించబడిన అఖిలభారత పరిశోధనా పథకమునుసరించి తగిన వ్యవసాయ పద్ధతులను అవలంబించినట్లైతే బెట్ట ప్రాంతాలలో ఈ పంటను పండించే రైతులు ఎక్కువలాభం పొంద వచ్చునని నిరూపించబడింది. న్యూఢిల్లీలోని భారత వ్యవసాయపరిశోధనా సంస్థలోని సస్య విజ్ఞాన శాస్త్ర విభాగంలో జరుపబడిన పరిశోధనల వివరాలు ఈ క్రింద నీయబడినవి

పశువుల పెంట, ఫాస్ఫేటు ఎరువులను వాడినప్పుడు ఈ పంట ఉత్పత్తి ఎట్లుండునో తెలుసుకొనుటకు 1968-69 సంవత్సరములలో ఖరీఫ్ పంట కాలంలో ఇసుకతో కూడిన బిగువు నేలలో కందిపంటను పండించారు.

ఈ రెండు ఋతువులలోను జూలై మధ్యభాగంలో వర్షములు పడినప్పుడు కంది విత్తనాలు చల్లబడినాయి. ఈ సమయములో కందిపంటకు పశువుల పెంటను గాని, ఎరువును గాని వేయలేదు. ఎరువులువేసి ఈ పంటను పండించినప్పుడు హెక్టారుకు 33.67 మరియు 100 కి. గ్రా. వంతున భాస్వరామ్లము వేయబడింది పశువుల పెంటను వేసి పండించిన నేలలో హెక్టారుకు 15,30 మరియు 45 టన్నుల వంతున పశువులపెంట వేయబడింది.

మట్టినితిరగవేసేనాగలితోదున్ని, అగాళ్ళలో ఎరువులనువేశారు. తరువాత నేలను చదును చేసి50 సెంటీమీటర్ల దూరంలో కంది విత్తనాలను నాటారు. ఈ విత్తనాలను నాటిన 15 రోజులు తరువాత వరుసల మధ్య పెరిగిన కలుపు మొక్కలను తొలగించి మొక్కకు మొక్కకుమధ్య 20 సెంటీమీటర్ల దూరం వుండునటు తక్కిన మొక్కలు తొలగించబడినాయి. మొదట రెండు నెలలలోను కలుపుమొక్కలు పెరుగకుండా వరుసలమధ్య రెండు పర్యాయాలు గుంటకను తోలారు. బిరిజెపురుగులు, పచ్చనల్లులు, ఆకుమడత పురుగు, కాయలు దొలిచే పురుగు మొదలైన వాటిని నాశనము చేయుటకు మూడుసార్లు క్రిమినాశక ఔషధాలను ఉపయోగించారు. రెండు సంవత్సరాలలోను త్వరగా కోతకు వచ్చే టి.21 కందిరకం నవంబరు నెలాఖరుకు కోతకు వచ్చినట్లు పై పరిశీలనలో తేలింది.

1968 లో 60 సెంటీమీటర్లు 1969 లో 70 సెంటీమీటర్లు వర్షం కురిసింది. మనదేశంలో పశువుల పెంట, ఎరువులు వేయకుండా పండించిన కందిపంట సగటు ఉత్పత్తి హెక్టారుకు 7 నుండి 8 క్వింటాలు కాగా, పై పరిశీలనలో ప్రతి హెక్టారుకు సగటున 12.9 క్వింటాలుల పంట పండినట్లు తేలింది. అయితే, పశువుల పెంట, ఎరువులు ఎక్కువగా ఉపయోగించుటవలన ఎక్కువపంట పండినట్లు కనుగొనబడింది.

అంతకుముందు సగటున హెక్టారుకు12.9 క్వింటాలులు పండగా 33.67 మరియు 100 కి. భాస్వరామ్లము వేసిన నేలలో వరుసగా హెక్టారుకు 20.3, 23.4 మరియు 27.6 క్వింటాలులపంట పండినట్లు కనుగొనబడింది.

ఏ ఎరువులు వేయకుండా కందిపంటను పండించి నప్పుడు హెక్టారుకు రు 965 నికరలాభం వచ్చినటు తేలింది అయితే, ఫాస్ఫేటు ఎరువులనుకొద్దిగాను, ఒకమోస్తరు ఎక్కువగాను, బాగా ఎక్కువగాను వేసినప్పుడు ఈ లాభం వరుసగా రు. 1,686 రు. 1,947 మరియు రు. 2,340 లకు పెరిగింది, ఎరువులు వేసిన నేలలో ఖర్చులు 24 40 మరియు 57 శాతమునకు పెరుగగా లాభాలు వరుసగా 75, 102 మరియు 143 శాతమునకు పెరిగినట్లు తేలింది.

ఎరువుల మీద పెట్టబడిపెట్టిన ప్రతి ఒక రూపాయికి రైతుకు రూ 3.88 నుండి రూ॥ 4.75 వరకూ లాభం వచ్చినట్లు తేలింది.

అనుకూల వాతావరణ పరిస్థితులలో నవంబరు లేక డిసెంబరు నెలలో వర్షాలు కురిసే సమయంలో ఆలస్యముగా కోతకు వచ్చే కందిరకముకు ఎక్కువ ఎరువులను ఉపయోగించి రైతులు మంచి లాభమును పొందవచ్చును.

కందిపంట పశువుల పెంటనుగాని, ఎరువులను కాని వేసి పండించినప్పుడు గింజల ఉత్పత్తి బాగా పెరిగింది. ఎక్కువగా ఎరువులను ఉపయోగించుట ద్వారా సంవత్సరమునకు హెక్టారుకు మొత్తము రు. 2865.89 లాభము వచ్చినట్లు తేలింది ఏ ఎరువులు ఉపయోగించకుండా పండించిన పంటకంటె ఎరువులను ఉపయోగించుట ద్వారా 3 రెట్లు పంట అధికముగా పండినట్లు కనుగొనబడినది. (ఐ. సి. ఏ. ఆర్.)

ఎక్కువ దిగుబడికి గోరుచిక్కుడు ఎఫ్. ఎస్. 277 ను పండించండి

గోరుచిక్కుడును రొట్టకు, గింజలకు పండించుటయేగాక, భూసారమును వృద్ధి చేయుటకు కూడా పండిస్తారు. ఇది హర్యానా, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ పశ్చిమ ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ మరియు ఇతర వందల ప్రదేశములలో పండించబడే ముఖ్యమైన గింజ. గోరుచిక్కుడు రొట్టలో మంచి పోషక పదార్థం వుండుట వలన పశువులకు ఆహారముగా ఇది బాగా పనికి వస్తుంది. దీని గింజలను పరిశ్రమలలో ఉపయోగించుతారు,

సాధారణంగా గోరుచిక్కుడు నెం. 2 ను మేలిరకపు పంటగా విస్తారంగా పండిస్తున్నారు. అయితే దీనిద్వారా లభించే గింజల దిగుబడి చాలా తక్కువ. గోరుచిక్కుడు ఎఫ్. ఎస్. 277 ను పండించునప్పుడు ఎక్కువ గింజల నిచ్చుటయేగాక ఎక్కువ గడ్డికూడా లభిస్తుంది. అందుచేత గోరుచిక్కుడు నెం. 2 కు బదులుగా ఎఫ్ ఎస్. 277 ను పండించుటకు సిఫార్సుచేయబడింది

గోరుచిక్కుడు ఎఫ్. ఎస్. 277 హర్యానాలోని అనేక ప్రాంతాలనుండి సేకరించబడిన నమూనాలనుండి ఎన్నుకొనబడిన రకం. ఇది నిటారుగా, కొమ్మలు వేయకుండా పొదవుగా పెరుగుతుంది ఇది 115 రోజులలో కోతకు వస్తుంది. అయితే గోరుచిక్కుడు నెం. 2 కోతకు వచ్చుటకు 130 రోజులు పట్టుతుంది.

గోరుచిక్కుడు అన్నిరకాల నేలలలోను పండుతుంది. ముఖ్యంగా మురికినీటి పారుదల వసతివున్న ప్రదేశాలలోను, తేలిక నేలలలోను, బాగా పండుతుంది. విత్తనాలు చల్లుటకు ముందు నేలను రెండు మూడు సార్లు దున్ని, చదును చేయాలి.

ఈ పంటకు విత్తనాలను ఏప్రిల్ తరువాత జూలై నెలాఖరు వరకు ఎప్పుడైనా చల్లవచ్చును. మంచినీటి పారుదల సౌకర్యము వున్నట్లయితే ఇంకా ముందు ఆ విత్తనాలను చల్లవచ్చును. ప్రధాన ఋతువులో వర్షాధారంతో పండించేటప్పుడు విత్తనాలను జూలై నెలలో చల్లుతారు. ఎకరంనకు 10 నుండి 12 కిలోగ్రాముల విత్తనాలు సరిపోతాయి.

ఈపంటకు నాగలి వెనుకనే విత్తనాలు చల్లుతారు పండలి నేలలో దీనిని పండించునప్పుడు 'పోరా' పద్ధతిని విత్తనాలు చల్లుతారు.

ఇది కాయధాన్యపు పంట అగుట వలన దీనికి కావలసిన నత్రజని అదే తయారు చేసుకుంటుంది అయినప్పటికి ఎకరానికి 100కిలోగ్రాముల సూపర్ ఫాస్ఫేటుసుచల్లుట ద్వారా మంచి ఫలితాలు లభించాయి.

పచ్చ నల్లులద్వారా ఈ పంటకు కొంత నష్టం సంభవిస్తుంది. ఇవి రొట్ట నాణ్యతను బాగా తగ్గించుటయేగాక, మొక్కల పెరుగుదలకు కూడా ఆటంకం కలుగజేస్తాయి. ఈ చీడను ఎండ్రిన్, మెటాసిస్టాక్సలను చల్లుట ద్వారా అరికట్టవచ్చును.

విత్తనాలు చల్లుట కుముందు వాటిని బాగా శుద్ధిచేయాలి అందువలననత్రజనిని తయారుచేసే బాక్టీరియా బాగా పనిచేయుటకు తోడ్పడుతుంది. గోరుచిక్కుడును మొదటిసారిగా పండించునప్పుడు విత్తనాలను శుద్ధిచేయుట ఎంతో అవసరం. బెర్సీమ్-విత్తనములను శుద్ధి చేసే విధము గానే ఈ విత్తనాలను కూడా శుద్ధి చేస్తారు.

ఈ పంట 80 నుండి 100 రోజులలో కోతకు వస్తుంది. విత్తనాలు చల్లిన 115 రోజులలో గింజలు తయారౌతాయి.

నేటి హర్యానా వ్యవసాయ విశ్వవిద్యాలయం హిస్సార్లో 1966 నుండి 1968 వరకు ఈ పంటను పండించే ఋతువులో జరిపిన ప్రయోగాలనుబట్టి ఎఫ్ ఎస్. 277 సగటున హెక్టారుకు 370. క్వింటాలుల పంట పండగా, గోరుచిక్కుడు నెం. 2 హెక్టారుకు 257.5 క్వింటాలు మాత్రమే పండినట్లు కనుగొనబడింది.

అంటే గోరుచిక్కుడు నెం. 2 కంటె ఎఫ్ ఎస్. 277 ను పండించునప్పుడు 4.73 శాతం ఎక్కువపంట పండిందన్నమాట గింజల విషయంలో కూడా ఎఫ్. ఎస్ - 277 ద్వారా సగటున హెక్టారుకు 27.6 కు క్వింటాలుల గింజలు పండగా నెం. 2 ను పండించినప్పుడు హెక్టారుకు 19.25 క్వింటాలుల గింజలు మాత్రమే పండినట్లు తేలింది.

అందుచేత ఎఫ్. ఎఫ్. 277 రకమును పండించుట ఎంతో లాభదాయకమైనది

గోరుచిక్కుడు ఎఫ్. ఎస్. 277 రకపు విత్తనాలను రైతులు జాతీయ విత్తనాల సంస్థ ద్వారా పొందవచ్చును.

[ఐ.సి.ఎ.ఆర్.]

చిమ్మన పద్ధతి సాగుతో నీటి ఆదా

వ్యవసాయంలో నీరు ప్రధానమైనది కాని సాగు నిమిత్తంనీటిని పారిస్తున్నప్పుడు నీటి కాల్వలగట్లు పగలడంవల్ల నయితేనేమి దారిలో మట్టిలోకి ఇంకిపోవడంవల్ల నయితేనేమి చాలానాగునీరు వృధా అవుతున్నది. ఆవిరిగా కూడా నష్టమవుతున్నది. సాగునీటిని పారించడంవల్ల సగందాక వృధా అవుతుందని అంచనా వేశారు. మితిమీరి నీరు పెట్టడంవల్ల నీరు వదలడంలో చిక్కులు ఎదురౌతాయి.

ఈ విధంగా పైర్లకు ప్రాణమయిన నీటిని వృధా చేస్తున్నాము ఈ నష్టాన్ని నివారించడానికి "చిమ్మన పద్ధతి" (స్ప్రింక్లర్ పద్ధతి)ని నీరు పెట్టడమే శరణ్యం

చిమ్మన పద్ధతిలో నీటిని బాగా ఒత్తిడితో ఒక గొట్టంలోకి పంపిస్తారు. ఆ గొట్టం నుండి నీరు "చిమ్మన ముఖాలద్వారా పైరు మీదకు చిమ్ముతుంది. "చిమ్మన ముఖాలు"- అన్నవి పెద్ద గొట్టంనుండి వెలువడిన చిన్నగొట్టాలచివర వుంటాయి. ఇవి బెజ్జాలున్న రేకులు అన్నమాట. ఈ బెజ్జాలనుండి నీరు వేగంగా ఊటవలె చిమ్ముకుని వచ్చి,గొట్టాని కిటూ అటూకూడా పొలాన్ని తడుపుతుంది.

చిమ్మన పద్ధతిలో మూడు విధాలున్నాయి పంపు, నీటిగొట్టాలు. చిమ్మన ముఖాలు ఒకే చోట వుంటాయి. నీటిని కదల్చడానికి వీలుండదు. ఆ వున్నచోటనే నీటిని చిమ్ముతుంది. ఇది "స్థిర పద్ధతి" (పు) రెండవది "అర్ధస్థిర పద్ధతి". దీనిలో పంపు, నీటి గొట్టం ఒకచోట బిగించబడి వుంటాయి. కాని ప్రక్క గొట్టాలు పొలంలో సఖమైపు మూల మూలలకు తీసుకొని పోవడానికి వీలుగా వుంటాయి (పు) సంచార పద్ధతి మూడవది దీని ప్రకారం పంపు గొట్టాలు, చిమ్మన ముఖాలు ఒక పొలం నుండి ఇంకొక పొలంలోకి తీసుకొని పోవడానికి వీలుగా వుంటాయి.

నీటిని తోడడానికి (లేక అందుకోవడానికి) పంపు, దానిని మోసుకు వెళ్ళడానికి గొట్టాలు నీటిని పొలానికి అందించడానికి చిమ్మనముఖాలు, ఇవి పైనచెప్పిన మూడు పద్ధతులలోను ప్రధానాంగాలు, అయితే మొదటి రెండు పద్ధతులలోను ముఖ్యమైన నీటి గొట్టాలను భూమికిదిగువ అమరుస్తారు. స్థిరపద్ధతిలో చిమ్మన ముఖాలు నేల దిగువ వున్న గొట్టాలకు అమర్చబడి వుంటాయి. అర్ధస్థిరపద్ధతిలో చిమ్మన ముఖాలను విడిగా విప్పడానికి, ఇంకొక చోట అమర్చడానికి వీలుంటుంది.

చిమ్మన పద్ధతి నీటి ఏర్పాటుకు మొదట పెట్టవలసిన ఖర్చు ఎక్కువే కాని ఇది సాధారణంగా పొలాలలో చదును చేసి, కాల్వలు త్రవ్వి ఆ కాల్వలకు సిమెంటు పూత పూయడానికి అయ్యే ఖర్చుకన్నా ఎక్కువ వుండదు, అయితే చిమ్మన పద్ధతి వలన ఎన్నో లాభాలున్నాయి

సి. ఎన్. ఎస్. మూర్తి

పొలం చదును చేయనక్కర్లేదు, కనుక కాలము, డబ్బు మిగులుతాయి కాలువలు గట్లు అక్కర్లేదు గనుక పైరు పెంచడానికి ఎక్కువ చోటుంటుంది కావలసినంత మటుకే నీరు అందించవచ్చు. ఉన్న నీటితో ఎక్కువ విస్తీర్ణాన్ని తడుపవచ్చును. దీనితో రాత్రిళ్ళు కూడా నీరు పెట్టవచ్చును. రాత్రిళ్ళ నీరు పగటివేళంత త్వరగా ఆవిరయిపోదు రసాయన ఎరువులన్నీ సాగునీటిలో కలిపి పైరుకు అందించవచ్చును. ఈ పద్ధతి ననుసరిస్తే మట్టి కొట్టుకుపోదు. వరి,జనుము లక్ష తప్ప అన్ని పైర్లకు, అన్ని రకాల పొలాలయందు చిమ్మన పద్ధతిని నీరు పారించ వచ్చును. (ఎఫ్. బి యు)

అధిక దిగుబడి నిచ్చే మేలి రకం గడ్డి "ఎన్ బి-21"

ఏడాది పొడుగునా పశుగ్రాసాన్నిచ్చే గల "ఎన్ బి-21" గడ్డి రకాన్ని లుధియానాలోని పంజాబు వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రూపొందించారు. వివిధ నేపియర్ గడ్డిరకాలను, సజ్జను సంకరం చేయగా లభించిన ఎన్బి-21 రకం గడ్డి పోషక పదార్థాలతో నిండివుంటుంది. ఎక్కువగా పెంచబడుతున్న పూసాజయాంట్ నేపియర్ కన్నా ఈ క్రొత్తగడ్డి 1000-200 శాతం ఎక్కువగాసాన్నిస్తుంది.

ఎన్బి-21 మొక్కనుండి తడవకు ఐదు కిలోల చొప్పున ఆరు నెలల్లో 3-4 సార్లు గడ్డికోసుకొనవచ్చును.

వ్యవసాయ కార్మిక నాయకుని పైహత్యాయత్నం

కోవూరు తాలూకా చౌకచర్లలో భూస్వాములకిరాతకం: పోలీసుల మౌనం

కోవూరు, ఆగస్టు 12

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా చౌకచర్ల గ్రామ వాస్తవ్యుడు, తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ వెంకట సుబ్బయ్యను చంపేందుకై ఆగస్టు 8 న భూస్వామి శ్రీ పాశం సుబ్బారామిరెడ్డి ముగ్గురు దుండగులను త్రాగబోయించి, డబ్బుతో ఆశలు చూపించి పురిగొల్పాడు.

దుండగులైన శ్రీమిట్టాసుబ్బులు,శ్రీకొల్లి నాగభూషణం, శ్రీ కోవూరు పెద వెంకయ్య దారిలో పొంచివుండి శ్రీ వెంకటసుబ్బయ్య ఒంటరిగా వస్తున్నసమయంలోఆయన్ని పట్టుకొనికొట్టిచంపే ప్రయత్నంచేశారు. ఇంతలో ఆ దారిన వస్తున్నవారినిచూచి దుండగులు పారిపోయారు

ఈవిషయంఅగస్టు 10వతేదీనజిల్లాపోలీసు సూపరింటెండెంటుకు,సర్కిల్ఇన్స్పెక్టర్లకు, కొడవలూరు సబ్ఇన్స్పెక్టరుకు రిపోర్టులు యిచ్చినా యింతవరకు ఎలాంటి చర్య గైకొనలేదు. శాసనసభ్యులు శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి సిఫారసు మేరకు సబ్ఇన్స్పెక్టరు ఎలాంటిచర్యతీసుకోలేదని తెలుస్తున్నది.

ఈ శాసనసభ్యుని ఏజెంటుగా వ్యవహరిస్తున్న శ్రీ పాశం సుబ్బరామిరెడ్డి చట్టవిరుద్ధంగా చెరువు కాల్వకు అడ్డకట్టలు వేసి దౌర్జన్యం చేస్తున్నాడని ఆగస్టు 4 న జిల్లాలోని అధికారులందరికీ రిపోర్టు యిచ్చినా శాసనసభ్యుని పలుకుబడివలన అధికారులు కేసులు లేకుండా చేసేందుకు ప్రయత్నించుతున్నారు.

ఇంతవరకు యీ హత్యాప్రయత్నం చేసినవారిలో ఏ ఒక్కరినీ అరెస్టు చేయలేదు పైగా కొడవలూరు సబ్ ఇన్స్పెక్టరు నిర్లక్ష్యం కారణంగా దుండగులు కేరింతలు కొడుతూ "మాకు రామచంద్రా రెడ్డి వున్నాడు, పోలీసులు మమ్మల్నేం చేస్తారు? వెంకట సుబ్బయ్యను చంపుతాం" అంటూ బహిరంగంగా చెపుతూ విచ్చలవిడిగా సంచరిస్తున్నారు.

కనుక రాష్ట్ర హోంశాఖ మంత్రి పై ఘటనపై సత్వరమే చర్య తీసుకొని శ్రీ వెంకట సుబ్బయ్యకు రక్షణ కల్గించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

జిల్లా కలెక్టరు వెంటనే కలుగజేసుకొని భూస్వామి శ్రీ పాశం సుబ్బరామిరెడ్డి అక్రమాలపై తగిన చర్య తీసుకోవాలని చౌకచర్ల ఆయకట్టుదార్లు కోరుతున్నారు.

గొల్లప్రోలులో అంబలి కేంద్రాలు

పిఠాపురం, సెప్టెంబరు 11

తూర్పుగోదావరిజిల్లా పిఠాపురంతాలూకా గొల్లప్రోలు గ్రామంలో అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యాన గ్రామంలోని పేదప్రజలకందరికీ ఆరు కేంద్రాలలో నూకలు కాచి అంబలి పోయుచున్నారు.

ఈనెల 4 వ తేదీ 10వేలమందికి పోయడం జరిగింది. గ్రామంలోనే 100 బోళ్ళ బస్తాలు వసూలు చేయడం జరిగింది. ఈ విధంగా పేద ప్రజలకు సుమారు 10 రోజులు పోయుటకు ఏర్పాట్లు చేస్తున్నారు.

రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు, డిప్యూటీ తహసీల్దారు యీ కేంద్రాలను సందర్శించారు.

మానేపల్లి - అంతర్వేది బస్సు యజమాని అంగీకారం

— కార్మికుల కోర్కెలకు

అంబాజీపేట, సెప్టెంబరు 12

అమలాపురం ఆర్. డి. వో. సమక్షంలో కార్మిక ప్రతినిధులకు, యజమానికి జరిగిన సంభాషణల పర్యవసానంగా మానేపల్లి, అంతర్వేది రూటు బస్సులో తొలగించబడిన కార్మికులను తిరిగి పనిలోకి చేర్చుకోడానికి, వారిపై పెట్టబడిన పోలీసు కేసులను ఉపసంహరించుకోడానికి,యజమాని శ్రీ లక్ష్మంశెట్టి శివన్నారాయణ అంగీకరించారు. సంభాషణల్లో జిల్లా లేబరు ఆఫీసరు, అమలాపురం డి. యస్. పి. కూడా పాల్గొన్నారు.

ఆ బస్సుపై పనిచేస్తున్న శ్రీ చెల్లుబోయిన బాబూరావు (కండక్టరు), శ్రీ తోరం సోమేశ్వరరావు (డ్రైవరు),శ్రీ వేగి వెంకటేశ్వరరావు (క్లీనర్) లను పనిలోనుండి తొలగిస్తూ బస్సు యజమాని చేపట్టిన వగసాధింపు చర్యలను నిరసిస్తూ పాశర్లపూడిబ్రాంచి మోటారు ట్రాన్స్పోర్టు వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాజోలు బస్ స్టాండ్లో గత నెల 28 నుండి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించింది.

గత నెల 30 వ తేదీని అమలాపురం ఆర్. డి. వో కార్యాలయంలో రాజీ సంభాషణలు జరిగాయి. ఒప్పందం కుదిరింది.

బుట్టాయిగూడెం సమితి ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ సమావేశం

బుట్టాయగూడెం, సెప్టెంబరు 12

పశ్చిమ గోదావరిజిల్లా బుట్టాయిగూడెంలో ఈనెల 3 వ తేదీ బుట్టాయిగూడెం సమితి ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రి) సమావేశం జరిగింది. శ్రీ జి. సత్తిరాజు సమావేశానికి అధ్యక్షతవహించారు.

శ్రీ యం శీతారామయ్య కార్యదర్శి రిపోర్టు చదివారు. నాగముని మృతికి సమావేశం సంతాపం తెలిపింది. నర్సాపురం మున్సిపల్ టీచర్ల సమ్మెపోరాటానికి సంఘీభావం ప్రకటించారు.

జిల్లా ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ డి నారాయణ మూర్తి ఏలూరు పట్టణ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ కె శాస్త్రి ప్రసంగించారు.

శ్రీ జి. సత్తిరాజు అధ్యక్షులుగా శ్రీ కె. సూర్యనారాయణ శ్రీ యస్. మహమ్మదాలీ ఉపాధ్యక్షులుగా శ్రీ యం. శీతారామయ్య కార్యదర్శిగా శ్రీ అర్జునుడు సహాయ కార్యదర్శిగా ఎన్నికైనారు.

సమితిలో పరిష్కరించ వలసిన వివిధ సమస్యలు వివరిస్తూ కార్యదర్శి శ్రీ యం. శీతారామయ్య ప్రవేశపెట్టిన తీర్మానాలు ఆమోదించ బడ్డాయి.

రేడియో

గురువారం సెప్టెంబరు 14

శక 1894 • భాద్రపద 23

విజయవాడ

357.1 మీ. (840 కిలో సై.)

ఉదయం: 6.55 వందేమాతరం, ఉషోదయం, ప్రసార విశేషాలు: 6.02 ఆం. వా: 6.04 భక్తిరంజని: 6.40 సూక్తిముక్తావళి: 6.45 పొలంపనులు: 6.55 ప్రభాతగేయాలు: 7.02 ఆం. వా: 7.04 కార్యక్రమ విశేషాలు: 7.05 తె. వా: 7.15 సంగీత శిక్షణ - పీవియర్లకు: 7.30 సంస్కృత పరిచయము: 7.45 సుబద్ధ సంగీత్: 8.00 హిం.వా: 8.10 ఆం. వా: 8.20 నాదస్వరం: 9.00 హిం. వా: 9.02 ఆం. వా: 9.04 ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 11.45 మాధ్యమిక పాఠశాలలకు: 12.05 కాకుమాను పుష్పవతీదేవి: 12.30 తె. వా: 12.40 కార్మికుల కార్యక్రమం: 1.10 పసిడి పంటలు: 1.20 చిత్ర తరంగిణి: 1.30 నాదస్వరం: 1.59 వాతావరణ సూచన: 2.00 ఆం. వా: 2.10 చిత్ర తరంగిణి: 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 హై. వలి: 5.55 సుఖ సంసారం: 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.20 గ్రామలక్ష్మి: 6.30 "నవరస్"- ఉర్దూలో కార్యక్రమం: 6.45 చిత్ర తరంగిణి: 6.50 కబుర్లు: 6.55 సేద్య సమాచారం: 7.00 రసమాధురి: 7.02 ఆం. వా: 7.04 కార్యక్రమావళి: 7.05 తె. వా: 7.15 వంట సీమలు: 7.45 యువ భారతి: 8.00 పుర వేదిక: 8.15 రేడియోన్యూస్‌రీల్: 8.30 లలిత సంగీతం: 8.45 హిం. వా: 9.00 ఆం. వా: 9.15 లలిత సంగీతము: 9.30 అఖిల భారత రూపకం: 10.00 కాకుమాను పుష్పవతీదేవి: 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)

ఉదయం: 6.00 వందేమాతరం: 6.02 ఆం. వా: 6.04 మంగళధ్వని - కార్యక్రమ వివరణ: 6.10 భక్తిరంజని: 6.40 సూక్తి ముక్తావళి: 6.45 వాద్యగోష్ఠి: 6.55 పాడి- పంట: 7.02 ఆం. వా: 7.04 కార్యక్రమ వివరణ: 7.05 తె వా: 7.15 సంగీతశిక్షణ: 7.30 సంస్కృత పరిచయము: 7.45 లలిత సంగీతం: 8.00 హిం. వా: 8.10 ఆం. వా: 8.20 వి. వలి: 9.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 వి. భలి: 12.05 గానసుధ: 12.20 హిందీపాఠం: 12.30 తె. వా: 12.40 కార్మికుల కార్యక్రమం: 1.10 చిత్రసీమ: 1.30 వీణ, వేణు, వయొలిన్: 1.59 వాతావరణసూచన: 2.00 ఆం. వా: 2.10 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 ఎస్. ఎస్ బాల ముకుంద్: 5.55 సుఖ సంసారం: 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ఉ. వా: 6.25 ప్రసార విశేషాలు: 6.30 బాలవిహార్: 6.55 సేద్య సమాచారం: 7.00 అనగ - అనగ కథానిక: 7.05 తె. వా: 7.15 ఇల్లూ వాకిలి: 7.30 మీరు కోరిన పాటలు: 8.00 విశ్వ రచయితలు - పర్ల్ ప్రసంగం: 8.15 లలిత సంగీతం: 8.30 చిన్న కుటుంబం ప్రగతికి చిహ్నం - ప్రసంగం: 8.45 జానపద గేయాలు: 8.45 హిం. వా. (కడప మాత్రము): 9.00 ఆం. వా: 9.15 క్లారినెట్: 9.30 అఖిలభారత రూపకం: 10.00 టి. టి. సీత: 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (బి)

217.4 మీ. (1380 కిలో సై.)

ఉదయం: 6.30 వందేమాతరం: 6.40 ఈశ్వర అల్లా తేరేనాం: 7.00 హిం. వా: 7.02 కార్యక్రమావళి: 7.05 లలితసంగీతం: 7.20 ప్రసంగం (ఉర్దూ): 7.30 ఫిల్మిగానే: 7.50 యూనివర్సిటీ కె తల్బా కేలియే: 8.10 చిత్రసీమ: 8.20 పాశ్చాత్య సంగీతం :8.50 ఉ. వా: 9.00 ఎస్. ఎస్. బాలముకుంద్: 9.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 ఫిల్మిగానే: 2.10 హిం. వా: 2.20 ఫిల్మిగానే: 2.30 ఉచ్చతర ప్రాథమి పాఠశాలలకు (ఉర్దూ): 2.50 సుగం సంగీత్: 3.00 హిం. వా: 3.02 సమాప్తి.

సాయంత్రం: 5.30 కర్ణాటక సంగీతం: 5.45 చిత్రసీమ: 6.05 హిం. వా: 6.10 కదంబకార్యక్రమం: 6.40 ఫిల్మిగానే: 7.00 హిం. వా: 7.02 కార్యక్రమావళి: 7.05 హిందూస్థానీ సంగీతం: 7.20 భారత దర్శిని: 7.50 వ్యాపారలహరి: 8.00 హిం. వా: 8.02 కార్యక్రమ విశేషాలు: 8.05 రాష్ట్రీయ గీత్: 8.15 రేడియో న్యూస్‌రీల్: 8.25 వాద్య సంగీత్: 8.45 హిం. వా: 9.00 నైరంగ్: 9.15 ఉ. వా: 9.30 ఎస్. ఎస్ బాల ముకుంద్: 9.45 నైరంగ్ - (ఉర్దూలో కార్యక్రమం): 10.30 ప్రసార సమాప్తి

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.55 వందేమాతరం, మంగళధ్వని: 7.02 ఆం. వా: 7.04 వివిధ సంగీతం: 7.05 తె. వా: 7.15 తమిళంలో వార్తలు: 7.25 విశ్వవిద్యాలయాలకు: 7.45 భక్తిగేయాలు: 8.00 హిం. వా: 8.10 ఆం. వా: 8.20 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 తె. వా: 12.40 వాద్య సంగీతం: 12.50 మెల్లిసై: 1.00 కార్యక్రమ వివరణ: 1.02 ఆం. వా: 1.04 పాశ్చాత్య సంగీతం: 1.30 ప్రసారసమాప్తి.

సాయంత్రం: 5.30 పాశ్చాత్య సంగీతం: 6.00 ఆం. వా: 6.05 కార్యక్రమ వివరణ: 6.30 మహిళామండలి - స్త్రీల కార్యక్రమం: 7.02 ఆం. వా: 7.04 కార్యక్రమ వివరణ: 7.05 తె. వా:7.15 ఇదయ భారతం: 8.15 రేడియో న్యూస్‌రీల్: 8 25 అంజలి: 8.45 హిం. వా: 9.00 ఆం. వా: 9.15 స్పాట్ లైట్: 9.30 పాశ్చాత్య సంగీతం: 10.00 పాశ్చాత్యసంగీతం: 11.00 ప్రసారసమాప్తి

విశాలాంధ్ర

1972 సెప్టెంబరు 13 బుధవారం

బోనసు సమస్య

అక్టోబరు నెల మధ్యనాటికి దేశమంతటా బోనస్ చెల్లించాలి. బోనస్ సమస్య జాతీయ సమస్యగా పరిణమించింది. లక్షలాది ఉద్యోగులకు, కార్మికులకు సంబంధించిన సమస్య, జాతీయ ఆర్థిక ప్రయోజనాలదృష్ట్యా ఈ సమస్యను సంతృప్తికరంగా పరిష్కరించటం అవసరం. బోనస్‌ను ఎక్స్‌గ్రేషియో చెల్లింపుగా యజమానులు అనుసరిస్తున్న విధానానికి ఏనాడో కాలం చెల్లింది. లాభనష్టాలతో సంబంధం లేకుండా బోనసును చెల్లించాలి. అయితే యజమానులు ఈ వాస్తవాన్ని అంగీకరించటానికి సిద్ధంగా లేరు. కాని కార్మికుల హక్కు వారి యిష్టాయిష్టాలపై ఆధారపడిలేదు. శ్రమజీవులు దానికై పోరాడారు. కఠోరమైన పోరాటాలలో దానిని సాధించుకున్నారు.

కార్మికుల బోనసు హక్కును నిరాకరించటం ఇప్పుడు తేలికేమీ కాదు. అందుచేతనే 4 శాతం నుండి 8.33 శాతానికి కనీసబోనసును పెంచాలన్న డిమాండ్‌ను అణచి వేయాలనే కుట్ర ఇప్పుడు సాగుతున్నది. యజమానుల హేతు విరుద్ధ వైఖరిని సమర్థించేందుకు నానా రకాల వాదనలను ఏకరువు పెట్టుతున్నారు. ఈ సందర్భంలో ఒక విషయం గమనించాలి. బోనసు చట్టం వర్తించని లక్షలాది కార్మికులు, ఉద్యోగులు నేటికీ ఉన్నారు.

ప్రభుత్వ రంగానికి చెందిన రైల్వేలు, తంతి-తపాలా, జీవిత భీమాలాంటి సంస్థలను ఈ బోనసు చట్టంనుండి మినహాయించబడినాయి. ఈ విషయంలో ప్రభుత్వం పెద్ద నేరస్థురాలు అని చెప్పక తప్పదు. 20 మందికంటే తక్కువ పనిచేస్తున్న సంస్థలను ఈ బోనసు చట్టంనుండి మినహాయిస్తూ కోర్టు నిర్ణయించింది.

లక్షలాది కార్మికులు, ఉద్యోగులపట్ల చూపుతున్న ఈ ఘాతుక వివక్షత-దీనిలో ప్రభుత్వానికి కూడ భాగం ఉంది-పారిశ్రామిక సంబంధాలను మెరుగుపరచేందుకు తోడ్పడజాలదు. కేంద్ర ప్రభుత్వమే ఒక పెద్ద యజమాని. శ్రమజీవుల పట్ల శత్రుత్వ వైఖరి కల్గియున్న గుత్తాధిపతులను ప్రోత్సహించే వైఖరిని కేంద్ర ప్రభుత్వం అవలంబించింది.

8.33 శాతం కనీసబోనసు అనే డిమాండ్ కేవలంన్యాయ సమ్మతమైనదే కాక, యావత్ ట్రేడ్ యూనియన్ ఉద్యమం ఐక్యంగా ఆ కోరికను బలపరచటమే కాక దేశాభిప్రాయంకూడ దానికి పూర్తి అనుకూలంగావుంది. గత సంవత్సరం బొంబాయి జవుళి కార్మికులు 8.33 శాతం కనీస బోనసుకు 7 రోజుల సాధారణ సమ్మె చేశారు.

కార్మికోద్యమ కార్యాచరణ ద్వారా ముందుకొచ్చిన బోనసు సమస్యను ఖాడిల్కర్ సూత్రం అని పిలవబడే దాని ద్వారా పక్కకు పట్టించే దుష్టయత్నం జరిగింది. ఐ. ఎన్. టి. యు. సి. నాయకుడు రామానుజం తాతాతో కలిసి ఆ సూత్రాన్ని రూపొందించినప్పటికి ఆ కుతంత్రం పారలేదు. ఖాడిల్కర్ సూత్రాన్ని ఐ. ఎన్. టి. సి. కార్యవర్గం నిరాకరించింది. 8.33 కనీస బోనసు విషయమై ఆర్డినెన్సు జారీ చేయాలని ఎ. ఐ. టి. యు. సి., ఐ. ఎన్. టి. టి. యు. సి., హెచ్. యం. ఎస్. లు డిమాండ్ చేస్తూ విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో కార్మికవర్గ సమైక్యవైఖరి ప్రస్ఫుటమయింది.

1971 నవంబరులో ఢిల్లీలో జరిగిన ఇండియన్ లేబర్ కాన్ఫరెన్సులో, రాష్ట్ర కార్మిక మంత్రులు ఒకరి తరువాత మరొకరు లేచి 8.33 కనీస బోనసును బలపరుస్తూ మాట్లాడడమే కాక, కేంద్ర ప్రభుత్వం అందుకవసరమైన చట్ట మొనరించాలని కూడా విజ్ఞప్తి చేశారు. ఒకవేళ కేంద్రం ఈ విషయంలో విఫలమైతే రాష్ట్రాలే యిటువంటి చట్టాలను చేయాలన్నంత వరకు కొందరు వెళ్ళారు. ఐ. ఎల్. సి. కాన్ఫరెన్సులో యింత బలమైన తోడ్పాటు రావడం వలననే ప్రస్తుత బోనస్ పర్యవేక్షక కమిటి అంటూ ఏర్పాటు చేయడం జరిగింది. కాని యీ నిర్ణయం ప్రకటించడానికి కేంద్రానికి తొమ్మిది నెలలు పట్టింది. అ తరువాతకూడా జరిగిందేమిటి? ఈ కమిటీ సమావేశం జరుగుతున్న సమయంలో మధ్యప్రదేశ్ ప్రభుత్వం 8.33 శాతం కనీస బోనసును జవుళి కార్మికులకు యివ్వడానికి అనుగుణ్యంగా తన నిర్ణయాన్ని ప్రకటించింది. మహారాష్ట్ర కార్మికశాఖా మంత్రి యీ డిమాండ్‌ను బలపరిచారు.

బోనస్ కమిటిలో భిన్నాభిప్రాయాలు ఏర్పడినట్లు కనబడుతున్న దృష్ట్యా ఈ కమిటీ సిఫారసుల గురించి మేము ఊహాగానాలు చేయబోవడంలేదు. అయితే 8.33 శాతం కనీస బోనసు యివ్వాలని ఈ బోనస్ కమిటీ అంగీకృతిని మాత్రం యజమానులు అడ్డం కొట్టడానికి ఎట్టి పరిస్థితుల్లోను వీలుండరాదు. ఈ అన్ని సంవత్సరాలుగా పారిశ్రామిక ఉత్పత్తి కార్మిక ఉత్పాదక శక్తి రెండూ పెరిగాయి. ఆ గౌరవం కార్మికులకే చెందుతుంది. కాని నిజ వేతనాలు యథాతథ స్థితిలోఉన్న విషయాన్ని నేషనల్ లేబర్ కమిషన్ సైతం అంగీకరించక తప్పలేదు. ఈ అన్ని పరిస్థితుల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం తన ఊగిసలాటలను మాని 8.33 కనీస బోనసును దేశంలో వేతనాలు పొందేవారందరికి యిచ్చేటట్లు చూడడం అవసరం.

—న్యూఏజ్ సంపాదకీయం

దేవాదాయ కౌలు రైతుల బకాయీలు రద్దుచేయాలి

రాజోలు తాలూకా దేవాదాయ ధర్మాదాయ కౌలు రైతుల సభ తీర్మానం

(విశాలాంధ్ర విలేకరి)

రాజోలు, సెప్టెంబరు 10

కౌలుదారీ చట్టాన్ని దేవాదాయ ధర్మాదాయ కౌలు రైతులకు వర్తింపజేయాలని కోరుతూ తూర్పుగోదావరిజిల్లా రాజోలు తాలూకా దేవాదాయ ధర్మాదాయ కౌలు రైతుల మహాసభ తీర్మానించింది. బకాయీల నన్నింటినీ వెంటనేరద్దు చేయాలని మహాసభ తీర్మానం చేసింది.

రాజోలు తాలూకా దేవాదాయ, ధర్మాదాయ కౌలు రైతుల మహాసభ ఈ నెల 7 వ తేదీ రాజోలులో జరిగింది. శ్రీ బొక్క కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. సభకు దాదాపు 300 మంది హాజరైనారు.

జిల్లా వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ ఇ. దేవదాసం ప్రసంగిస్తూ గాలి వర్షం తెగుళ్లలాంటి ప్రకృతి వైపరీత్యాల వలన ఈ రైతులు నష్టపోయారని అందువలన బకాయి పడ్డారని, ఈ బకాయీల పేరుతో కౌలుదారులను కోర్టులపాలు చేశారని అన్నారు.

మైసూరులో ప్రవేశపెట్టిన భూ గరిష్ట పరిమితి బిల్లులో దేవాదాయ భూములు, కౌలుదార్లకు దఖలుపడి పట్టాలుపొందే అవకాశం కలదని మన రాష్ట్రంలో ఆమోదించిన చట్టంలో అలాలేదని విమర్శించారు.

రాష్ట్ర వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ భూపతి వెంకట సర్వయ్య ప్రసంగిస్తూ దేవాదాయ, ధర్మాదాయ కౌలుదార్ల స్థితి చాలా దయనీయంగా తయారయిందని అన్నారు. రైతులు ఎంతో ఆత్మాభిమానం గలవారు. తమ పరువును ప్రాణంతో సమానంగా ఎంచుతారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా బకాయి బడ్డారు. ఈ పేరుతో భూములనుండి తొలగి పోవాల్సినదిగా తాఖీదులు జారీచేయడం తగదని పేర్కొన్నారు.

బకాయీలు రద్దుచేయాలనీ, దావాలు ఉపసంహరించాలని, శ్రీ వెంకటసర్వయ్య డిమాండ్ చేశారు.

శ్రీయుతులు కడలి సాంబమూర్తి, శ్రీ కునుకు శ్రీరాములు, శ్రీ ఉండి నరసింహమూర్తి, తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ దంతులూరి జగన్నాథరాజు, శ్రీ బొక్క కృష్ణమూర్తి తదితరులు ప్రసంగించారు.

రైతుల బకాయీలు రద్దుచేయాలనీ, కోర్టుల్లో వేసిన దావాలు వెంటనే ఉపసంహరించుకోవాలనీ, మహాసభ ప్రభుత్వాన్ని కోరింది.

శ్రీ కడలి సాంబమూర్తి సమావేశకర్తగా 29 మందితో తాలూకా సంఘం కార్యవర్గం ఎన్నికైనది.

నర్సాపురంలో విద్యుత్ వాడకందార్ల యిబ్బందులు

మరో 4 ట్రాన్స్‌ఫారాల ఆవశ్యకత

నర్సాపురం, సెప్టెంబరు12

పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురంలో సాయంత్రం 6 తర్వాత 9 గంటలవరకు రేడియోలు పలకడంలేదు. కరెంటు దీపాలు కాంతిగా వుండటంలేదు. వీధులలో ట్యూబ్ లైట్లు వెలగడంలేదు. దీనికి కారణం కరెంటు సప్లయి తగినంతగా లేదని తెలుస్తున్నది.

పట్టణంలో 2500 లకు పైగా యిళ్ళ కనక్షన్లు వున్నాయి. వీధులలో మునుపటికన్నా ఎక్కువ బల్బులు అమర్చారు. అంతే కాక పరివల్లి, లక్ష్మణేశ్వరం, లింగనబోయిన చర్ల గ్రామాలకు కొత్తగా ఇళ్ళకు కనక్షన్లు యిచ్చారు.

ఇన్ని కారణాలవలన ఇళ్ళల్లో దీపాలు, వీధుల్లో దీపాలు సరిగా వెలగడంలేదు. పదేళ్ళక్రితం ఏర్పాటుచేసిన 6 ట్రాన్స్‌ఫారములు మాత్రం వున్నవి. వీటి కరెంటు సప్లయి ఎంతమాత్రం సరిపోవడంలేదు. పరివల్లి, లక్ష్మణేశ్వరం, లింగనబోయినచర్ల ఇళ్ళ బల్బులు పుల్లనిప్పువలె వెలుగుతూ వున్నవి

నర్సాపురం పట్టణానికి పరిసర ప్రాంతాలకి కరెంటు ఎక్కువగా సప్లయి చేయాలని అందుకు కనీసం మరో 4 ట్రాన్స్‌ఫారములు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

(వి. వి.)

పండ్లకార్మిక యువజనసంఘ నిర్మాణం

విజయవాడ, సెప్టెంబరు 12

విజయవాడ పండ్లకొట్లలో పని చేసే ముఠా కార్మికులు 40 మంది ఇటీవల సమావేశమైనారు. శ్రీ సి.హెచ్. వెంకటరత్నం సమావేశానికి అధ్యక్షత వహించారు. ఫ్రూట్ కార్మిక యువజన సంఘం నూతనంగా ఈ సమావేశంలో స్థాపించుకున్నారు.

శ్రీ యం. ఈశ్వరరావు అధ్యక్షులుగా, శ్రీ నమ్మ దుర్గారావు ఉపాధ్యక్షులుగా, శ్రీమండల వెంకటదుర్గారావు కార్యదర్శిగా శ్రీ సి. హెచ్. కృష్ణారావు సహాయకార్యదర్శిగా శ్రీ యల్. యానాదిరాజు కోశాధికారిగా మరి నలుగురు సభ్యులుగా కార్యవర్గం ఎన్నికైనది.

తిరువూరులో నిరాహార దీక్షలు

తిరువూరు, సెప్టెంబరు 2

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి పిలుపు ననుసరించి తిరువూరు తాలూకా ఆఫీసువద్ద 1 వ తేదీనుండి తిరువూరు తాలూకా కమ్యూనిస్టుసమితి ఆధ్వర్యాన నిరాహారదీక్షలు జరిగాయి.

ఈనెల 1 వ తేదీ రెండవ దళం ఏడుగురు సభ్యులతో నిరహారదీక్షకు ఉపక్రమించారు.

నిరాహారవ్రతులు, పలువురు కార్యకర్తలు ఊరేగింపుగా నిరశన శిబిరానికి వచ్చారు.

పశువుల ఆసుపత్రిలో చోరీ

తిరువూరు, సెప్టెంబరు 12

తిరువూరు పశువుల ఆసుపత్రి తాళం పగులకొట్టి రెండు వేల రూపాయలు పైన విలువగల "మైక్రోస్కోపు" ను పెట్టెతో సహా ఈ నెల 1 న ఎవరో దొంగిలించారు. ఈ పరికరం బీరువాలో భద్రపరిచివుండగా బీరువా తాళంకూడా బద్దలుకొట్టడంజరిగింది.

విలువ తెలిసి వున్న, అనుభవం వున్న వ్యక్తి యీ పని చేసి వుంటాడని భావించబడుతూ వుంది. ప్రస్తుతం రక్త పరీక్షలు వగైరాలు చేయుటకు, వీలులేని పరిస్థితి యేర్పడింది. వెంటనే యీ ఆసుపత్రికి యీ లోటును ప్రభుత్వం వారు భర్తీ చేయవలసి వుంది.

పై నేరాన్నిగురించి పోలీసువారికి రిపోర్టు యివ్వబడింది.

తిరువూరులో వ్యవసాయ కార్మికులకు అన్నదానం

తిరువూరు, సెప్టెంబరు 12

తిరువూరు జూనియర్ కాలేజీ ఉపాధ్యాయులు, విద్యార్థులు కలసి, తాలూకాలో యేర్పడిన కరువు పరిస్థితులదృష్ట్యా, తిరువూరులో కూలిపనులు లభించక ఇబ్బందులు పడుతున్న వ్యవసాయ కార్మికులకు 2½ బస్తాల బియ్యం అన్నదానం చేశారు.

దాదాపు 600 మందికి ఒకపూట యీ సౌకర్యం కలిగించిన కాలేజీ ఉపాధ్యాయ, విద్యార్థిబృందాన్ని స్థానికప్రజలు, తదితర పెద్దలు ప్రశంసించారు.

వంగూరుగ్రామంలో అగ్ని ప్రమాదం

ఏలూరు, సెప్టెంబరు 11

పశ్చిమ గోదావరి జిల్లా వంగూరు గ్రామంలో అగ్నిప్రమాదానికి గురై ఏడు యిళ్ళు నాశనమైనవి.

నష్టం తొమ్మిది వేలని అంచనా కట్టారు. ఇంటి పొయ్యినుండి లేచిన నిప్పురవ్వల కారణంగా ఈ ప్రమాదం సంభవించినదని తెలుస్తూంది.

ఏలూరులో

ఏలూరు పట్టణం పత్తేబాదలో పెద్ద లోగిలి ఒకటి తగులబడింది.

చిమ్నీ లేని దీపం మూలంగా ఈ ప్రమాదం జరిగిందని, ఇంటి వాళ్ళకు ఆరు వేల రూపాయలు ఇందువల్ల నష్టమని తెలిసింది.

రెండు చోట్లా జననష్టం లేదు ఏలూరులో వున్న అగ్నిమాపకదళాలు సకాలంలో వెళ్ళి మంటలను ఆర్పినవి.

మార్కాపురంలో పోస్టల్ వుద్యోగుల నిరసనదినం

మార్కాపురం, సెప్టెంబరు 11

మార్కాపురం తాలూకా పోస్టల్ అండ్ టెలిగ్రాఫ్ యూనియన్ అఖిలభారత యూనియన్ పిలుపు మేరకు ఈనెల 7 వ తేదీ నిరసన దినంగా జరిపింది.

సాయంత్రం 5 గంటలకు అధికధరలను అరికట్టాలని, ధరల కనుగుణ్యంగా జీతాలు పెంచాలని, నినాదాలు చేసుకుంటూ వూరేగింపు జరిపారు.

పోస్టాఫీసు ఆవరణలో సభను జరిపారు సభకు తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి ఎల్. చెంచయ్య అధ్యక్షత వహించారు. అధ్యక్షులు తన ఉపన్యాసంలో నిరసన దినం ప్రాధాన్యత, ఉద్యోగస్తులందరు ఐక్యంగా వుండవలసిన అవసరాన్ని గురించి చెప్పారు. ఐక్య పోరాటంద్వారానే తమ కోర్కెలను నెరవేర్చుకొనగలరని చెప్పారు.

డాక్టరు లక్ష్మీనారాయణ, శ్రీ వి. రమణయ్య, వెంకయ్య, సి.హెచ్. బాలచెన్నయ్య ఖాన్ అహమ్మద్ మాట్లాడినారు.

శ్రీ రామారావు (స్థానిక పోస్టల్ యూనియన్ కార్యదర్శి) వందన సమర్పణతో సభ ముగిసినది.

4 వ తరగతి ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధులుకూడ ప్రదర్శనలో పాల్గొన్నారు.

మార్కాపురంలో బ్రాకెట్ జూదం

మార్కాపురం, సెప్టెంబరు 11

ఒంగోలుజిల్లా మార్కాపురం పట్టణంలో జూదం, రాటన్ మార్కెట్ (బ్రాకెట్) జూదంతో చాలమంది పేదలు నాశనమై పోతున్నారు.

మార్కాపురం పట్టణంలో క్లబ్ పేరుతో 4 జూద గృహాలు అహర్నిశలు పనిచేస్తున్నాయి. చాలామంది యీ జూద గృహాలలో ప్రవేశించి యింటి విషయాలు కూడ మరచి నాశనమైపోతున్నారు.

అలాగే క్రొత్తగా బ్రాకెట్ ఆటకూడ మార్కాపురంలో వెలసింది. పేదవాళ్ళందరు ఆశకొద్దికాముపొద్దస్తమానంసంపాదించిన, రూపాయి, రెండు రూపాయలు యిందులోపెట్టి పోగొట్టుకుంటున్నారు

ఈ వ్యవహారాలు డి. ఎస్. పి. మొదలుకొని అందరికి తెలిసే జరుగుచున్నవి. వీటిని వెంటనే మాన్పించకపోతే దొంగతనాలు యితర అనర్థకాలకు దారితీస్తాయని ప్రజలు భయపడుచున్నారు. కాబట్టి పై అధికారులు వెంటనే గట్టి చర్యలు తీసుకొనవలెనని పురజనులు కోరుతున్నారు.

“ఉత్సవాలలో స్కిల్ గేమ్స్ పెట్టనివ్వరాదు”

రాజమండ్రి సభ తీర్మానం

రాజమండ్రి, సెప్టెంబరు 12

“దేవునిపేరిట జరిపే ఉత్సవాలలో స్కిల్ గేమ్స్ పెట్టనివ్వరాదని, అలాగే పట్టణంలో ఎక్కడా స్కిల్ గేమ్స్ ఆడనివ్వరాదని, అలాటి స్కిల్‌గేమ్స్‌కి మునిసిపాలిటీ లైసెన్సులు ఇవ్వరాదని. ప్రజలు ఇలాటి స్కిల్ గేమ్సును ఎదిరించి ఆపాలనీ” కోరుతూ స్థానిక ఆంధ్రకేసరి యువజన సమితి ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభలో తీర్మానించారు. ఈ సభ శ్రీ నార్ని కేదారేశ్వరుడు అధ్యక్షతన ఈ నెల 5 వ తేదీన జరిగింది.

శ్రీ యుతులు బుద్ధవరపు సూర్యనారాయణ, పాలాటి అప్పారావు, వానపల్లి వీరాస్వామి, శర్మ, భైరవభట్ల సుబ్రహ్మణ్యం ప్రభృతులు దేవుని పేరిట అవినీతిని ప్రోత్సహించడం అసమంజసమని, లోగడ స్కిల్‌గేమ్సు విషయంలో రిట్లు వేయడానికి యత్నం జరిగినపుడు మునిసిపాలిటిలో రికార్డే మాయమై పోయిందని, మునిసిపల్ అధికార్లు, కొందరు కౌన్సిలర్లు ఈ గేముల ప్రోత్సాహంపుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని విమర్శించారు.

రాజమండ్రి జట్లు లేబరుయూనియన్ మేస్త్రీల సమావేశం

రాజమండ్రి, సెప్టెంబరు 12

రాజమండ్రి జట్లు లేబరు యూనియన్ మేస్త్రీలు శ్రీ గార అప్పలస్వామి అధ్యక్షతన సమావేశమై ఆంధ్రప్రదేశ్ హమాలీ ఫెడరేషనుకు రు 116/- లు విరాళంగా యివ్వాలనీ, ప్రతి సభ్యునికి సంవత్సరానికి 60 పైసలు చొప్పున అనుబంధ ఫీజు చెల్లించాలని తీర్మానించారు.

ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ వరదా బ్రహ్మానందం విజయవాడలో జరిగిన హమాలీ, ముఠా, జట్లు కార్మికుల మహాసభ వివరాలను వివరించారు.

కుస్తీ పోటీలు

రాజమండ్రి జట్లు లేబరు యూనియన్ ఆధ్వర్యాన అక్టోబరు మొదటి వారంనుండి రాష్ట్రవ్యాపిత కుస్తీ పోటీలు నిర్వహించబడతాయి.

ఆసక్తిగల పహిల్వానులూ, తాలింఖానాల వారు శ్రీఆసానిశంకరరావు, కార్యదర్శి, జట్లు లేబరుయూనియన్, మొరకవీధి, రాజమండ్రి-1 చిరునామాకి రాసి వివరాలు తెలుసుకోవాలని యూనియన్ ప్రకటిస్తోంది.

ఇందుపూరుప్రజలచే జిల్లా కలెక్టర్‌కు మెమొరాండం

నెల్లూరు, సెప్టెంబరు 12

నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా ఇందుపూరు గ్రామం నుండి హరిజన, గిరిజన, అరుంధతీయులైన వ్యవసాయ కార్మికులు 20 మంది ఈ నెల 7 వ తేదీ జిల్లా కలెక్టర్ వద్దకు రాయబారం వచ్చి కరువు పరిస్థితులను వివరించారు.

శ్రీ బిస్వారెడ్డి శంకరయ్య, శ్రీ వేలూరు బాబూరెడ్డి వీరికి నాయకత్వం వహించారు.

ఇందుపూరుగ్రామంలో చౌకడిపో పెట్టాలనీ, కుటుంబానికి రు 50 వకు గ్రాసానికి రుణాలుమంజూరుచేయాలనీ జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన మెమోరాండంలో కోరారు.

బద్వేలుతాలూకాలో చౌక డిపోబియ్యంబ్లాక్ మార్కెట్

పట్టిచ్చినవారిపై తహసిల్‌దార్ రుసరుసలు

బద్వేలు, సెప్టెంబరు 11

కడపజిల్లా బద్వేలు తాలూకా కవులకుంట్లలో ప్రభుత్వ చౌక ధాన్యం డిపో డీలరు జి. చెంచు సుబ్బయ్య నిరుపేదల కొరకు ప్రభుత్వం సరఫరాచేసిన బియ్యం, పంచదార ఎక్కువ ధరలకు చీకటిబజారులో అమ్ముకుంటున్నట్లు యిటీవల తెలిసింది.

ప్రజలుకరువులోబాధపడుచున్నారని, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దని అనేక మంది చెప్పినా డీలరు శ్రీ చెంచు సుబ్బయ్య తాను అధికారులకు లంచాల రూపంలో డబ్బు యిచ్చుకుంటున్నానని, నా యిష్టం వచ్చినట్లు చేసుకుంటానని బెదిరించినాడు

చేసేదిలేక ఓపిక నశించి విసిగివేసారిన ప్రజలు కనిపెట్టివుండి ఈనెల 1 వ తేదీన బద్వేలు తహశీల్దారును పిలిపించి డిపో తనిఖీ చేయించారు. బియ్యం చాలాతక్కువ వుండినది. పంచదార అసలేలేదు. డీలరు దుశ్చర్యలను కనిపెట్టివుండిన ప్రజలు కలుగజేసుకొని, ఈ డిపోకు సంబంధించిన బియ్యం కవులకుంట్లకు దగరనేవున్న మునల్‌రెడ్డిపల్లెలో వున్నాయని తహశీల్దారును పిలుచుకొనిపోయి రెండు మూటలు బియ్యం పట్టియిచ్చినారు. పై విషయాలు అన్ని తహశీల్దారు రికార్డు చేసుకొన్నారు.

ప్రభుత్వంవారు చేయవలసిన యీ పనిని గ్రామ ప్రజలు చేసినందుకు తహశీల్దారుకు కడుపుమండి యీ చీకటి వ్యాపారాన్ని పట్టియివ్వటంలో ప్రముఖ పాత్ర వహించిన కె. శివానామయ్య (ఎం.ఎ) అను విద్యార్థిని కమ్యూనిస్టుగా వర్ణించాడు.

దానికి అక్కడఉన్న ప్రజలలో ఒకరు, చీకటి వ్యాపారం సాగించేవారిని, లంచం పుచ్చుకొనే అధికార్లను పట్టి యిచ్చువారు కమ్యూనిస్టులా అని తహశీల్దారును నిలదీసి అడిగారు. తహశీల్దారు కోపగించుకొని వెళ్ళిపోయారు.

తాలూకాలోని చౌక డిపోలలో బియ్యం మొత్తంగా బజారుల్లో అధిక ధరలకు అమ్ముకుంటున్నారు. చాలా మంది గ్రామాలలోని డీలర్లు తమ కోటాలను బద్వేలులో అమ్ముతున్నారు. అదేమని ఎవరైనా అడిగితే మేము అధికారులకు లంచాలు యిస్తున్నామని చెబుతున్నారు.

అనేక గ్రామాలనుండి యీ విధంగా వార్తలు వస్తున్నప్పటికీ తహశీల్దారు చౌక డిపోలను తనిఖీ చేయడం లేదు ఇందులోని రహస్యం ఎవరికీ బోధపడటంలేదు

కరువువాతపడి, ఆకలిబాధలకు ప్రజలు బలిఅవుతున్న తరుణంలో అధికార్ల నిర్లక్ష్యం వహించడం శోచనీయం. పై అధికారులు ఈ విషయంలో విచారణ జరిపి లంచగొండి అధికారులను శిక్షించాలని బద్వేలు తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ జి. అబ్దుల్ ఖాదర్ ఒక ప్రకటనలో కోరారు.

కొత్తపేట తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం

అంబాజీపేట, సెప్టెంబరు 12

కొత్తపేట తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం కొత్తపేటలోని పార్టీ కార్యాలయంలో శ్రీ వడ్డి మోహనరావుఅధ్యక్షతన యిటీవల జరిగింది. సమావేశ ప్రారంభంలో ఎ. ఎస్. ఆర్. చారి, సుబోధ్ ముఖర్జీ మృతికి సంతాపం ప్రకటించారు

తాలూకాలో ఆహార సమస్య, అధిక ధరలపై వివిధ ప్రాంతాల నుండి రిపోర్టులను సమావేశంలో సేకరించారు. కార్యదర్శి శ్రీ గంగాధరరావు జిల్లా పరిస్థితిపై రిపోర్టుఇచ్చారు. ఆహారసమస్యపై తాలూకాలో చేపట్టవలసిన కార్యక్రమం సమావేశంలో రూపొందించబడింది. జిల్లా సమితి కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ కూడా సమావేశంలో పాల్గొన్నారు. (వి.వి.)

వేలివెన్ను గ్రామ కమ్యూనిస్టుశాఖ సర్వసభ్యసమావేశం

తణుకు, సెప్టెంబరు 12

తణుకు తాలూకా వేలివెన్ను గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ సభ్యుల, సానుభూతిపరుల సమావేశము ఆగస్టు 26 న శ్రీ కట్టా వెంట్రావు అధ్యక్షతన జరిగింది. తాలూకా సమితికార్యదర్శి శ్రీ భూపతిరాజు సుబ్బరాజు భూగరిష్ట పరిమితి చట్టంలోని లొసుగులను వివరించి వాటికి వ్యతిరేకంగా తీవ్ర ఆందోళన చేయాలన్నారు.

అధిక ధరలకు వ్యతిరేకంగా చౌకడిపోల కొరకై చేయవలసిన ఆందోళన గురించి వివరించిన అనంతరం కార్యక్రమం తీసుకున్నారు.

రాజమండ్రి ఇన్నీస్ పేట రైలు పట్టాలు వద్ద శవం

రాజమండ్రి, సెప్టెంబరు 12

రాజమండ్రి, గోదావరి రైల్వేస్టేషన్ల మధ్యఇన్నీస్‌పేట అండర్ బ్రిడ్జిప్రాంతంలో రైల్వేలైను మీద శ్రీ చిమ్మాని జానకిరావు అనే చిన్నకారు డ్రైవరు గాయాలుతగిలి చనిపోయి, రక్తపు మడుగులో వున్నట్లు కనుగొనబడింది

రాజమండ్రి రైల్వే పోలీసు వారు శ్రీ జానకిరావు రైలుక్రిందపడి చనిపోయి నట్లు రిపోర్టు రాసినట్లు చెప్పబడుతున్నది

ఇది ఆత్మహత్య కాదని ఎవరో హత్య చేసి పడేశారనికూడా చెప్పబడుతోంది.

లేఖలు

దొంగకవుళ్లు సృష్టిస్తున్న కారంచేడు భూస్వాములు

మహాశయా!

భూసంస్కరణల చట్టాన్నుండి తప్పించుకోవటానికి చీరాల తాలూకాలోని కారంచేడు భూస్వాములు అనుసరిస్తున్న లాలూచీ పద్ధతి ఒకటి బహిర్గతమయింది.

ఆ పద్ధతి యిలా వుంది: మాగాణిభూములకు మార్కెటురేటు ఎకరం ఒకింటికి 8 వేల రూపాయలుగా నిర్ణయించి, అందులో సగానికి రు. 4 వేలకు అమ్ముతున్నారు. భూములు కొన్నవారు దీర్ఘకాలంనుండి ఈ భూములను కవులుకు చేస్తున్నట్లుగా కవులు కాగితాలు (పాడికవుళ్ళు) సృష్టిస్తున్నారు.

చట్టాన్ని అమలుపరిచే సందర్భంలో రైతులు తమ కవులుదార్లని వాదించి వారికే భూములు దక్కించటానికి భూస్వాములుకూడా గట్టి కృషిచేస్తారు. భూములు ఒకవేళ రైతులకు దక్కినచో భూస్వాములు తాము తీసికున్న ఎకరం ఒకింటికి 4 వేలను తిరిగి యిచ్చివేస్తారు.

వడ్డీ నష్టం బదులు ఈ లోపల రైతులకు పంట దక్కుతుంది. భూస్వామి-రైతు మధ్య పరస్పరం నమ్మకాలున్న పద్ధతిలో యిది జరుగుతున్నది. ఈ పద్ధతిమీద భూములు కొంటున్న రైతులు సాధారణంగా మధ్య తరగతి, ధనిక రైతులుగా వుంటున్నారు.

నాగార్జునసాగర్ కాలువక్రింద సాగయే క్రొత్త మాగాణి భూములకు మార్కెట్టు రేటు ఎకరంఒకింటికి రు.5 వేలుగానిర్ణయించి, ఇందులో సగానికి, పై పద్ధతిలో అమ్మకాలు జరుగుతున్నాయి. అందువలన చట్టాన్ని అమలుజరిపే సందర్భంలో కవుళ్ళన్నింటిని దొంగ కవుళ్ళుగా పరిగణించి పూర్తిగా త్రోసివేయాలని కోరుతున్నాను. వాస్తవానికి కారంచేడు భూస్వాములు తమ కవులుదార్లను తరచుగా మార్చుతుంటారు. కొందరు తమ భూముల కవుళ్ళను వేలం పాట పాడి అత్యధిక పాటదారులకు కవుళ్ళ కియటం చేస్తుంటారు.

ఇట్లు
పెదవల్లి శ్రీరాములు
చీరాల.

పాలిటిక్స్ లెక్చరర్ లేని సాయంకళాశాల

మహాశయా,

గతనెలలో స్థానిక ప్రభుత్వ సాయం కళాశాలనుంచి పాలిటిక్స్ లెక్చరరును మరొక కళాశాలకు బదిలీ చేయడమైనది. కాని యింతవరకు ప్రభుత్వంవారు ఆ స్థానంలో మరొక లెక్చరర్‌ను నియమించలేదు. సాయం కళాశాలకువున్న ఆ ఒక్క పాలిటిక్స్ లెక్చరరుకూడ లేకపోయేటప్పటికి సాయం కళాశాల విద్యార్థులందరూ ఆ సబ్జక్టు బోధించువారులేక చాలా బాధపడుతున్నారు.

కనుక ప్రభుత్వాధికారులు యీ విషయం గమనించి సాధ్యమైనంత త్వరలో లెక్చరరును నియమించవలసిందిగా యావన్మంది విద్యార్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఇట్లు,
పి. రాజేశ్వరరావు,
విజయవాడ-4.

నీటికొరత వల్ల సాగు కాకుండావున్న 100 ఎకరాల మాగాణి

మహాశయా !

తూర్పుగోదావరిజిల్లా అమలాపురం తాలూకా భట్నవిల్లి గ్రామంలోని సుమారు వందయకరాల మాగాణిలో నీటికొరత కారణంగా ఈ రోజువరకు తొలకరి ఊడ్పులు జరగలేదు. ఈ పరిస్థితి రైతులను తీవ్రంగా ఆందోళన పరుస్తూండి ఈనీటియెద్దడి గురించి రైతులు పి.డబ్ల్యు.డి. అధికారులదృష్టికిఎన్ని సార్లుతీసుకువచ్చినప్పటికినిపరిస్థితిలోమార్పు లేదు.

ప్రభుత్వం వెంటనే కదిలి యీ గ్రామంలో సాగు కాకుండా నిలిచిపోయిన 100 ఎకరాల భూమికి వెంటనే నీటిని సరఫరా చేయాలని, ఇప్పుడు సాగయే భూములకు సబ్సిడీ యిచ్చి, ఎరువులను సరఫరా చేయాలని, క్రిమిసంహారక మందులనుకూడా యిచ్చి రైతులను ఆదుకోవాలని కోరుచున్నాను.

ఇట్లు
దంగేటి తులసీరావు,
అమలాపురం తాలూకా రైతు సంఘం.

విద్యార్థుల టూరిస్టు బస్సు దుండగులచే దోపిడీ

మహాశయా !

ఆగస్టు నెల 31 వ తేదీన కడప పట్టణంలోని శ్రీరామకృష్ణ జూనియర్ కాలేజి లెక్చరర్లు, విద్యార్థులు 53 మంది టూరిస్టు బస్సులో హైదరాబాద్ మీదుగా సాగర్, శ్రీశైలం సందర్శించుటకుపోయి వుండినాము.

శ్రీశైలం దర్శించుకొని తిరిగివచ్చే సమయంలో దారిలో దోరణాల - కొమరోలు మధ్య అయ్యావారిపల్లె సమీపంలో ఈనెల 1వ తేదీ రాత్రి 11-30 సమయంలో సుమారు 35 మందిఈటెలు-కట్టెలు-గండ్రగొడ్డళ్ళు చేబూని, బస్సును ఆపారు. రోడ్డు కడ్డంగా రాళ్ళు గోడగా పేర్చారు. బస్సులోని విద్యార్థుల వద్దనుండి రు. 200 డిమాండ్ చేశారు.

తమవద్ద డబ్బులులేవని అంతా ఖర్చయిపోయాయని విద్యార్థులు చెప్పినావినకుండా మా వద్ద చిల్లరగావున్న పైకం దోచుకున్నారు, మా కట్టుబట్టలు తప్ప అన్నిబట్టలు తీసుకొన్నారు.

ఈ విషయం విద్యార్థులు కొమరోలు పోలీసుస్టేషన్‌కుపోయి ఫిర్యాదు చేయగా నలుగురు పోలీసులు మా వెంటవచ్చారు. అప్పటికే దుండగులు పారిపోయారు.

అదేస్థలంలో కొద్దిదినాల క్రిందట రెండు లారీలను అదేవిధంగా ఆపి, ఖాళీలారీలైనందున డ్రైవర్లవద్ద ఒకరివద్ద రు. 25 మరొకరివద్ద రు. 15 దోచుకొని లారీలను వదలిపెట్టారట.

ఇట్లు,
కె. శివారెడ్డి,
కడప విద్యార్థి ఫెడరేషన్.

నర్సరావుపేటలో చౌకడిపోబియ్యంబ్లాక్ మార్కెట్లో అమ్మకం

మహాశయా

నర్సరావుపేట 1 వ వార్డు డీలరు శ్రీసయ్యద్‌ఈసూబ్ ఈనెల 4వతేదీన 1వ వార్డులో అమ్మవలసిన బియ్యం, పంచదారను 5 వ వార్డులో బ్లాకు మార్కెట్టులో అమ్ముతున్నాడని నాకు, ఏరియా యువజన సంఘాధ్యక్షులు శ్రీ పఠాన్ మహబూబ్‌కు ప్రజలు తెలియపరిచారు.

నేను మా అమ్మాయిని బియ్యంకొరకు పంపాను. మా అమ్మాయికి ఒక కిలో బియ్యం యిచ్చి ఆరు కిలోలు బియ్యం యిచ్చినట్లు డీలరు కార్డుపై రాశాడు.

దానిపై నేను మహబూబ్‌ఖాన్‌లు డీలరు వద్దకు వెళ్ళి అడిగాము. తాను అధికారులకు లంచాలు యిస్తున్నట్లు అందువలన అంతో యింతో సంపాదించుకోవాల్సివుందని చాలా దురుసుగా మాట్లాడారు.

1 వ వార్డులో అమ్మాల్సిన బియ్యం, పంచదార 5వ వార్డులో అమ్మడంపై మేము అడిగాము. అందుకు తన యిష్టమని డీలరు ఎదిరించాడు.

తర్వాత, నేను, శ్రీ మహబూబ్‌ఖాన్ ఆర్. డి. ఓ. వద్దకువెళ్ళి పిటీషన్‌ద్వారా తెలియచేశాము. వెంటనే డిప్యూటీ తహసిల్దార్ను పంపి తగు చర్య తీసుకొంటామని ఆర్. డి. ఓ. చెప్పారు.

తహసిల్‌దారువచ్చి డిపో డీలర్ను మందలించి, స్టాకును చెక్ చేసి పుస్తకాలు స్వాధీనం చేసుకొని 5వ వార్డులో వున్న బియ్యాన్ని వెంటనే 1 వ వార్డుకు తీసుకెళ్ళమని చెప్పారు.

ఆ తర్వాత నేను కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలను డిపోవద్ద పెట్టి సక్రమంగా బియ్యం అమ్మించాను.

ఈలాగే పట్టణంలో చౌకడిపోలవద్ద అనేక అక్రమాలు జరుగుతున్నాయి, అవి కార్డు, డీలర్లు, కుమ్మక్కు అయి, ప్రజలకు అన్యాయాలు చేస్తున్నారు.

ఇట్లు
షేక్ బుడే: సహాయకార్యదర్శి
నర్సారావుపేట పట్టణకమ్యూనిస్టు సమితి

గోపాలపురం సమితి ఎరువుల పంపకంలో కుంభకోణాలు

ఎర్నగూడెం, సెప్టెంబరు 12

పశ్చిమగోదావరిజిల్లా గోపాలపురం సమితిలో ఎరువుల పంపకంలో కుంభకోణాలు జరుగుతున్నాయి.

ఈ సమితికి కేటాయించబడ్డ ఎరువుల కోటా ధనికులకు మాత్రమే ముడుతూవుంది. సామాన్య రైతాంగానికి అందడంలేదు. మిగతా భాగం బ్లాకు మార్కెట్‌కు వెళుతూ వుంది.

సంగాయిగూడెం, గాంధీనగరం, కృష్ణంపాలెం గ్రామాలకు అసలు ఎరువులు వచ్చినట్లుకూడా తెలియదు. ఈ కుంభకోణానికి బాధ్యులైన అధికార్లపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సభలు-సమావేశాలు

తూర్పు గోదావరిజిల్లా రాజోలు తాలూకా కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సానుభూతిపరుల సమావేశం ఈ నెల 14వ తేదీ రాజోలులో జరుగుతుంది.

* * *

నల్లగొండ జిల్లా సూర్యాపేట తాలూకా యువజన సంఘ కార్యకర్తల సదస్సు ఈ నెల 19వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు సూర్యాపేట కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంలో జరుగుతుంది. ప్రదేశ్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ప్రతాపరెడ్డి, జిల్లా పార్టీ నాయకులు శ్రీ ధర్మభిక్షం హాజరౌతారు.

మార్కెట్ ధరలు

విజయవాడ, సెప్టెంబరు 12

విజయవాడ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు నేడు అందజేసిన 8-9-72 నాటి టోకు ధరలు(క్వింటాల్‌కు సంచి ఖర్చులు, పన్నులు మినహా).

ధాన్యం

	సెంపిట్లు	అక్కుళ్ళు
విజయవాడ	93.33	78.66

బియ్యం

విజయవాడ	149.00	122.00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	145.00	245.00
రాజమండ్రి	140.00	235.00
గుంటూరు	140.00	220.00
	పెసలు	శనగలు
విజయవాడ	162.00	130.00
రాజమండ్రి	165.00	—
గుంటూరు	165.00	130.00

వేరుశనగ

	పప్పు	నూనె
విజయవాడ	—	480.00
నంద్యాల	212.00	445.00

బెల్లం

	1వ రకం	2వ రకం
అనకాపల్లి	172.50	164.00
తాడేపల్లిగూడెం		

ధనియాలు

విజయవాడ	165.00

పసుపు

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	235.50	184.00
కడప	195.0	190.00

మిర్చి

	1 వ రకం	2 వ రకం
గుంటూరు	290.00	270.00

ప్రత్తి

	పారం	లక్ష్మి
ఆదోని (ప్రత్తి)	165.00	275.00
పామర్రు	—	—

చింతపండు

	1 వ రకం	2 వ రకం
విజయవాడ	190.00	160.00

కొబ్బరికాయలు

(1000)	కొత్తవి	పాతవి
విజయవాడ	400.00	450.00
పాలకొల్లు	380.00	410.00

బంగారం- వెండి

విజయవాడ

విజయవంతంగా ముగిసిన భారత్-సోవియట్ చర్చలు

ప్రతినిధివర్గ నాయకులు శ్రీ కౌల్ వెల్లడి

మాస్కో, సెప్టెంబరు 10

భారత్-సోవియట్ ప్రతినిధివర్గాలమధ్య వారం రోజులుగా జరిగిన సంప్రతింపుల ఫలితాలు సంతృప్తికరంగా వున్నాయని విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ టి. యన్ కౌల్ అన్నారు.

సోవియట్ విదేశాంగ కార్యాలయంలో సంప్రతింపులు జరిపిన భారత్ ప్రతినిధి వర్గానికి శ్రీ కౌల్ నాయకత్వం వహించారు.

టాస్ కిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సంప్రతింపులు విజయవంతంగా పరిసమాప్తమయ్యాయన్నారు. ఈ సంప్రతింపులు 'పరస్పర అవగాహన' చిత్తశుద్ధి, మైత్రి వాతావరణంలో జరిగాయి

సోవియట్ యూనియన్-భారత్‌ల మధ్య పరస్పరప్రయోజనకరమైన సహకారానికి విస్తృత అవకాశాలున్నాయని, వీటికి పరిమితులు లేవని తెలిపారు.

రాజకీయ, ఆర్థిక, విజ్ఞాన, సాంకేతిక, కళా సాంస్కృతిక రంగాలలో రెండు దేశాల మధ్య సహకారాభివృద్ధికి మాస్కో సమావేశం మరొక ముందడుగు అన్నారు. రెండు దేశాల ప్రజల మధ్య సహకారం మరింత పటిష్టం చేసుకునేందుకు యీ సంప్రతింపులు దోహదం చేయగలవని శ్రీ కౌల్ పేర్కొన్నారు.

రెండు దేశాలమధ్యవున్న సోదరమైత్రి సంబంధాలు మూడవ దేశానికి వ్యతిరేకంగా ఉద్దేశించబడలేదని స్పష్టం చేశారు. ఈ సంబంధాలు యుద్ధం, దురాక్రమణ శక్తులకు వ్యతిరేకంగా ఉద్దేశించబడ్డాయి. శాంతి, అంతర్జాతీయ సహకారం ప్రధానాంశాన్ని ఉద్దేశించిన సంబంధాలు యివి అని శ్రీ కౌల్ వివరించారు.

విజయవాడ సభ

(1 వ పేజీ తరువాయి)

స్వాగతం చెప్పారు.

శ్రీ చంద్రశేఖరరావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ యిలా అన్నారు

"మనతరం ప్రజలు చూసిన నిజమైన విప్లవ పోరాటం తెలంగాణా సాయుధ పోరాటం. ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టుపార్టీల నాయకత్వాన తెలంగాణా ప్రజలు నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించారు. బలవంతపు వెట్టి చాకిరిని ప్రతిఘటించారు. దేశ్‌ముఖ్‌లు, జాగీర్దారు, భూస్వాములు సాగించే అక్రమ లెవీలను నిర్మూలించేందుకు పోరాటం చేశారు. ఊహించని విధంగా ప్రజలు పోరాటంలో పాల్గొన్నారు. వేలాది మంది ప్రాణార్పించారు. 2 గ్రామాలలో స్త్రీలపై జరిగిన అత్యాచారాలకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరుపవలసిందిగా పిలుపు యిస్తే మొత్తం తెలంగాణా అంతటా పెద్ద ఎత్తున ప్రజా సమీకరణ, ప్రదర్శనలు జరిగాయి దానినే కమ్యూనిస్టు పార్టీ జైత్రయాత్రగా మార్చింది. అలాంటి జైత్రయాత్రలు ఎన్నో జరిగాయి అది నిజమైన ప్రజా చైతన్యం. నిజాం నవాబుతో భారత ప్రభుత్వం యథాతథ ఒడంబడిక ఒకవైపు చేసుకొంటే మరోవైపు తెలుగు జాతి నైజాం నవాబుపై తిరగబడింది. ఆనాటి సాయుధ పోరాటానికి తెలుగు ప్రజలందరూ పార్టీ భేదాలు లేకుండా నిధులు వసూలుచేసి యిచ్చి తోడ్పడ్డారు. ఆ విధంగా పోరాటం ఉప్పెనగా వెళ్ళింది.

యీ నాడు తెలంగాణా పోరాటం గురించి ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమం సరైన గుణపాఠాలు తీసుకోనందునే నక్సలైట్లవంటి దుందుడుకు వాదులు బయలుదేరారు. విప్లవం జయప్రదం కావాలంటే ప్రజలు కదలాలి. పాతపద్ధతులతో బ్రతుకు కొనసాగించడం అసాధ్యం అని జన సామాన్యం నిర్ణయించాలి. అప్పుడే విప్లవం విజయం సాధిస్తుంది

శ్రీ బలరామమూర్తి

శ్రీ బలరామమూర్తి ప్రసంగిస్తూ యిలా అన్నారు.

స్వాతంత్ర్య పోరాటంతో పాటు అనేక పోరాటాలు జరిగాయి అందులో ఒకటి తెలంగాణా పోరాటం 1946లో ప్రారంభమై 1951 వరకు 5 సంవత్సరాలు పాటు జరిగిన యీ తెలంగాణా పోరాటాన్ని ఆంధ్ర ప్రజలకు సక్రమంగా తెలియచేయాలి. అలా తెలియచేయని పక్షంలో భావితరాల వారికి భారత జాతీయోద్యమంపై పాక్షికమైన అభిప్రాయమే వుంటుంది. తెలంగాణా పోరాటం గురించి సమగ్రమైన అధ్యయనంజరిగివుంటే శ్రీకాకుళం పోరాటం లాంటివి, నక్సలైట్ల దుందుడు పద్ధతులు జరిగివుండేవికావు. అందుచే భారత జాతీయోద్యమ మహా ప్రవాహంలో భాగంగా తెలంగాణా రైతాంగ విప్లవ ప్రాముఖ్యతను నేటితరం విద్యార్థుల పాఠ్యాంశాలలో చేర్చవలసిన ఆవశ్యకత ఎంతైనా వుంది.

తెలంగాణా పోరాట రజతోత్సవాలను మార్క్సిస్టులు నిర్వహించడంలేదు. ఎందుకంటే ఆ ఉత్సవాలు జరిపితే నాటి గుణపాఠాలు నెమరు వేసుకోవాలి. అలా నెమరువేసుకొంటే వారు యీనాడు పలికే వాగాడంబరానికి ఆ పోరాట గుణపాఠాలకు పొంతనవుండదు. అందుకే వారు మౌనంగా వున్నారు. కళ్ళు మూసుకుని చూస్తూ వున్నారు. మహత్తరమైన ప్రజాఉద్యమం, అనుకూలమైన జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు, ప్రజాచైతన్యం వున్ననాడు విప్లవం విజయం పొందుతుంది ఈ విషయాన్ని భావితరాలవారు స్పష్టంగా అర్థం చేసుకోవాలి. లేకపోతే వారు తప్పు పంథాన పోయే ప్రమాదం వుంది

శ్రీ తుమ్మల వెంకట్రామయ్య

ప్రముఖ రచయిత, అభ్యుదయ రచయితల సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ తుమ్మల ప్రసంగిస్తూ తెలంగాణా పోరాటం సందర్భంగా వచ్చిన సాహిత్యాన్ని వివరించారు. ఈ సాహిత్యాన్ని మూడు రకాలుగా విభజించవచ్చునని అన్నారు. ఆనాటి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా స్వయంగా పోరాటాలలో భాగస్వాములైన ప్రజలు పాటలు, బుర్రకథలు వ్రాశారనీ ప్రజావాఙ్మయంగా పేర్కొనదగిన యీ సాహిత్యం ప్రజల హృదయాలలో చెరగనిముద్ర వేసిందని అన్నారు. తెలంగాణా పోరాటంచే ప్రభావితులైన యితర రచయితలు వ్రాసిన గేయాలు, నాటికలు, నవలలు రెండవరకానికి చెందినవని వివరించారు.

తెలంగాణా గాథలు విని ఊహించుకొని, 1951 తరువాత తెలంగాణా ప్రాంతం వెళ్ళి అక్కడి యోధుల జీవితవిశేషాలపై సమాచారం సేకరించి చేసిన రచనలు మూడవ తరహా క్రిందకు వస్తాయని అన్నారు.

ఈ మొత్తం సాహిత్యం అటుతెలంగాణాను ఇటు మిగిలిన ఆంధ్ర ప్రాంతాన్ని ఎంతో ఉత్తేజపరిచిందనీ, ఉపయోగపడిందని అన్నారు.

తరువాత ప్రస్తుతం విశాలాంధ్ర దినపత్రిక కార్యాలయంలో పనిచేస్తున్న నారాయణ తెలంగాణా పోరాటకాల అనుభవాలను కమ్యూనిస్టుపార్టీ తరపున చేసిన సేవను వివరించారు. ఆనాడు భూస్వాములు, జాగీర్దార్లు, రజాకార్లు జరిపిన విధ్వంసకాండను తెలియచేశారు.

విజయవాడ పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఆంజనేయులు ప్రసంగిస్తూ తెలంగాణా పోరాటకాలంలో తన అనుభవాలను వివరించారు. కవికరం, దయాదాక్షిణ్యాలు మానివేసిన స్త్రీలు (గర్భిణీ స్త్రీలతోసహా) "అధికార్లై" రజాకార్లను మట్టుపెట్టిన ఉదంతాలను వివరించారు.

అనంతరం విశాలాంధ్ర సహాయ సంపాదకులు శ్రీ జనార్దనరెడ్డి, అనంతపూర్ హైస్ (ఇన్స్) ప్రముఖ రచయిత శ్రీ మంకెన సత్యనారాయణ ప్రసంగించారు.

విశాలాంధ్ర ప్రచురణాలయం మేనేజర్ శ్రీ జోషి వందన సమర్పణ చేశారు. అంతకుముందు తెలంగాణా పోరాటంలో అసువులర్పించినవారి సంస్మరణార్థం సభవారు 2 నిముషాలు మౌనం పాటించారు.

ఆక్రమిత కాశ్మీర్‌లో భూకంపం

100 మంది మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

ఆక్రమితకాశ్మీర్‌లోని గిల్‌జిత్ ప్రాంతంలో భూకంపం సంభవించి 100 మందికి పైగా చనిపోయారని పాకిస్తాన్ రేడియో తెలిపింది

గత వారంలో సంభవించిన యీ భూకంపనవల్ల వెయ్యి ఇండ్లకు పైగా నేలమట్టమయ్యాయి.

సైగాన్‌కీలుబొమ్మ ప్రభుత్వ హెలికాప్టర్లు 70 ధ్వంసం

బిన్‌హోవా విమానాశ్రయంలో

సైగాన్, సెప్టెంబరు 12

సైగాన్‌కు ఈశాన్యంగా 24 కిలోమీటర్ల దూరంలో గల అతి పెద్ద విమానాశ్రయం బిన్‌హోవాలో మొన్న బాంబుల గిడ్డంగి ప్రేలిపోవడంవల్ల దక్షిణ వియత్నాం కీలుబొమ్మ ప్రభుత్వానికి చెందిన 70 హెలికాప్టర్లు ధ్వంసమయ్యాయి.

అపారంగా బాంబులను నిల్వచేసిన గిడ్డంగిపై దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వ యోధులు రాకెట్లు ప్రయోగించి ఈ ప్రేలుళ్ళు కలుగజేశారు

నాలుగువిమానాలుకూల్చివేత

హాంకాంగ్, సెప్టెంబరు 11

గత శనివారం, నిన్న ఉత్తర వియత్నాంపై నాలుగు అమెరికన్ పైలట్ బాంబర్లను కూల్చివేశామని హానోయ్ రేడియో నేడు ప్రకటించింది

నిన్న జరిపిన దాడిలో ఉత్తర వియత్నాంలోని అతి పెద్ద కీలకమైన వంతెనలు కూల్చివేశామని, 120 హెక్టార్ల ప్రాంతంలో ముమ్మరంగా బాంబులు కురిపించామని అమెరికా సైనిక వర్గాలు నేడు సైగాన్‌లో ప్రకటించాయి

ఈ వంతెనలు కూల్చివేయడానికి 2000 పౌనుల లేజర్ గైడెడ్ బాంబులను ఉపయోగించామని అమెరికా ప్రతినిధి ఒకరు చెప్పారు.

శాంతి ప్రతిపాదనలు

దక్షిణ వియత్నాంలో ఏర్పడనున్న జాతీయ ఆమోదయోగ్యమైన ప్రభుత్వంలో అమెరికా కీలుబొమ్మ ప్రభుత్వానికి గానీ దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వానికి గానీ ప్రాబల్యం వుండరాదని, తన ఏడు అంశాల పథకంలోని అంశాలను దక్షిణవియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వం నేడు పునరుద్ఘాటించింది.

ఈ ప్రకటనను చేయటంద్వారా దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వ వైఖరిలో మార్పువచ్చిందని వార్తాసంస్థలు వ్యాఖ్యానిస్తున్నాయి కాని దక్షిణవియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వ వైఖరిలో మార్పేమీలేదని అమెరికా, సైగాన్ కీలుబొమ్మ ప్రభుత్వాలు ప్రకటించాయి.

చుట్టుగుంటవద్ద సైకిల్‌కు బస్సు ఢీ

యువకుడికి గాయాలు

విజయవాడ, సెప్టెంబర్ 12

విజయవాడలో చుట్టుగుంటవద్ద నేటి మధ్యాహ్నం సిటీబస్సు సైకిల్‌పై వస్తున్న యువకుణ్ణి ఢీకొనడంతో అతనికి బలమైన గాయాలు తగిలాయి

బస్‌స్టాండునుండి అప్పుడే బయల్దేరుతున్న ఒక బస్సును ఓవర్ టేక్ చేయడానికి మరొక సిటీబస్సు వెనుకనుండి వేగంగా వస్తున్నప్పుడు ఈ ప్రమాదం జరిగిందని అక్కడి ఉన్నవారు చెప్పారు. సైకిల్-బస్సు కింపడి పూర్తిగా నుజ్జు అయిపోయింది

యువకుడికి ముఖంపైన, కాలిపైన పెద్ద గాయాలు తగిలి రక్తం విపరీతంగా కారింది ప్రమాదం జరిగిన వెంటనే అక్కడి అనేక మంది ప్రజలు గుమిగూడారు. ప్రక్కనే ఒక చోట యువకుడిని కూర్చోబెట్టి ప్రాథమిక చికిత్స చేశారు.

7 గురు అన్నలు, చెల్లెళ్ళ దుర్మరణం

బీరూట్, సెప్టెంబర్ 9

గత రాత్రి లెబనాన్‌లోని మూడు గ్రామాలపై 24 ఇజ్రాయిల్ విమానాలు బాంబులు, రాకెట్లు, మెషిన్‌గన్‌లతో దాడి జరిపినపుడు ఒకే కుటుంబానికి చెందిన 7 గురు అన్నలు చెల్లెళ్ళు హతులయ్యారు మరొక ముగ్గురు ఇంటిపిల్లలు ప్రాణాలు కోల్పోయారు

ఏమైనాక గాయపడిన 21 మంది పౌరులలో 15మందిపిల్లలున్నారు వీరివయస్సు 8సంవత్సరాలనుండి 15 ఏళ్ళ మధ్య ఉంటుంది. ఐ. రా. సలో లెబనాన్ ప్రతినిధి ఈ విషయం తెలిపారు.

ఒలింపిక్ పతకాలు

మ్యూనిచ్, సెప్టెంబరు 12

ప్రస్తుతం మ్యూనిచ్ లో జరుగుతున్న ఒలింపిక్ పోటీలలో పతకాలుపొందిన దేశాల వివరాలు.

దేశం	స్వర్ణ	రజత	కాంస్య	మొత్తం
సోవియట్‌యూనియన్	50	27	22	99
అమెరికా	33	31	30	94
తూర్పు జర్మనీ	20	23	23	66
పశ్చిమ జర్మనీ	13	11	16	40
జపాన్	13	8	8	29
ఆస్ట్రేలియా	8	7	2	17
పోలెండ్	7	5	10	22
హంగరీ	6	13	16	35
బల్గేరియా	6	10	5	21
ఇటలీ	5	3	10	18
స్వీడన్	4	6	6	16
బ్రిటన్	4	5	9	18
రుమేనియా	3	6	7	16
క్యూబా	3	1	4	8
ఫిన్లాండ్	3	1	4	8
హాలెండ్	3	1	1	5
ఫ్రాన్స్	2	4	7	13
జెకోస్లొవేకియా	2	3	2	8
కెన్యా	2	3	4	9
యుగోస్లావియా	2	1	2	5
నార్వే	2	1	1	4
ఉత్తర కొరియా	1	1	3	5
న్యూజిలాండ్	1	1	1	3
ఉగాండా	1	1	0	2
డెన్మార్క్	1	0	0	1
స్విట్జర్లాండ్	0	3	0	3
కెనడా	0	2	3	5
ఇరాన్	0	2	1	3
బెల్జియం	0	2	0	2
గ్రీస్	0	2	0	2
ఆస్ట్రియా	0	1	2	3
కొలంబియా	0	1	2	3
లెబనాన్	0	1	0	1
మంగోలియా	0	1	0	1
టర్కీ	0	1	0	1
అర్జెంటైనా	0	1	0	1
ట్యునీషియా	0	1	0	1
దక్షిణ కొరియా	0	1	0	1
పాకిస్తాన్	0	1	0	1
మెక్సికో	0	1	0	1
నైజీరియా	0	0	2	2
బ్రెజిల్	0	0	2	2
స్పెయిన్	0	0	2	2
ఇథియోపియా	0	0	2	2
జమైకా	0	0	1	1
ఘనా	0	0	1	1
భారత్	0	0	1	1

సోవియట్‌కే స్వర్ణపతకం

మ్యూనిచ్, సెప్టెంబరు 10

వివాదాస్పదమైన బాస్కెట్‌బాల్ స్వర్ణ పతకాన్ని సోవియట్ యూనియన్‌కు ఇంటర్నేషనల్ బాస్కెట్‌బాల్ ఫెడరేషన్ విచారణకమిటీ కేటాయించింది.

నాలుగుగంటల సమావేశానంతరం ఒక ప్రకటనచేస్తూ 51-50 స్కోరుతో సోవియట్ యూనియన్ గెలిచిందనినిర్ణయించినట్లు తెలియ చేశారు.

ఒలింపిక్ పోటీలలో అమెరికా, బాస్కెట్‌బాల్ పోటీలో ఓడిపోవటం యిదేప్రథమం.

అనంతపురంలో మహిళల ప్రదర్శన

అనంతపురం, సెప్టెంబరు 10

అనంతపురంలో 200 మంది పేద మహిళలు శ్రీమతి పార్వతమ్మ, శ్రీమతి రాజమ్మల నాయకత్వాన చౌక ధరలకు ఆహార ధాన్యాలు సరఫరా చేయాలనీ కోరుతూ తహసీల్దార్, డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం ముందు ప్రదర్శన జరిపారు

ప్రదర్శన జరిపిన మహిళలు దాదాపు 2 గంటలపాటు అధికారులను ఘెరావో చేశారు.

తరువాత అధికారులు చౌకగా బియ్యాన్ని తగినన్ని సరఫరా చేస్తామని, కొత్తగా రేషన్‌కార్డులు ఇస్తామని హామీయిచ్చారు. కరువు సహాయపనులు చేపట్టే విషయమైపై అధికారులకు తమ సిఫార్సులు పంపిస్తామని అధికారులు తెలియచేశారు.

వారం రోజులలో యిచ్చిన హామీలను అమలు పరచనట్లయితే తాలూకా ఆఫీసులో పని చేయనివ్వమని మహిళలు అల్టిమేటమ్ యిచ్చారు.

ఒలింపిక్ పోటీల ముగింపు

మ్యూనిచ్, సెప్టెంబరు 12

అత్యంత ఆసక్తికరమైన, ఉత్సాహకరమైన 20 వ ఒలింపిక్ పోటీలు నిన్న ఇక్కడ ముగిశాయి.

పోటీలలో పాల్గొన్న 120 దేశాల క్రీడాకారులు ఒలింపిక్ స్టేడియంలో సమావేశమయి ముగింపు ఉత్సవాలను జరుపుతున్నారు

ముగింపు ఉత్సవాల సందర్భంగా ఒలింపిక్ నగరంపై కృత్రిమ ఇంద్రధనస్సును ఏర్పాటు చేశారు.

ఇజ్రాయిల్ క్రీడాకారుల మృతికి సంతాపంగా ఇంతకుముందు పెద్ద యెత్తున జరప తలపెట్టిన కార్యక్రమాలను రద్దు చేసి లాంఛనప్రాయంగా ముగింపు ఉత్సవాలను జరిపారు

ప్రత్యేక దస్తు వాయిద్యాలతో ముగింపు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి బవేరియన్ సాంప్రదాయ దుస్తులతో యువతులు విలాసంగా నృత్యాలు చేస్తూ ముందు నడిచారు. ఆ తరువాత ఒలింపిక్ పతాకాలతో లైన్‌కు 8 మంది చొప్పున క్రీడాకారులు ముందు నడుస్తూ వెళ్ళారు.

ముగింపు ఉత్సవాలను చూసేందుకు వచ్చిన 80 వేల మంది ప్రేక్షకులతో ఒలింపిక్ స్టేడియం క్రిక్కిరిసిపోయింది

ఆ తరువాత పదవీవిరమణ చేస్తున్న అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ అధ్యక్షులు ఎవేరి బ్రూండిగే ప్రత్యేకంగా నిర్మించిన వేదికపైకి ఎక్కి ఒలింపిక్ పోటీలు అధికారయుతంగా ముగిసినట్లు ప్రకటించారు. వేదికను ఒలింపిక్ క్రీడలు పుట్టిన గ్రీస్, ఆతిథ్యదేశం పశ్చిమజర్మనీ. 1976 అతిథ్యదేశం కెనడా జాతీయ పతాకాలతో అలంకరించారు.

గ్రీస్‌లో వెలిగించబడి, పోటీలు జరుగుతున్నంత కాలం వెలిగిన ఒలింపిక్ జ్యోతి తరువాత నెమ్మదిగా ఆరిపోయింది.

పాక్ జట్టు బహిష్కరణ

బహుమతుల స్వీకారోత్సవంలో అసభ్యంగా ప్రవర్తించినందుకు పాకిస్తాన్ హాకీ జట్టులోని 11 మంది క్రీడాకారులు భవిష్యత్తులో జరిగే ఒలింపిక్ పోటీలలోపాల్గొనటాన్ని నిషేధిస్తూ అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ నిర్ణయం చేసింది.

అన్ని అంతర్జాతీయ క్రీడోత్సవాల నుండి పాకిస్తాన్‌ను బహిష్కరించాలని నిర్ణయించినట్లు అధ్యక్షులు రెనె ఫ్రాంక్ విడుదల చేసిన ప్రకటనలో తెలియ చేశారు.

పాకిస్తాన్ బెదిరింపు

అంతర్జాతీయ పోటీలలో పాల్గొనటాన్ని నిషేధిస్తూచేసిన ఉత్తర్వును అంతర్జాతీయ కమిటీ రద్దు చేయనట్లయితే అంతర్జాతీయ హాకీ ఫెడరేషన్‌నుండి ఉపసంహరించుకుని ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేస్తామని పాకిస్తాన్ హెచ్చరించింది.

చివరి పోటీలో పశ్చిమజర్మనీ గెలుపు

ఒలింపిక్ పోటీల ముగింపు సందర్భంగా చివర జరిగిన ఒలింపిక్ జంపింగ్ టీమ్ పోటీలో పశ్చిమ జర్మనీకి స్వర్ణపతకం లభించింది.

అమెరికాకు రజత, ఇటలీకి కాంస్య పతకాలు లభించాయి.

ఫుట్‌బాల్‌లో పోలెండ్ విజయం

ఒలింపిక్ చరిత్రలో మొదటిసారిగా ఫుట్‌బాల్ పోటీలలో పోలెండ్‌జట్టు ప్రస్తుత ఛాంపియన్ అయిన హంగరీని 2.1 గోల్సుతో ఓడించి స్వర్ణపతకాన్ని గెలుచుకొన్నది

1904 ఒలింపిక్ పోటీలనుండి అపరాజితులుగావున్న హంగరీ జట్టు ఆట మొదటి భాగం పూర్తయ్యేసరికి 1-0 ఆధిక్యతతో వున్నది అయితే ఆట రెండవ భాగంలో పోలెండ్ జట్టు అద్వితీయంగా ఆడి రెండు గోల్సుచేసివిజయాన్ని సాధించింది. హంగరీకి రజత పతకం లభించింది.

కాంస్య పతకంపై తూర్పుజర్మనీ-సోవియట్‌యూనియన్‌లమధ్య జరిగినపోటీ డ్రాగా ముగియటంతో రెండు దేశాలకు కాంస్య పతకాలను యిచ్చారు.

బాక్సింగ్‌లో క్యూబా ఆధిక్యత

సెప్టెంబర్ 10 వ తేదీ రాత్రి జరిగిన బాక్సింగ్ పోటీలలో మూడు స్వర్ణ పతకాలను గెలుచుకుని ప్రపంచ బాక్సింగ్ దేశాలలో ఆధిక్యతగల దేశంగా క్యూబా ఆవిర్భవించింది.

గతంలో ఎప్పుడూ ఒలింపిక్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకోని క్యూబా క్రీడాకారులు స్టీవెన్‌సన్, ఆర్లాండో మార్టిన్, ఎమిలియా కారియాలు క్యూబాకు మూడు స్వర్ణ పతకాలు సంపాదించి పెట్టారు.

స్టీవెన్‌సన్ తన రుమేనియా ప్రత్యర్థిపై పోటీ లేకుండానే విజయాన్ని సాధించారు.

బాక్సింగ్ పోటీలలో సోవియట్‌కు రెండు స్వర్ణ పతకాలు, హంగరీకి ఒక స్వర్ణ పతకం లభించాయి.

EDUCATIONAL

Account Test (Andra Pradesh) Special & Departmental Tests - Postal Tution offered. Summaries & Previous years Questions/ Answers available. Prospectus free.

Apply:- Account Test Institute, Post Box No. 760, Madras-8

కృష్ణ సమర్పించు

శ్రీ పద్మాలయ మూవీస్

అగ్నిపరీక్ష

దర్శకత్వం: కె.వరప్రసాదరావు M.A., నిర్మాత: జి.ఆదిశేషగిరిరావు

శ్రీ పద్మాలయ మూవీస్ వారి

సంచలనాత్మక చిత్రం

త్వరలో అన్ని ముఖ్య కేంద్రములలో

త్వరలో

అన్ని ముఖ్య కేంద్రములలో

విడుదల

ఉత్తమ చిత్రం

మనసు - మాంగల్యం

నాగేశ్వరరావు, జగ్గయ్య, చంద్రమోహన్, పద్మనాభం,

జమున, అంజలి, సూర్యకాంతం, మణిమాల

సినిమా ప్రకటనలు

తప్పక చూడండి

కృష్ణ సమర్పించు జయప్రద పిక్చర్స్

8 వ వారం

పండంటి కాపురం

నిర్మాత: జి.హనుమంతరావు

శ్రీ సారథీ స్టూడియోస్

ఆత్మీయులు

నాగేశ్వరరావు, వాణిశ్రీ

విజయవాడ-మారుతీలో

రాజమండ్రి-మినర్వాలో

పెత్తందార్లు

రామారావు, సావిత్రి

శక్తి మూవీస్

ఇన్స్‌పెక్టర్ భార్య

కథ స్క్రీన్‌ప్లే-దర్శకత్వపర్యవేక్షణ ఎస్.త్రిలోకచందర్ M.A.

సుభాషిణీ ఆర్ట్ పిక్చర్స్

విచిత్ర దాంపత్యం

నిర్మాత-దర్శకుడు: కె.హేమాంబరధరరావు

గజేంద్ర ఆర్ట్‌పిక్చర్స్

కలవారి కుటుంబం

రామకృష్ణ, రాజశ్రీ,

చంద్రమోహన్, గుమ్మడి

రాజకుమారిలో

91 వ రోజు

రవీంద్ర ఆర్టుపిక్చర్స్

దత్త పుత్రుడు

నాగేశ్వరరావు, వాణిశ్రీ

నిర్మాత T. కృష్ణమూర్తి

దర్శకుడు: T. L. బాబు

ముఖ్య కేంద్రాలలో

15-9-72నుండివిడుదల

జెమిని వారి

మనుషులు మారాలి

విజయ ప్రొడక్షన్స్

అబ్బాయిగారు అమ్మాయిగారు

ప్రేమకథ మాత్రమే కాదు!- వినూత్న పోకడలతో కూడిన సాంఘిక చిత్రం!

* కృష్ణ * వాణిశ్రీ

నేటి రాత్రి 9-30 గంటలకు వివిధ భారతి విజయవాడ (బి) కేంద్రంలో కృష్ణ, వాణిశ్రీల వ్యాఖ్యానంతో "అబ్బాయిగారు - అమ్మాయిగారు" ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి.

83 వ రోజు

ఉషశ్రీవారి

మానవుడు-దానవుడు


సౌభాగ్యకళాచిత్ర వారి అద్భుత చిత్రం

SOUBHAGYA KALA CHITRA

శభాష్ పాపన్న

తప్పక చూడండి!

ఈస్ట్‌మన్‌కలర్

నిర్మాత డి.రామారావు

దర్శకత్వం షహీదలాల్

ఈ రాకెట్ యుగంలో కూడా దెయ్యాలున్నాయి అంటే నమ్ముతారా? నమ్మకపోతే.... పాపన్నని అడగండి!

లక్ష్మీఫిలింప్

LAKSHMI


పతకమూరి సుబ్బారాయుడు సమర్పించు

భానూ మూవీస్

కన్నతల్లి

అమ్మ ఎవరో తెలియక తన అమ్మ ఎదుటనే ఆమె చల్లని నీడలోనే వంటకురాలిగా వుంటూ చిత్రవధ అనుభవించిన యువతి కరుణామయగాథ!

నిర్మాతలు: టి.వివేకానందరెడ్డి ఆర్.సీతారామరాజు

దర్శకత్వం: టి.మాధవరావు

లక్ష్మీఫిలింప్

LAKSHMI

Geetha

ఆహార సమస్య పరిష్కారానికి పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధంకండి

రాజమండ్రి అఖిలపక్ష ఆహార కమిటీ బహిరంగ సభలో కాంగ్రెసుతోసహా అన్నిపక్షాల నాయకుల పిలుపు

(విశాలాంధ్ర విలేకరి)

రాజమండ్రి, సెప్టెంబరు 12

ఆహార ధాన్యాల ధరలు రోజురోజుకూ పెరిగిపోతున్నందున ఇచ్చట అఖిలపక్ష ఆహారకమిటీ ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో ప్రసంగించిన వక్తలు నిశితంగా విమర్శించారు. ఆహార సమస్య పరిష్కారానికి ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనకు కదలాలని కాంగ్రెసుతో సహా అన్ని పక్షాల నాయకులు పిలుపు యిచ్చారు.

రాజమండ్రి పట్టణ అఖిలపక్ష ఆహార కమిటీ ఆధ్వర్యాన సెప్టెంబరు 5, 6 తేదీల్లో ఊరేగింపులు, ధర్నాలు జరిగాయి. 6 వ తేదీ ధర్నా అనంతరం కోటగుమ్మం వద్ద బహిరంగసభ జరిగింది.

సభకు పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వాక అప్పలస్వామి అధ్యక్షత వహించారు. పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వాసపల్లి వీరాస్వామి సభ వుద్దేశాన్ని వివరించారు.

సభాధ్యక్షులు శ్రీ అప్పలస్వామి ప్రసంగిస్తూ ఆహార సమస్య పరిష్కారానికి ప్రజలు పెద్దఎత్తున ఆందోళనకు కదలాలనిఅన్నారు. తహసీల్‌దారు,వర్తకులు ఏకమై పేదలనోట్లు కొట్టడంతో పరిస్థితి మరింత విషమించిందన్నారు.

ప్రజాపార్టీ నాయకులు డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు ప్రసంగిస్తూ, పార్టీలతో నిమిత్తం లేకుండా ప్రజలు ఆందోళన చేస్తేగాని ఈ సమస్య పరిష్కారం కాదని అన్నారు. బియ్యం ధరలే కాకుండా, పప్పులు, పంచదార, చింతపండులాంటి సరుకుల ధరలు పెరిగిపోతున్నాయన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో ఏ చర్యా తీసుకోవడంలేదని విమర్శించారు. రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన జరుపాలని కోరారు.

కాంగ్రెసు మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ అదారి సాంబమూర్తి మాట్లాడుతూ పంచదార విపరీతంగా బ్లాకులో అమ్మడం వలన వర్తకులవద్ద దొంగకార్డులు చేరాయని అన్నారు. ఈనాడు వచ్చే ఆదాయానికి ధరలకు సంబంధం లేదని విమర్శించారు.

మరొక కాంగ్రెసు నాయకుడు శ్రీయామన వెంకటస్వామి ప్రసంగిస్తూ ధరలు పెరగడానికి కారణం ప్రభుత్వంయొక్క నిస్సహాయత, నిర్లక్ష్యత అని పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాలలో ఆకలిచావులు ప్రారంభమైనాయని యివి ఆకలిచావులు కావని ఉద్యోగులు బుకాయిస్తూ రిపోర్టులు పంపుతున్నారని విమర్శించారు. ప్రజలకు తిండిపెట్టలేని ప్రభుత్వం వైదొలగాలని డిమాండ్ చేశారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ ప్రసంగిస్తూ భవిష్యత్తు ఎలా ఉంటుందో ఊహించలేకపోతున్నామన్నారు. ఈనాడు దొంగతనం చేసైనా మనిషి బ్రతకాలని చూస్తున్నాడని, అనేక ప్రాంతాలలో లూటీలు ప్రారంభమైనట్లు వార్తలు వస్తున్నాయని వివరించారు.

అఖిలపక్ష కమిటీలో కాంగ్రెసుపార్టీ వుంటే తాము చేరమని మార్క్సిస్టులుచెప్పారని, అయితే పేపరుమిల్లు కార్మిక సంఘాల విషయంలో మార్క్సిస్టులు కాంగ్రెసువారితో కలిసి సరసాలు ప్రారంభించారని కాంగ్రెస్ శాసనసభ్యులుకూడా ఆసభలో వుండి ఆశీర్వాదం తెలిపారని ఇందుకు మార్క్సిస్టులకు అభ్యంతరం లేకపోయిందని శ్రీ సూర్యనారాయణ విమర్శించారు.

అన్ని తరగతుల ప్రజలకు చెందిన ఆహార సమస్య విషయంలో శ్రీ బాలాజీదాసు వైఖరిని శ్రీ సూర్యనారాయణ బహిర్గతం చేశారు.

సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ బుద్ధవరపు సూర్యనారాయణ ప్రసంగిస్తూ ఈనాడు తిండే కాదు-నీళ్ళకు కూడా కరువు ఏర్పడిందని పేర్కొన్నారు. అన్ని జిల్లాల నుండి ఇవే భయంకరమైన వార్తలు వస్తున్నాయని అన్నారు.

మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ వాక తాతారావు మాట్లాడుతూ టోకువర్తకులు యధేచ్ఛగా బియ్యం, పంచదార మొదలైన వాటిని అమ్ముకునేందుకు ప్రభుత్వం లైసెన్సులు యివ్వడం ద్వారానే ఈ కృత్రిమ కరువు ఏర్పడిందని అన్నారు. వేలాదిజనం ఆందోళనకు తలపడి అరెస్టులకు సిద్ధమైతేగాని యీ సమస్య పరిష్కారం కాదని అన్నారు

ఈ సభలో ఇంకా శ్రీ మూడెడ్ల వెంకటేశ్వరరావుకూడా ప్రసంగించారు.

విద్యావంతులకు ఉపాధి కల్పనా పథకాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

1972-74 సంవత్సరాలలో విద్యావంతులైన నిరుద్యోగుల ఉపాధి కల్పనకు కేంద్ర మంత్రిత్వ శాఖ రు. 50 కోట్లతో వివిధ పథకాలను రూపొందించింది.

ప్రాథమిక విద్యావ్యాప్తి, అభివృద్ధి పథకం క్రింద ప్రతి సంవత్సరం 30 వేల మంది ఉపాధ్యాయులకూ, 250 మంది అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్లకూ ఉపాధి కల్పించే పథకాన్ని విద్యామంత్రిత్వశాఖ రూపొందించింది. దీనికి రు. 23.78 కోట్లు ఖర్చవుతుంది.

బొట్లపాలెం చౌకడిపో డీలరుబ్లాక్ మార్కెట్టు

దరిశి తహసీల్‌దారు చర్య తీసుకోని స్థితి

దరిశి, సెప్టెంబరు 12

ప్రకాశంజిల్లా దర్శి తాలూకా బొట్లపాలెం గ్రామంలోని చౌకడిపో డీలర్లు బియ్యం సరిగా పేదలకు యివ్వుటలేదని, బ్లాక్ మార్కెట్టులో అమ్ముకుంటున్నారని ఇటీవల తహసీల్‌దారు ఆ గ్రామం వెళ్ళినపుడు 50 మంది వ్యవసాయకార్మికులు నివేదించుకొన్నారు. శ్రీ చక్కా రాములు, శ్రీ దేసు సుబ్బారావు అనే డీలర్లు యీ విధంగా చేస్తున్నట్లు చెప్పారు.

తమకు అనుకూలురైనవారికి మాత్రం 40 కిలోలవరకు బియ్యం యిస్తున్నారని తెలుపుకున్నారు. తహసీల్‌దారు అమ్మకపు పుస్తకాలు తెప్పించి విచారించగా వ్యవసాయ కార్మికులు చేసిన రిపోర్టు వాస్తవమని తేలింది

అందుమీదట తహసీల్‌దారు పై డీలర్లకు యీనెలలో కోటాలు యివ్వుట ఆపివేసినారు గాని వారిమీద ఎలాంటి చర్య తీసుకోలేదు. వ్యవసాయ కార్మికులు కోరిన విధంగా వారు కోరినవారిని డీలర్లుగా నియమించుటకు ప్రయత్నించలేదు.

ఒకనెల కోటాలు ఆపివేస్తే వ్యవసాయ కార్మికుల పరిస్థితి ఏమౌతుందోనని తహసీల్‌దారు ఆలోచించలేదు. తుదకు వ్యవసాయ కార్మికులే లొంగివస్తారని కోటాలు యివ్వలేదని తెలుస్తున్నది

తుమ్మ కొట్టారని మల్లెల గ్రామంలో 45 మందిపై కేసు

కలిగినవారు కొట్టినప్పుడు అజమాయిషీ పూజ్యం

తిరువూరు, సెప్టెంబరు 12

తిరువూరుతాలూకా మల్లెలగ్రామ హరిజనులు ప్రభుత్వ పోరంబోకులోని తుమ్మ మొళ్ళుకొట్టిఅమ్ముకున్నారని 45మందిని అరెస్టుచేసిమూడురోజులు అన్నంపెట్టకుండా తిరువూరు పోలీస్‌స్టేషన్‌లో లాకప్‌లో వుంచి 21 మందిపై కేసుపెట్టడం జరిగింది.

కరువుకాటకాలకు గురైవున్న అన్నార్తులుచేసింది పెద్దనేరంగా గ్రామాధికార్లకు పోలీస్‌వారికి కనిపించింది. కాని గత రెండు సంవత్సరాలుగా, కలిగినవారుతమవ్యవసాయ పరికరాలకు, యితరఅవసరాలకు తుమ్మలు కొట్టి వుపయోగించుకున్నా నోరెత్తినవారు లేరు. యీ పాపమంతా గ్రామహరిజనులపై రుద్దే దురుద్దేశంతో గ్రామాధికార్లు రిపోర్టు చేశారని మునసబ్‌ముందు అనుమతించి తరువాత మోపగించారని గ్రామహరిజనులు తదితరులు "విశాలాంధ్ర విలేకరి"కి స్వయంగా చెప్పుకున్నారు.

అంతేగాక యీ సంఘటనలో వున్నవారిని, లేనివారిని మూకుమ్మడి అరెస్టులు చేశారని పలువురు చెప్పారు.

ప్రభుత్వ రిజర్వు ఫారెస్టునుండి, సంవత్సరం పొడవునా మేలురకం కలప, కరువు బాధితులు తిరువూరు తెచ్చి అమ్ముకొని ఉదరపోషణ చేసుకుంటున్నారు ఏ ఒక్కరూ ఫిర్యాదుగాని, ఆటంకపరచటంకాని జరిగి వుండలేదు ప్రభుత్వ ఉద్యోగులెందరో స్వల్ప ఖరీదులకు విలువగల 'కలప' కొని మేజాలు, సోఫాలు చేయించుకుంటున్నా, వీరంతా నేరస్తుల జాబితాలోనికి రారు.

ఈ పిచ్చి తుగ్లక్ విధానాలు అనుసరిస్తూ పరిస్థితులను గమనించకుండా వ్యవహరించడం హర్షణీయం కాదని తిరువూరు తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ ఎ. జగన్నాధాచార్యులు ఒక ప్రకటనలో ఖండించారు.

13బి, 14, 14బి కాల్వలకు సాగర్ నీరు వదలాలి

హుజూర్‌నగర్ తాలూకా శాంతినగర్ ఆయకట్టు రైతుల మహాసభ డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

హుజూర్‌నగర్, సెప్టెంబరు 10

హుజూరునగర్ తాలూకాలో నాగార్జునసాగర్ 13-బి-14-14-బి కాల్వలకు తక్షణమేనీరు వదలాలని శాంతినగర్ ఆయకట్టు రైతుల అఖిలపక్ష మహాసభ ప్రభుత్వాన్ని కోరింది.

హుజూరునగరు తాలూకాలో 13B-14, 14-B నాగార్జునసాగర్ కాల్వల క్రింద కోదాడు. నడిగూడెం రెవిన్యూ ఫిర్కాలకు సంబంధించిన 15 మెట్ట గ్రామాలకు చెందిన 30 వేల ఎకరాల ఆయకట్టు భూములున్నవి. న్యాయంగా ఈ కాల్వలకు నీరు ఇవ్వకుండా ప్రభుత్వం పాలేరుకు నీరు ఇవ్వటానికి వీలు లేదు.

మైనర్ రిపేర్లు ఏవో వున్నవనేసాకుతో, వాటిని పూర్తి చేయించుటకు పూనుకోకపోగా, ఈ కాల్వలను దాటవేసి పాలేరుకు నీరు ఇవ్వటం ఈ ప్రాంత ప్రజలలో తీవ్రమైన అసంతృప్తికి కారణమైనది.

అసలే గత రెండుమూడుసంవత్సరాలుగా ఈ ప్రాంతంలో తగిన వర్షాలులేక పంటలు పూర్తిగా దెబ్బతిన్నవి. ఫలితంగా నేడు కరువు ప్రాంతంగా తయారై ప్రజలు వలస పోతున్నారు - పశువులకు మేతలేదు. ఈ సంవత్సరమైనా కాల్వలకు నీరు వస్తుందని భూతనఖా బ్యాంకు అప్పులిస్తుందని ప్రజలు ఆశించారు కాని ఈ కాల్వలకు నీరు వదలకుండానే ఈ దీవిగడ్డను, దాని దురదృష్టానికి దాన్ని వదిలేసి ముందుకు వెళి, పాలేరుకు నీరు వదలటం జరిగింది. ప్రభుత్వం యొక్క ఈ చర్యను, ఈ నెల 3 వ తేదీన శాంతి నగర్‌లో జరిగిన అఖిల పక్ష ఆయకట్టు రైతు మహాసభ ఒక తీర్మానంలో తీవ్రంగా ఖండించింది

దాదాపు 15 గ్రామాలకు చెందిన 500 మంది ప్రతినిధులు అన్ని రాజకీయ పక్షాలవారు, ఈ మహాసభలో పాల్గొన్నారు-శ్రీ కనికిరెడ్డి మహాసభకు అధ్యక్షత వహించారు.

తాలూకా సమన్వయ కమ్యూనిస్టు నాయకులు తాలూకా సాగర్ ఆయకట్టు రైతు సంఘ ఉపాధ్యక్షులు, శ్రీ దొడ్డా నర్సయ్య సదస్సులో మొదట ప్రారంభోపన్యాసం చేస్తూ, పాలేరుకు నీరు యిచ్చే విషయంలో ఎవరికీ అభ్యంతరం లేదన్నీ, ఐతే ఆనీరు ఎప్పుడు ఇవ్వబడాలనేదే సమస్య అని, క్రింది కాల్వలను నిర్లక్ష్యం చేసి నీరు పైకి తీసుకపోవటమనే చర్య ప్రాంతీయ తత్వాలను రెచ్చగొట్టేచర్య మాత్రమే అని ఈ సంవత్సరం ఈ కాల్వలకు నీరు ఇవ్వక ఈప్రాంతాన్ని ప్రభుత్వం చేజేతులా కరువువాతపడవేసిందని అన్నారు.

తాలూకా రైతుసంఘ అధ్యక్షులు శ్రీకోటా నారాయణ మాట్లాడుతూ ఈ సంవత్సరం మొదటికారుకు నీరు ఇచ్చిన గత 45 రోజుల్లో మెయిన్ కాలువ రెండుసార్లు, ముస్త్యాల బ్రాంచికెనాల్‌మూడుసార్లు మొత్తం 5 సార్లు తెగిపోయిందని, సాగు పైరులో 50 శాతం ఇప్పటికి ఎండిపోయిందని, నీరు ఇచ్చిన ప్రాంతాలలో కూడా చివరి వాడికి అసలు నీరే అందటం లేదని, నీరు వదిలే విషయంలో, అ తర్వాత జాగ్రత్తలు తీసుకునే విషయంలో ప్రభుత్వ అధికారులు చాలా నిర్లక్ష్య వైఖరిని అనుసరిస్తూ వున్నారని తీవ్రంగా ఖండించారు.

పక్షపాతదృష్టి విసర్జించబడాలి

తాలూకా రైతుసంఘ కార్యదర్శి, తాలూకా సాగర్ ఆయకట్టు రైతుసంఘ సహాయ కార్యదర్శి శ్రీ పి. రాం కోటేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజలు దీక్షతో కృషి చేసే ఏ కార్యాన్నయినా సాధించగలరని అన్నారు

నీరువదిలే విషయంలో ఇంజనీర్లు. మంత్రులు పక్షపాతదృష్టిని ప్రదర్శిస్తే వీరి ఆటలనుకూడా ప్రజలే కట్టించితీరుతారు - మైనర్ రిపేరుల పేరుతో క్రింది కాల్వలను వదిలేసి నీరును ముందుకు పంపటం అనేది నూటికి నూరు పాళ్ళు పక్షపాతంతో కూడిన చర్య. పాలేరు ప్రజలఎడ మనకు సానుభూతి లేదనే సమస్యలేదు దేనికైనా ఒక క్రమ పద్ధతి వుంటుంది అది అతిక్రమించటం అనేది తప్పుఅవుతుంది. ప్రభుత్వం ఈ విషయాన్ని మరచినప్పుడు ప్రజలు తమ పోరాటాలద్వారా, ఆందోళనద్వారా ప్రభుత్వాన్ని గాటనపడవేయవలసిన అవసరం వుంటుం దన్నారు.

కోదాడు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ముంద్ర నాగేశ్వరరావు ప్రసంగిస్తూ, ఈ కాల్వలకు నీరు రప్పించుటకుగాను సమితి స్థాయిలో జరిగినకృషిని వివరించారు.

ఇలాంటి మంచిపనులు సాధించుటలోనైనా అందరం కలసి కృషి చేయటం సంతోషించతగినదని కోదాడుసమితి కాంగ్రెస్ నాయకులు శ్రీ మురళీధరరావు, లక్ష్మమ్మ గారలు అన్నారు. నీరురాని ప్రాంతాలకు భూతనఖా బ్యాంకు అప్పులివ్వటంలో వుండే సాధక బాధకాల గురించి బ్యాంకు కోశాధికారి శ్రీ దొడ్డా నారాయణరావు వివరించారు.

పాలేరుకు నీరు వచ్చినా సంపూర్ణంగా పంటలు పండుతవనే నమ్మకంలేదని, ఈ కాల్వలకు నీరులేకుండా తమప్రాంతానికి నీరుఇవ్వాలనేది పాలేరు ప్రాంత ప్రజల అభిమతంకాదని, అందరికీ నీరు రావటమే తమ ధ్యేయమని, పాలేరు ప్రాంతానికి చెందిన శ్రీ వెంకట్రావు అన్నారు.

సభలో ఇంకా అనేకమంది ప్రసంగిస్తూ 13 బి 14, 14 బి కాల్వలకు ప్రభుత్వం తక్షణమే నీరు వదలాలని డిమాండ్ చేశారు. తదనంతరం చేసిన తీర్మానంలో ముఖ్యంగా ఈ క్రింది మూడు కోర్కెలు కోరబడినవి:

13B-14 14B కాల్వల మరమ్మత్తును తక్షణమే పూర్తిచేయించుటకు ప్రభుత్వంపూనుకొని నవంబరునాటికి నీరు వదలాలి

భూతనఖా అప్పులను యిచ్చుటకుగాను ప్రభుత్వం వెంటనే పూనుకోవాలి.

ఈ ప్రాంతాన్ని కరువుప్రాంతంగా ప్రకటించి కరువుపనులను తక్షణం ప్రారంభించాలి

ఈనెల 5 వ తేదీన ఇరిగేషన్ మంత్రి, ముఖ్యమంత్రి మొదలగువారిని కలుసుకొని ఈ ప్రాంతపు పరిస్థితుల మీద ఒక మెమొరాండాన్ని సమర్పించుటకుగాను వివిధ గ్రామాల సర్పంచులతో, ముఖ్యులతో ఒక రాయబార వర్గాన్ని కూడా ఈ సదస్సులో ఏర్పాటు చేయటం జరిగింది.

రాజమండ్రిలో

పంచదార బ్లాక్ మార్కెట్టు చేస్తున్న డీలర్ల కోటాలరద్దు

కమ్యూనిస్టు పార్టీ, యువజన సంఘ కార్యకర్తల కృషి ఫలితం

రాజమండ్రి. సెప్టెంబరు 12

రాజమండ్రిలో పంచదార అక్రమ వ్యాపారం సాగిస్తున్నకొందరు డీలర్ల కోటాలను రద్దుపరచి విచారణ చేస్తున్నట్లు తాలూకా తహశీల్‌దారు శ్రీ రాజు తెలియచేశారు.

పంచదారను కార్డు పద్ధతిద్వారా అమ్మకం ప్రారంభించినప్పటినుండి రాజమండ్రిలో పంచదార డీలర్లందరూ అక్రమవ్యాపారం ద్వారా నెలకు వెయ్యిరూపాయలకు తక్కువ కాకుండా అక్రమ లాభార్జన చేస్తున్నారు.

వర్తకులు దొంగపేర్లతో కార్డులు, సృష్టించడం కొందరికి కార్డులు యివ్వకుండా తొక్కిపట్టి, వచ్చిన పంచదారని కార్డుహోల్డర్లకి అసలు యివ్వకుండాను, కోటాలో కొంత పంచదారను మాత్రమేఇచ్చి, ఇంకాఅనేక మాయగారడీలద్వారా లాభాలతోజేబులునింపుకుంటున్నారు. కార్డులువున్నాజ్వరంవచ్చినా, పిల్లలకి అవసరమైనా కూడా పంచదారబ్లాకులో కొనుక్కోవలసిన దుస్థితి ఏర్పడింది. కొందరు వర్తకులు బాహాటంగా "నీయిష్టంవచ్చినట్లు చేసుకో" అనే నిర్లక్ష్య వైఖరిని అవలంబించారు.

ఈ పరిస్థితిలో కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు, యువజనసంఘకార్యకర్తలు డీలర్లు సాగిస్తున్న అక్రమవ్యాపారాన్ని బయట పెట్టడం జరిగింది.

ఈ సందర్భంగా ఇంతవరకు 24వవార్డు శ్రీఆదిరెడ్డికి చెందిన శ్రీనివాసజనరల్‌స్టోర్సు, 12వ వార్డుకి చెందిన శ్రీ మలిశెట్టి నరసింహారావు 8వవార్డుకిచెందిన కాపుసత్యనారాయణ గొల్లరంగారావు, గాంధీపురం-2కి చెందిన ఓలేటి బాలసుబ్బారావు, రాజేంద్రనగర్‌కి చెందిన యం. వి. వి. నాగేశ్వరరావుల పంచదార కోటాలను రద్దుపరచి విచారణ చేస్తున్నట్లు తాసిల్దార్ శ్రీ రాజుతెలియచేశారు.

కొందరు ఉద్యోగులు ఈ పంచదార వర్తకులతో లాలూచీ పడుతున్నట్లు కూడా వార్తలు అందుతున్నాయి. బాధ్యత గల అధికార్లు ఈ విషయంలో తగుశ్రద్ధ తీసుకుని దొంగ కార్డులనురద్దుపరచి,ఎవరికార్డులు వారి కందేలాగా కార్డులు లేనివారికి వెంటనే కార్డులు ఇచ్చేలాగా సత్వర చర్యలు తీసుకోవాలి

ఆర్.డి.వోకు మెమొరాండం

పంచదారకార్డుల తనిఖీలో జరుగుతున్న అక్రమంపై తూర్పుగోదావరిజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ నాయకత్వాన పట్టణ కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ వాసపల్లి వీరాస్వామి, శ్రీ వాక తాతారావు, పట్టణ యువజనసంఘ కార్యదర్శి శ్రీ ఎం. ఏడుకొండలు ఆర్ డి వోకు ఒక మెమొరాండం యిచ్చారు.

మెమొరాండంలో యిలా వుంది:

19 వ వార్డులో యువజన సంఘ కార్యకర్తలు, కౌన్సిలర్‌గారి అనుయాయులు కలసి కార్డులు ఉన్నవారి, లేనివారి జాబితా తయారుచేసి ఆర్. డి. ఓ. కు యిచ్చారు. 19 వ వార్డులో పంచదార కోటా ప్రకారం 1070 కార్డులు వుండాల్సివుండగా, 432 కార్డులు మాత్రమే వున్నాయి. కార్డులులేని కుటుంబాలు 304 వున్నాయి. దీన్నిబట్టి 638 కార్డులు ప్రజలకు అందకుండా డీలర్లు కాజేసినట్లు రుజువవుతున్నది. విద్యానగరంలో వున్న 60 బస్తాల పంచదార కోటా అవసరానికి మించినది దానిపై దర్యాప్తుజరపాల్సివుంది.

డిపోలను రద్దుచేసి సూపరుబజారుద్వారా బ్రాంచీలు పెట్టి. పంచదార, బియ్యంసప్లయి చేయాలని, ఫుడ్‌కార్పొరేషన్ బియ్యం కిలో రూపాయికి సప్లయిచేయాలని కోరటం జరిగింది

ఈ విషయాలన్నిటిపై తగిన చర్యలు తీసుకుంటానని, కార్డుల అధికారులద్వారా పంచకం జరుగుతుందని, ఆర్. డి. ఓ హామీ యిచ్చారు.

పంట భీమా పథకానికి స్వస్తి?

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

పంటభీమా పథక యోచనను ప్రభుత్వం మానుకోవాలని నేడు కేంద్రమంత్రి వర్గం నిర్ణయించింది. కమిటీ ఇచ్చిన రిపోర్టుపై మంత్రివర్గం ఈ నిర్ణయానికి వచ్చింది.

పంట విలువను లెక్కగట్టడం, ఈ పథకానికి ప్రభుత్వం పెద్దఎత్తున పెట్టవలసిన పెట్టుబడి మొదలైన యిబ్బందుల దృష్ట్యా ఈ పథకం ఆచరణీయంకాదని కమిటీ అభిప్రాయపడట్లు తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(అటవీ శాఖ)

సామిల్లు డివిజన్ - రాజమండ్రి

చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ సంతకము చేసిన ఆఫీసరు వారిచే తేది 20-9-1972 న సాయంత్రం గం॥ 4.00 లకు చేరునట్లుగా, దిగువ తెలిపిన పనులు చేయుటకు సీలు వేసిన టెండరు కోరబడుచున్నవి ఈ పనులు చేయుటకు టెండర్లు దాఖలుపరచు కొనువారు తేది 20-9-72 న సాయంత్రము గం॥ 4-15 లకు టెండర్లు విప్పు సమయమందు జిల్లా అటవీ శాఖాధికారి, సామిల్లు డివిజన్, రాజమండ్రి ఆఫీసునందు హాజరుకావచ్చును టెండర్లు జిల్లా అటవీశాఖాధికారిచేగాని, వారి అనుమతిపొందిన మరొకరిచేగాని విప్పబడును.

షెడ్యూలు

వరుస నెం.	పని పేరు	పని పరిమాణము	పని పూర్తి చేయవలసిన కాల పరిమితి	ధరావతు కట్టవలసిన సొమ్ము
1.	914×18 18 mm (3'-6") కొలతలుగల ద్వారబంధములు. తలుపులు చెక్కతో చేయుటకు (తక్కువ mm ద్వారబంధములు)	2,000	4 నెలలు	రూ 500/-
2.	762×1219 (2'-6"×4'-0" కొలతలుగల కిటికీలు తలుపులతో సహా చెక్కతో చేయుటకు (తక్కువ అరేడు కిటికీలు)	1,000	6 నెలలు	రూ. 200/-

నిబంధనలు

1) సీలువేసిన టెండర్లుపైన తెలిపిన పనులు చేయుటకు (మజదూరా) మాత్రమే.

2) పనియునటువంటి పైజాలు. యంత్ర సామాగ్రి ఈ డివిజన్ వర్కుషాపులో యివ్వబడును. ఏ పనులు వర్కుషాపు స్థలములో మాత్రమే తయారు చేయవలెను

3) ప్రతి ఒక బిడము చేయుటకు (ద్వారబంధములు తలుపులు విడివిడిగా) ధర టెండరులో వేయవలయును.

4) సీలు టెండరుతోపాటు స్టేట్ బ్యాంకులోగాని, ట్రెజరీలోగాని షెడ్యూల్‌లో తెలియపరచిన ధరావతు సొమ్ము కెవినూ, డిపాజిట్టు సామిల్లు డివిజన్, రాజమండ్రి ఖాతాకు జమకట్టి ధరావతు చెలానా జతపరచవలయును.

5) కిటికీలకు, ద్వారబంధములకు విడివిడిగా టెండరు ఫారములు మరియు టెండరు షరతులు ఒక్కొంటికి రూ. 2-07 పై చెల్లించి (టాక్సుతోసహా) జిల్లా అటవీ శాఖాధికారి. సామిల్లు డివిజన్, రాజమండ్రి-2 ఆఫీసు నుండి మధ్యాహ్నం 1.00 గంటలోపల 20-9-72 తారీఖు వరకు పొందవచ్చును. టెండర్లు నిర్ణీత ఫారములో మాత్రమే పంపవలయును

(సం) కె. సుబ్బారావు
జిల్లా అటవీ శాఖాధికారి
సామిల్లు డివిజన్
రాజమండ్రి

తెలుగులో సోవియట్ బుక్స్

		పేజీలు	రు. పై.
1. వేర్వేరు చక్రాలు	మతియేవ్	28	0-50
2. వర్షంలో నక్షత్రాలు	నికోలాయ్ నొసోవ్	105	2-00
3. చిన్నారి కోడిపుంజా బంగారు మేనిగాను	టోల్‌స్టోయ్	24	0-60
4. కొమ్ముల గొర్రెపిల్ల	షకూర్‌బేక్ బెయ్‌షెనాలియేవ్	24	0-80
5. అన్నిటికంటె బలమైన దెవరు?	వలేరియ్‌సూస్లోవ్	24	0-80
6. మొసలి కాజేసిన సూర్యుడు	కొర్నెయ్‌చుకోవస్కి	24	0-50
7. ఉన్నారు ఇలాంటి అబ్బాయిలు	అగ్నియాబర్తో	16	0-50
8. కథలు	గోర్కీ	182	2-40
9. జమీల్యా	ఐత్ మాతోవ్	100	0-40
10. తొలి ఉపాధ్యాయుడు	,,	104	0-70
11. హానీకేక్స్ పెడతానూ- తాయం పెడతానూ	తాత్యానా మాత్రినా	24	1-00
12. నిత్యజీవితంలో భౌతిక శాస్త్రం ।।	యాకొవ్ పెరెల్మాన్	294	3-70
13. ప్రాచ్య ప్రపంచంలో జాతీయ విమోచనోద్యమం	వి. ఐ. లెనిన్	365	1-40
14. కార్మికవర్గం అంతర్జాతీయత	,,	410	2-50
15. నీలం నోట్‌బుక్	ఇ. కజకెవిచ్	185	2-50
16. అతివాద బాల్యచాపల్యమూ - పెటీబూర్జువా మనస్తత్వమూ	వి. ఐ. లెనిన్	44	0-60
17. మార్క్సిస్టు రాజకీయ ఆర్థిక శాస్త్ర మూలసూత్రాలు	లియోంటివ్	136	4-00
18. సోవియట్ విద్యాలయాలు - బోధనా సమస్యలు	మకరెంకో	228	3-00
19. మనం చూడని ప్రపంచం	శివెనొద్కోత్	208	4-40
20. ప్రేమ జ్యోతి	చెకోవ్‌స్కి	393	4-00
21. ఆధునిక చరిత్ర	ఎ. వి. ఎఫిమోవ్	603	9-00
22. తత్వశాస్త్ర సంక్షిప్త చరిత్ర	క్లియబిక్	100	1-70
23. మార్క్సిస్టు తత్వశాస్త్రము	వి. అఫనాసియేవ్	515	5-00
24. వచ్చాయి మంచి రోజులు	ఎమ్. షైలమాక్	230	3-00

విశాలాంధ్రపబ్లిషింగ్ హౌస్
ఏలూరు రోడ్డు - విజయవాడ-2.
విశాలాంధ్ర బుక్ హౌస్
సుల్తాన్ బజార్ - హైద్రాబాద్

ADMARK

మద్రాసు ఫెర్టిలైజర్సువారు

తయారుచేయు
అధికాంశ మిశ్రమ ఎరువులు

MF
కాంప్లెక్సు 17-17-17
కాంప్లెక్సు 14-28-14
యూరియా 46% నత్రజని

పంపిణీదారులు:
● ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్
● షా వాలెస్ అండ్ కో

MF పంపిణీ దారులచే అనుమతింపబడిన ఎరువుల డీలర్లవద్ద మాత్రమే M. F. L. ఎరువులను కొనండి.

రైతులకు ధరలు: (సేల్సుటాక్సు మొదలగునవి మినహా)
యం. యఫ్. కాంప్లెక్సు 17-17-17 టన్నుకు రు. 1100/-
యం. యఫ్. కాంప్లెక్సు 14-28-14 టన్నుకు రు. 1215/-
యం. యఫ్. యూరియా టన్నుకు రు. 959/-

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరఫున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు: ఎడిటర్ : సి. రాఘవాచారి ముద్రణ: స్వతంత్రఆర్ట్‌ప్రింటర్స్ విజయవాడ-4 R. No. 1138/57